స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd.H/VJ NO.49
ఉదయం

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ గురువారం 22-6-89 సంపుటం:76 సంచిక:81 పుటలు:8 వెల: రు.1.30పైసలు

ఎయిడ్స్ 'బాలుడి' జననానికి సాయపడని వైద్యులు

ఎయిడ్స్ మహమ్మారి అంటే ప్రపంచవ్యాప్తంగా వణికిపోతున్నారు. ఈ వ్యాధికి చికిత్స అంటూ లేకపోవడంతో, దాని భయం మరింత పెరిగింది. కొన్ని దేశాల్లో ఎయిడ్స్ రోగులకు చికిత్స చేయడానికి డాక్టర్లు కూడా ముందుకు రావడం లేదు. ఇటీవల ఈజిప్ట్‌లో ఎయిడ్స్‌వ్యాధికి గురయిన గర్భస్థ శిశువును భూమి మీదకు తేవడానికి కూడా వైద్య బృందం నిరాకరించింది. ఆ దేశంలో గర్భంలోనే ఈ వ్యాధికి గురయిన ఈ మొదటి శిశువువల్ల తల్లికి అనేక అవమానాలు ఎదురయ్యాయి.

ఎయిడ్స్ వ్యాధికి గురయిన శిశువు తల్లిని ఆస్పత్రిలో విడిగా ఉంచారు. శిశువు జననానికి పది రోజులపాటు డాక్టర్లు, నర్సులు ఆమెను సమీపించడానికి కూడా ఒప్పుకోలేదు. ఎయిడ్స్ వ్యాధి సోకిన ఆమె తల్లి రోజూ ఆహారం తీసుకువెళ్లడం, ఆమె పట్ల జాగ్రత్త వహించడం చేయవలసి వచ్చింది. చివరకు ఈజిప్ట్ ఆరోగ్యమంత్రిత్వ శాఖ దోక్కం చేసుకుని ఆదేశాలు జారీచేయడంతో మహ్మద్ అనే బాలుడు భూమి మీదకు రాగలిగాడు. మగ్గురు వైద్యులు, ఒక మంత్రినాని ఆదేశాలకు తలొగ్గి మహ్మద్ జననానికి సాయపడేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.

ఒక మోటారు ప్రమాదంలో గాయపడిన మహ్మద్ తండ్రికి రక్తం ఎక్కించడం వల్ల ఎయిడ్స్ వ్యాధి సోకింది. ఈజిప్ట్ అధికార సమాచారం ప్రకారం ఆ దేశంలో పదిన్నర మంది వ్యక్తులకు ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు ఉన్నాయి.

'దేశం' పాలనలో అభివృద్ధి శూన్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నిజామాబాద్, జూన్ 21 : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందని శ్రీ రాజీవ్‌గాంధీ విమర్శించారు.

నిజామాబాద్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో బుధవారం నాడు జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలు పట్ల తె. దే. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవటమే రాష్ట్రం వెనుకబాటుతనానికి కారణమని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు.

రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడటానికి కేంద్రమే కారణమనే వాదం అర్థరహితమని శ్రీ రాజీవ్ అన్నారు. రాష్ట్రంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులన్నీ ఎవరి హయాంలో పూర్తయ్యాయో, ఎవరి హయాంలో కుంటుపడ్డాయో మీరే ఆలోచించండి అని ఆయన ప్రజలను కోరారు.

ప్రాజెక్టుల అమలుకు నిధులు తె. దే. ప్రభుత్వానికి లేవని ఆయన అన్నారు. దేశం అంతా ముందుకు తోసుకుపోతుంటే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిపోతోందని ఆయన అన్నారు.

గతంలో ఇక్కడ మా పార్టీ ప్రభుత్వం ఉండేది. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీలను అనుసరిస్తూ రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి సాధించాం. రాష్ట్రంపై శ్రీమతి ఇందిర ప్రభావం ఎంతగానో ఉండేది. అయితే ఆంధ్రప్రదేశ్ అవకాశ వాదానికి తావు ఇవ్వటం వల్ల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రాణమే లేదు, సత్తువ లేదు. చిత్తశుద్ధి అసలే లేదు. ఇలాంటి ప్రభుత్వం మీకు ఏం చేస్తుంది. వారి మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి అని శ్రీ రాజీవ్ విమర్శించారు.

తె.దే. ప్రభుత్వానికి హృదయం లేదని, హృదయమే ఉంటే బడుగు వర్గాలకు చేయూత ఇచ్చేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో పాలనా యంత్రాంగం క్షీణించింది. శాంతి భద్రతలు క్షీణించాయి. ఏం ప్రభుత్వమో? ఏమో? అని ఆయన వ్యాఖ్యానించారు. ఇలావ్యాఖ్యానిస్తూ రాష్ట్రం మీకు రక్షణ కల్పిస్తోందా అని ఆయన సభకు వచ్చిన మహిళల వైపు తిరిగి ప్రశ్నించగా, వారు లేదు, లేదు అని బదులు ఇచ్చారు.

రాష్ట్రంలో బలహీన వర్గాలకు రక్షణలేదని కూడా ప్రధాని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ కార్యకర్తల హత్య గురించి ప్రస్తావిస్తూ హతుల కుటుంబాలకు రాష్ట్ర పి.సి.సి. అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఆర్థిక సాయం అందిస్తాయని ఆయన ప్రకటించారు.

'మహిళలకు బలహీన వర్గాలకు రక్షణ కల్పిస్తాం'న్న తె.దే. ప్రభుత్వం యుద్ధరంగాన్ని వదిలి పారిపోయి ప్రజలకే నేరుగా తుపాకులు లైసెన్స్‌లు ఇస్తానంటోంది.

పాతిక వేల రూపాయలు పోసి ఈ తుపాకులను మహిళలు బలహీనవర్గాల వారు కొనగలరా? ఇదంతా తమ వారికి తుపాకులు అందించుకోవడానికే అని ప్రధాని దుయ్యబట్టారు.

'అయినా భారతీయ మహిళ తుపాకీ' పట్టుకోవాల్సిన దుస్థితి రాకూడదని నా అభిప్రాయం వారిరక్షణ బాధ్యత పోలీసులది, ప్రభుత్వానిది అని నేను భావిస్తున్నాను అని ప్రధాని అన్నారు.

దేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ కృషి చేస్తుంటే తెలుగుదేశం జాతీయఫ్రంట్, జనతాదళ్, పార్టీలు అడ్డు పడుతున్నాయని ప్రధాని ఆరోపించారు.

"ఇటీవల ఒక ప్రతిపక్ష నాయకుడు లండన్‌కు వెళ్ళి అక్కడి గురుద్వారాలలో ఖలిస్తాన్‌కు అనుకూలంగా ప్రసంగించారు. దేశ సమగ్రతకు భిన్నంగా వ్యవహరించే

(మిగతా 2 వ పేజీలో)

పంజాబ్‌లో ముగ్గురి వధ

చండీగఢ్, జూన్ 21 : పంజాబ్‌లో మంగళవారం రాత్రి నుండి జరిగిన వివిధ సంఘటనలలో ఒక ఉగ్రవాదితో సహా ముగ్గురు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

జలంధర్ జిల్లాలోని అడోకలి గ్రామం వద్ద ఎదురు కాల్పులు జరిగిన సంఘటనలో శింద్‌పాల్ సింగ్ అనే ఉగ్రవాది మరణించాడు.

ఫిరోజ్‌పూర్ జిల్లాకు చెందిన ఖేర్కా గ్రామంలో గోవిందరామ్ అనే వ్యక్తికి చెందిన ఇంటిలోకి కొందరు ఉగ్రవాదులు ప్రవేశించి విచక్షణా రహితంగా జరిపిన కాల్పులలో గోవిందరామ్‌తో పాటు హర్‌భజన్‌లాల్ అనే వ్యక్తి కూడా గాయపడ్డాడు. వారు ధనాన్ని ఇచ్చేందుకు తిరస్కరించటంతో ఉగ్రవాదులు కాల్పులకు దిగారు.

గురుదాస్‌పూర్ జిల్లాకు చెందిన మలూక్‌ఛాక్ గ్రామ నివాసి అయిన అజయ్‌శర్మ అనే వైద్యుని సోమవారం నాడు కొందరు ఉగ్రవాదులు అపహరించుకుపోయినట్లు ఆలస్యంగా అందిన సమాచారం వల్ల తెలుస్తోంది.

అలీవర్ నార్త్‌కు శిక్ష విధింపు వాయిదా

వాషింగ్టన్, జూన్ 21: ఇరాన్ - కాంట్రా వివాదం కేసులో దోషిగా నిర్ధారించిన అధ్యక్ష భవన్‌కు మాజీ ఉద్యోగి అలీవర్ నార్త్‌కు శిక్ష విధింపును జులై ఐదవ తేది వరకు వాయిదావేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు.

నార్త్ దోషి అని నిర్ధారించిన న్యాయవేత్తలలో ఒకరు తప్పు చేశారనే డిఫెన్సు వాదనలు పరిశీలించేందుకు వీలుగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు.

ఆ కేసులో అలీవర్ నార్త్‌కు పదినంవత్సరాల జైలు శిక్ష, ఏడున్నర లక్షల డాలర్లమేరకు జరిమానా విధించవచ్చును. ఈ కుంభకోణంలో నార్త్ పాత్రకు సంబంధించి మూడు ఆరోపణలు రుజువయ్యాయి.

గత నెలలో నేర నిర్ధారణ జరిగిన తర్వాత న్యాయ నిర్ణేతలలో ఒకరైన మహిళాసభ్యురాలు విచారణ ప్రారంభానికి ముందు నిషిద్ధ మందులను వుపయోగించినట్లు అంగీకరించారు. ఈ విషయాన్ని అంగీకరించినందున తీర్పును కొట్టివేయాలని డిఫెన్సు న్యాయవాది కోరుతున్నారు

ఉన్నతపదవుల్లోని వారు వృత్తుల్ని విడనాడాలి

(ఓ.మోహనరావు)

హైదరాబాద్, జూన్ 21 : రాజకీయాలలో ఉన్నత పదవులైన ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులు, గవర్నర్ల పదవులలో ఉంటూ తమ వృత్తులను చేసుకోవటం భావ్యం కాదని ప్రముఖ సినీ నటుడు, పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు బుధవారం ఆంధ్రపత్రికకు యిచ్చిన ప్రత్యేక

ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ పైలట్‌గా శిక్షణ పొందారు కావున ప్రధానిగా వుంటూ పైలెట్‌వృత్తి నిర్వహిస్తానటం, అలాగే మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి లాయరు వృత్తి నిర్వహిస్తానటం, మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మర్రి చెన్నారెడ్డి తాను డాక్టరు కావున డాక్టర్ వృత్తి నిర్వహిస్తానటం, మాజీ గవర్నరు శ్రీ కోన ప్రభాకరరావు తాను గవర్నరుగా వుంటూ సినిమాలలో నటించలేదనీ, ఎవరైనా ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రుల హోదాల్లో వున్నవారు ప్రజా సేవకుడుగా తమ విధులను నిర్వహించాలే తప్ప వృత్తి వ్యాపారాల జోలికి వెళ్లకూడదని ఆయన స్పష్టం చేశారు.

ప్రధాన మంత్రులకుగాని, ముఖ్యమంత్రులకు గాని తమ ప్రభుత్వ పాలనలని పైళ్లను చూడటం, అధికార్లతో తాజా పరిణామాలను చర్చించటం తగు నిర్ణయాలు తీసుకోవటం చేయాలే గాని సినిమాలలో నటించటం, తదితర కార్యక్రమాలను నిర్వహించరాదని కూడా ఆయన విశదం చేశారు.

ఉన్నత పదవులలో వున్న నాయకులు తమ వృత్తులను నిర్వహించిన వారి వద్ద లాభం పొందుటకు సంఘంలోని కొందరు స్వార్థపరులు వారి పంచన చేరి, నాయకులకు కొంత ఎర చూపి, తాము అధికలాభాలు గడించుటకు ప్రయత్నిస్తున్నారనీ, తద్వారా సామాన్య మానవునికి విఘాతం కలుగుతుందని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి సినిమాలలో నటిస్తున్నారనీ, ఇది రాజ్యాంగ బద్ధమా? అని ప్రశ్నించగా మన రాజకీయ నాయకులు రాజ్యాంగ కర్తలు రాజ్యాంగంలో, సినిమా నటుడు ఉన్నత పదవులు అలంకరించి రాజకీయాలలో వుంటూ సినిమాల్లో నటించే విషయం వారికి ఆ సమయంలో బోధపడలేదనీ, ఈ పరిస్థితులు అప్పుడు జరుగులేదనీ, అందువల్ల రాజకీయాలలో వుంటూ సినిమాలలో నటించ కూడదనన్న విషయంపై రాజ్యాంగ నేతలు పొందు పరచలేదని ఆయన అన్నారు. న్యాయపరంగా ఇది తప్పా అన్న విషయాన్ని ఆయన వివరించలేదు.

సినిమా నటులు రాజకీయాలలో పాల్గొన కూడదనే నిబంధన ఎక్కడా లేదనీ, అయితే ప్రజలు ఆ నటుణ్ణి, ఆ పార్టీని గౌరవించి తమకేదో మేలు జరుగుతుందని గంపెడంతా ఆశతో ఎన్నికలలో గెలిపించారనీ, కానీ వారి ఆశలకు భంగం కల్గిన నాడు తమ ఓటు పొక్కును వినియోగించి గద్దెదింపక మానరని ఆయన పేర్కొ-

(మిగతా 2 వ పేజీలో)

హెగ్డేపై దర్యాప్తు అపం: రాజీవ్

గుల్బర్గ్, జూన్ 21 : కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డేపై వచ్చిన భూమి కుంభకోణాల ఆరోపణలపై విచారణ సంఘాన్ని నియమించే కార్యక్రమం కొనసాగుతోందని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఇక్కడ అన్నారు.

విచారణ జరిపించే విషయంలో ఎటువంటి సమస్యలు లేవని ప్రధాని పత్రికల వారడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

కర్నాటక గవర్నరు శ్రీ వెంకేటంటి వెంకట సుబ్బయ్యకు వత్తాసుపడడానికి పార్లమెంటరీ కమిటీ నియామకంపై పునరాలోచన విషయమై వ్యాఖ్యానించడానికి ఆయన తిరస్కరించారు.

చైనాలో మరో ముగ్గురికి ఉరి

బీజింగ్, జూన్ 21 : షాంఘైరైరింగ్ స్క్వాడ్ నేడు ముగ్గురికి మరణశిక్ష విధించింది. ఇటీవల చైనాలో జరిగిన అల్లర్లలో ఒక రైలును తగులబెట్టినందుకు వారికి కోర్టు గత వారం మరణ శిక్ష విధించింది. ఈ మధ్యాహ్నం ఒక బహిరంగ ప్రదేశంలో, పెద్ద సంఖ్యలో పోజరైన ప్రజల సమక్షంలో ఈ ముగ్గురినీ తుపాకితో కాల్చి మరణశిక్ష అమలు చేశారు. మరణశిక్షను రద్దు చేయవలసిందిగా వారు చేసిన అప్పీలును అత్యున్నత న్యాయస్థానం త్రోసిపుచ్చిన తర్వాత శిక్షను అమలు పరచినట్లు షాంఘైలోని విదేశాంగ వ్యవహారాల కార్యాలయ ప్రతినిధి తెలిపారు. చైనాలో ప్రజాస్వామ్య సంస్కరణ కోసం సాగిన ఉద్యమానికి సంబంధించి ఉరిశిక్షలు పడడం, వాటిని అమలు చేయడం ఇదే ప్రథమం.

చైనాలో నూతన విద్యావిధానం

నూతన రాజకీయ విద్యావిధానాలను అమలు పరచాలని చైనా నేడు కళాశాలలను ఆదేశించింది. విద్యార్థులు సోషలిజాన్ని, సైన్యాన్ని గౌరవించి విద్యార్థుల ఉద్యమంపై అధికారుల ఖండనను ఆమోదించే రీతిలో ఈ విధానాన్ని రూపొందించారు.

జూన్ 3 నుంచి ఇప్పటి వరకు అరెస్టు అయిన వారి సంఖ్య 1,600-లకు పెరిగింది.

తన 10 సంవత్సరాల పాలనలో విద్యార్థులకు, ప్రజలకు రాజకీయ విద్యను అందించ డంలో ఘోరవైఫల్యం జరిగిందని శ్రీ డెంగ్ అన్నారు. ఇటీవల జరిగిన విప్లవ ప్రతీఘాతుక ఉద్యమం గొప్ప గుణపాఠాన్ని ఇచ్చాయని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ కళాశాల ఈ విద్యా సంవత్సరం మండి కమ్యూనిజాన్ని, సోషలిజాన్ని, ప్రజా సైన్యాన్ని అభిమానించే దేశ భక్తితో కూడిన విద్యను బోధించాలని ఆయన అన్నారు.

గత రెండు వారాలలో చైనాలో జరిగిన బస్సు ప్రమాదాలలో 88 మంది చనిపోయారని, 48 మంది గాయపడ్డారని చైనా అధికార వార్తా సంస్థ తెలిపింది.

జూన్ 7వ తేదీన ఒక బస్సు సిబీయాన్ -దగ్గర నదిలో పడి 19 మంది చనిపోయారని, జియాంజి ప్రాంతంలో జూన్ 13వ ఒక బస్సు బోల్తాపడి 36 మంది చనిపోయారని, అదే రోజున జరిగిన మరో బస్సు ప్రమాదంలో 18 మంది చనిపోయారని ఆ సంస్థ తెలిపింది. జూన్ 12వ ఒక బస్సు నదిలో మునిగి 15 మంది చనిపోయారని ఆ సంస్థ తెలిపింది.

కోటి విలువచేసే బ్రౌన్‌షుగర్ స్వాధీనం

బొంబాయి, జూన్ 21 : ఉత్తర బొంబాయిలోని మల్‌లో 25 ఏళ్ళ యువకుని వద్ద నుంచి కోటి రూపాయలు విలువచేసే బ్రౌన్‌షుగర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

తీవ్రంకానున్న విద్యుత్ కొరత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21 : రాష్ట్రంలో విద్యుత్ కొరతను తప్పక తీరుస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రకటన చేసి రెండు నెలలు పూర్తయినప్పటికీ విద్యుత్ కొరత తీర్చేమాట అటుంచి విద్యుత్ ఉత్పాదనకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించడంలో రాష్ట్ర విద్యుత్ మండలితోపాటు రాష్ట్ర ప్రభుత్వం తగినంత శ్రద్ధ కనపరచడంలేదు.

ఇటు మహారాష్ట్రనుంచి విద్యుత్ సరఫరా రాష్ట్రానికి నిలిచిపోవడంతోను, ప్రస్తుతం మధ్యప్రదేశ్‌నుంచి సరఫరా అవుతున్న విద్యుత్ విషయంలో సంక్షోభం ఏర్పడటంతో ప్రత్యామ్నాయ విద్యుత్‌కు రాష్ట్ర విద్యుత్ మండలి ఏమి చేయాలనే విషయంలో సందిగ్ధంలో పడింది. మరో నెల రోజులవరకు జలవిద్యుత్ ఉత్పత్తి పరిస్థితిలో మార్పువచ్చే అవకాశాలు లేనందున ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ కొరత తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రస్తుతం రోజుకు ఏర్పడిన 40 లక్షల యూనిట్ల విద్యుత్ కొరతను తీర్చడానికి రాష్ట్ర విద్యున్మండలి రోజుకు రెండు లక్షల యూనిట్లను మహారాష్ట్రనుంచి సరఫరాకు ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒక అంగీకారానికి వచ్చింది.

గత రెండు నెలలనుంచి రాష్ట్ర విద్యున్మండలి యితర రాష్ట్రాలనుంచి విద్యుత్ కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆశించినమేరకు ప్రయోజనం చేకూరలేదు.

రాష్ట్రంలో రోజుకు 170 లక్షల యూనిట్ల విద్యుత్ అవసరంకాగా 130 లక్షల యూనిట్లు విద్యుత్ మాత్రమే లభ్యమవుతోంది. అంటే రోజుకు 40 లక్షల యూనిట్ల కొరత ఏర్పడింది.

అయితే మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత వేళలు అంటే రాత్రివేళల్లో మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తామని అన్నందున తమకు మిగులు విద్యుత్‌నుంచి మాత్రమే రోజుకు రెండు లక్షల యూనిట్లను సరఫరా చేయడానికి అంగీకరించింది. అయితే మహారాష్ట్రలోకూడ విద్యుత్ సంక్షోభం ఏర్పడటంతో ఒక వారం రోజులపాటు రాత్రి సమయాలలో ఆంధ్రప్రదేశ్‌కు రోజుకు 2 లక్షల యూనిట్లను సరఫరాచేసే యిక విద్యుత్‌ను సరఫరా చేయలేమని చేతులెత్తడంతో ఆంధ్రప్రదేశ్ విద్యున్మండలి మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని ఆశ్రయించవలసి వచ్చింది.

రాష్ట్రంలో విద్యుత్ కొరతను తీర్చడానికి విద్యుత్ మండలి మధ్యప్రదేశ్‌నుంచి 15 లక్షల యూనిట్లను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది.

గత నెలరోజులనుంచి నెలకు 25 కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నది.మధ్యప్రదేశ్‌లోకూడా మిగులు విద్యుత్ తగ్గిపోవడంతో ఆంధ్రప్రదేశ్‌కు సరఫరా చేయాలా వద్దా అనే సందేహంలో పడినట్లు తెలిసింది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి యిప్పటికి తెలియజేయనప్పటికీ ఈ రాష్ట్రమునుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఏమి చేయాలనే విషయంలో విద్యున్మండలి తలమునకలై వుంది.

రాష్ట్రంలో జలాశయాలలోగల నీటి మట్టాలు ఏమాత్రం పెరగనందున జలవిద్యుత్ ఉత్పాదనలో ఏమాత్రం మెరుగు కనిపించలేదు. ఇకపోతే విజయవాడలోని థర్మల్ విద్యుత్ కేంద్రం 400 మె.వా. రాష్ట్ర సామర్థ్యాన్ని రాష్ట్ర విద్యున్మండలి వినియోగించుకున్నది.

విజయవాడ థర్మల్ కేంద్రం రెండవ దశ మొదటి యూనిట్-ద్వారా 200 మె.వా. విద్యుత్ ఉత్పాదనకు అవకాశంవుండగా ఈ యూనిట్ ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తిచేయాలని విద్యుత్‌మండలి తొలుత సంకల్పించింది. నిధులకొరతమూలంగా ఈ యూనిట్ పూర్తి అవడానికి మరికొంత కాలం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పసుపు కార్డులపై బియ్యం పునరుద్ధరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21 : రాష్ట్రంలో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాలలో పసుపుపచ్చ కార్డులు కలవారికి ఫెడ్‌కాప్ కౌంటర్లుద్వారా బియ్యం సరఫరాను త్వరలో పునరుద్ధరిస్తామని పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ జి. నారాయణప్ప తెలిపారు.

బుధవారం సచివాలయంలో మంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పసుపుపచ్చ రేషన్ కార్డులవారికి మార్కెట్‌లో కంటే తక్కువ రేట్లకు బియ్యాన్ని సరఫరా చేస్తామని తెలిపారు.

చౌకధరల దుకాణాలద్వారా పసుపుపచ్చ కార్డులవారికి బియ్యం సరఫరాలో ఇబ్బందులు ఏర్పడినందువల్ల ఈ బియ్యం సరఫరాలో అవరోధాలు ఏర్పడ్డాయని ఆయన తెలిపారు.

పసుపుపచ్చ రేషన్‌కార్డులవారికి బియ్యం సరఫరాను రేషన్ దుకాణాలద్వారా చేసే విషయాన్ని ఆలోచిస్తామని ఒక ప్రశ్నకు మంత్రి సమాధానంగా తెలిపారు.

మూడు ప్రధాన నగరాలలో పసుపుపచ్చ కార్డులవారికి నెలకు 30 నేం బస్తాల బియ్యాన్ని ఫెడ్‌కాప్‌ద్వారా సరఫరా చేస్తామని ఈ కార్డులవారికి ఒక్కొక్క కార్డుకు ఎంత మొత్తం బియ్యం సరఫరా చేయాలి, కిలో ఎంత చొప్పున సరఫరా చేయాలనే విషయాలను త్వరలో నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.

గ్రామాలలో పద్నాలుగు బియ్యం పూర్తి కోటా సరఫరా

గ్రామాలలో పేద ప్రజలకు సరఫరా చేస్తున్న కిలో రెండు రూపాయల పద్నాలుగు బియ్యాన్ని పూర్తి కోటాలో సరఫరా

(మిగతా రెండవ పేజీలో)

విశ్వనాథన్ ఆనంద్‌కు ఛాంపియన్ షిప్

హాంకాంగ్, జూన్ 21 : ఇక్కడ జరిగిన ద్వితీయ ఆసియన్ యూత్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో భారతదేశపు 'గ్రాండ్ మాస్టర్' విశ్వనాథన్ ఆనంద్ టైటిల్ గెల్చుకున్నాడు. ఆనంద్‌కు మొత్తం 10.5 పాయింట్లు లభించాయి.

అష్టపది

ఏప్రిలోపే సంస్కృతిపై
ఏలా ఫిర్యాదులు!
లాకప్పు యమకూపంలో
లాఠీ మర్యాదలు!!

నరలోకం దిగివచ్చిన
యమలోకం జాగిలాలు!
ఖాకీవేషం వేసిన
మృత్యువు ప్రతి రూపాలు!!

- మధుర

ఆంధ్రపత్రిక

ఆకాశపు అధరాలనందుకున్న
అందమైన అద్దాల మేడ
ఆకాశానికి నిచ్చెనలు వేసే
నరరూప రాక్షసుల
వినోద క్రీడ



సామాజిక
ప్రయోజనం కోసం
కాంక్రీట్
భవనాల వనాల
రాక్షసాల మీద
తిరగబడ్డ
రాకుమారుడి కథ

నవలా నయాగరా
చల్లా సుబ్రహ్మణ్యం

అక్షర సృష్టి
పిరమిడ్

దినపత్రికలో త్వరలో సైతి సీరియల్

జాతీయరహదారి విస్తరణ

విజయవాడ, జూన్ 21 (నవవార్త): ప్రకాశం బ్యారేజి నుంచి రామవరప్పాడు వరకు 10 కిలోమీటర్ల జాతీయ రహదారి నాలుగులైన్ల విస్తరణ పథకానికి మొదటి దశగా కృష్ణలంకలో కార్యక్రమం ప్రారంభిస్తూ బుధవారంనాడు భూమి పూజ జరిగింది.

నూతన బస్టాండ్ కాంప్లెక్స్ నుంచి స్కూల్ బ్రిడ్జి వరకు మూడున్నర కిలోమీటర్ల దూరం 60 అడుగుల వెడల్పుతో రోడ్డు కిరువైపుల విస్తరణ జరుగుతుందనీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ విజయకుమార్ తెలిపారు.

ఈ పథకానికి 62 లక్షల రూపాయలు వ్యయం కాగలదని ఈ మొత్తాన్ని మున్సిపల్ కార్పొరేషన్, ఆర్. అండ్ బి.లు కలిసి భరించడానికి అంగీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విస్తరణ కార్యక్రమం ఒక సంవత్సరంలో పూర్తి చేయడానికి కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకంలో రెండవదశకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందనికూడా ఆయన వివరించారు.

ఈ విస్తరణ కార్యక్రమంలో ఇళ్లు, గుడిసెలు పోగొట్టుకున్నవారికి కార్పొరేషన్ పాయకాపురంలో స్థలం కేటాయించిందని, దానికి సంబంధించిన పూర్తి బాధ్యత కార్పొరేషన్‌దేనని ఆయన వివరించారు.

ఈ విస్తరణ కార్యక్రమంలో అడ్డంగావుండే విద్యుత్ స్తంభాలు, టెలిఫోన్ స్తంభాలు తొలగించడానికి సంబంధిత అధికారులకు సహకారం అందజేయడానికి లేఖలు వ్రాసినట్లు కూడా ఆయన వివరించారు.

ఈ భూమిపూజ కార్యక్రమానికి నగర కార్పొరేషన్ కమీషనర్ శ్రీ రాజీవ్‌శర్మ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కె. అరవిందరావు ఏలూరు ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ ఎం. పి. అప్పారావు విజయవాడ ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఇ. రాఘవేంద్రరావు తదితర అధికారులు హాజరయ్యారు. శ్రీయుతులు ఎస్. రమేష్‌బాబు, బి. వి. బి. ఎం. ప్రసాద్, ఆర్. హనుమంతరావులు ఈ పథకానికి కాంట్రాక్టర్లు.

పాత్రికేయులకు ప్రధాని హామీ

నాగపూర్, జూన్ 21 : వార్తాపత్రికలు, వార్తా సంస్థలలో పనిచేసే జర్నలిస్టుల నాన్‌జర్నలిస్టుల డిమాండ్లను సానుభూతితో పరిశీలించటం జరుగుతుందని ప్రధాని రాజీవ్ గాంధీ హామీ ఇచ్చారు.

తనను కలుసుకున్న భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య, నాగపూర్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రతినిధులకు ప్రధాని ఈ మేరకు హామీ ఇచ్చారు. తమ వేతనాలు, ఇతర భత్యాలకు సంబంధించిన బచావత్ వేజ్‌బోర్డు ఇచ్చిన తుది నివేదికలోని సిఫార్సులను మెరుగుపరిచి, వాటిని వీలైనంత త్వరలో అమలు పరిచేందుకు చర్యలు గైకొనాలని ఈ బృందం ప్రధానికి సమర్పించిన వినతి పత్రంలో కోరింది.

వోరా ఎన్నికపై రిట్‌కు అనుమతి

జబల్పూర్, జూన్ 21 : మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మోతీలాల్ వోరా ఎన్నికను సవాల్ చేస్తూ శ్రీ అలోక్ దివాన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను ఆ రాష్ట్ర హైకోర్టు అనుమతించింది. మార్చి 26న జరిగిన ఉప ఎన్నిక ద్వారా శ్రీ వోరా విధానసభకు ఎన్నికయ్యారు.

ఏజంట్లు కావలెను

1990కాలెండర్లు, కీచెయిన్లు, స్టిక్కర్లుకుఆర్డర్లుబుక్ చేయు ఏజంట్లు కావలెను. హెచ్చుకమీషన్.బోనసు.

RAJ FINE ARTS,
P.Box No.312, Sivakasi-626123

బీరు జోరయితే కేన్సర్ ప్రమాదం

బీరు తోరుగా స్వాహా చేసే పానప్రియులకు "పాన్‌క్రియాస్ కేన్సర్" వచ్చే అవకాశం, బీరు సేవించని వారికంటే మూడు రెట్లు ఎక్కువ అని, లాన్సెట్ లండన్‌లో ప్రచురించిన ఒక అధ్యయన నివేదికలో వెల్లడించబడింది.

పొగ పీల్చటానికి యీ రక్షమైన కేన్సర్-పాన్‌క్రియాస్ కేన్సర్‌కూ సంబంధాన్ని కూడా యీ అధ్యయనం ద్వారా గ్రహించడం జరిగింది. రోజుకు 20 కంటె ఎక్కువ సిగరెట్లు కాల్చేవారికి, యీ వ్యాధి వచ్చే ప్రమాదం మామూలుగా మిగిలిన జనాభా విషయంలో నూటికి ఒక వంతు అయితే నాలుగురెట్లు ఎక్కువ ప్రమాదం వుంటుందని యీ నివేదిక వివరించింది.

216 మంది పాన్‌క్రియాటిక్ కేన్సర్ రోగుల పై నాలుగు సంవత్సరాలపాటు అధ్యయనం చేసి, డాక్టర్ జాకీ క్యూబిక్, డాక్టర్ అబ్దుల్ బరికర్ యీ నిర్ధారణలకు వచ్చారు. బ్రిటిష్ ఇంపీరియల్ కేన్సర్ రిసర్చ్ విభాగ సంస్థకు చెందిన వైద్యులు వీరు. బీరులో వున్న ఆల్కహాల్ పానీయాలలో లేని ఒక స్వభావంగల ద్రవ్యం వుండటం వలన బీరు వలన యీ వ్యాధి వస్తుందని తెలిపారు.

చైనాపై అమెరికా కొత్తఆంక్షలు

వాషింగ్టన్, జూన్ 21: విద్యార్థుల ప్రజాస్వామ్య ఉద్యమాన్ని అమానుషంగా కాలరాచిన చైనాకు వ్యతిరేకంగా అమెరికా అధ్యక్షులు జార్జి బుష్ కొత్త ఆంక్షలను ప్రకటించారు.

బీజింగ్‌కు వ్యతిరేకంగా గట్టి చర్యలు తీసుకోవాలని అమెరికా పార్లమెంట్ కోరుతున్నది. చైనాకు కొత్త రుణాల మంజూరు విషయం పరిశీలనను వాయిదా వేసుకోవలసిందిగా ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలను అమెరికా కోరగలదని అధ్యక్ష భవనం ప్రకటించింది.

చైనా ప్రభుత్వ ఉన్నత అధికారులతో సంప్రదింపులు, సంబంధాలలో పాల్గొనరాదని కూడా అమెరికా ప్రభుత్వ అధికారులను బుష్ ఆదేశించారు.

ప్రజాస్వామ్యం కోరిన వారిపై పగసాధింపు చర్యలకు ప్రతిస్పందనగా యీ చర్యలను తీసుకుంటున్నట్లు అధ్యక్ష భవన పత్రికా కార్యదర్శి మార్లిన్ ఫిట్జ్ వాటర్ చెప్పారు.

అయితే రెండు దేశాల మధ్య మామూలుగా జరిగే సంప్రదింపులకు యీ నిర్ణయం అడ్డంకి కాబోదని ఆ ప్రతినిధి చెప్పారు.

ఇప్పటికే చైనాకు అన్ని రకాల ఆయుధాల సరఫరాను అమెరికా ప్రభుత్వం నిలిపివేసింది. అమెరికా గూఢచారిశాఖ అంచనాల ప్రకారం దాదాపు 3వేల మంది బీజింగ్ అల్లర్లలో చనిపోయారు. చైనా ఘటనలపట్ల అన్ని దేశాలు ఆందోళనను వ్యక్తం చేయాలని, చైనా అధికారులపై వత్తిడి తీసుకురావాలని అమెరికా కోరుతున్నది.

కాగా 11మంది ప్రదర్శనకారులకు విధించిన మరణశిక్షను రద్దు చేయాలని చైనా అధికారులను అమెరికా కోరింది. వీరిపట్ల ఉదార వైఖరిని అనుసరించాలని, క్షమా దానాన్ని ప్రకటించాలని అమెరికా ప్రభుత్వం కోరింది.

ఇదిలా వుండగా చైనాకు 450 మిలియన్ డాలర్ల రుణ సహాయాన్ని నిలుపు చేస్తున్నట్లు ప్రపంచ బ్యాంకు నిన్న ప్రకటించింది.

అయితే రుణ సహాయాన్ని పూర్తిగా రద్దు చేసే విషయమై తుది నిర్ణయాన్ని తర్వాత తీసుకుంటామని అధికారికంగా ప్రకటించారు.

మళ్ళీ ఆస్పత్రిలో సంజయ్‌ఖాన్

బొంబాయి, జూన్ 21: ప్రముఖ సినీ నటుడు, నిర్మాత సంజయ్‌ఖాన్‌ను సోమవారం జస్లోక్ ఆస్పత్రిలో మళ్ళీ చేర్పించుకున్నారు. గత ఫిబ్రవరిలో మైసూర్ స్టూడియోలో 'ది స్వోర్డ్ ఆఫ్ టిప్పుసుల్తాన్' అనే టెలీ సీరియల్‌ను నిర్మిస్తుండగా సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో సంజయ్‌ఖాన్ గాయపడిన సంగతి పాఠకులకు విదితమే.

మరికొంత చికిత్స అవసరం ఉండబట్టి ఆస్పత్రిలో చేర్చుకున్నామని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

"బర్మా" మారి "మయన్మార్" అయింది

రంగూన్, జూన్ 21 : పేర్లు అనగా భావ ప్రకటనకు వాడే మాటలకు సంబంధించి బర్మా దేశాన్ని శాంతి భద్రతా, న్యాయ నిబంధనల పునరుద్ధరణ సమితి ఆదివారంనాడు జారీచేసిన న్యాయ శాసనం అనుసరించి "బర్మా" అనే మాటను బర్మా అని వ్రాయకుండా ఇంగ్లీషు భాషలో వ్రాసేందుకు "మయన్‌మార్" అని చదివేట్లుగా, తగిన వర్గక్రమంలో వ్రాయాలని సవరణ నిర్దేశించబడింది.

'ది వర్కింగ్ పీపుల్స్ డెయిలీ' అనేది బర్మాలో అధికారిక ఆంగ్ల భాషా వార్తా పత్రిక. పైన పేర్కొన్న పేర్లు భావప్రకటనకు వాడే మాటల శాసనం ప్రకారం కొన్ని బర్మా పేర్లను ఇంగ్లీషులో కొత్త వర్గక్రమాలలో మార్పుచేసి వాడుతూ యీ పత్రిక నేడు ప్రారంభించింది.

కొత్త శాసనం ప్రకారం బర్మాను "మయన్‌మార్" అనీ, బర్మీస్ అని విశేషణంగా వాడేటప్పుడు కూడా మయన్‌మార్ అనే వ్రాయాలనీ రంగూన్‌ను, "యాంగోన్" అని వ్రాయాలనీ నిర్దేశించబడింది.

ఇంగ్లీషులో వాడే బర్మీస్ (అనగా మయన్‌మార్) పేర్లు, బర్మీస్ ఉచ్చరణకు దీటుగా అనుగుణంగా వుండాలని కూడా యీ పై శాసనం నిర్దేశించింది. "జాతీయత"ను ఉద్దేశించి "బర్మీస్" అనే పదం ఉపయోగించాలని అంటే కొత్తగా ఇకనుంచి "బమర్" (జాతీయత) అని ఉపయోగించాలని "యూనియన్ ఆఫ్ మయన్‌మార్" ప్రభుత్వం జారీచేసిన ఒక గమనికలో పేర్కొన బడింది.

కలకత్తాలో భవనం కూలి 14 మంది మృతి

కలకత్తా, జూన్ 21 : కలకత్తాలో కొత్తగా నిర్మించిన అయిదు అంతస్తుల భవనం ఒకటి సోమవారం అర్ధరాత్రి కూలి 14 మంది మరణించారు. ఇంకా చాలా మందికి గాయాలయ్యాయని, ఇంకా చాలామంది భవనం శిధిలాలలో చిక్కుకు పోయారని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చని భయపడుతున్నారు. గాయపడిన వారిని వివిధ ఆస్పత్రులలో చేర్చారు.

అభివృద్ధి పూజ్యం

(1 వ పేజీ తరువాయి)

వారెవరో గుర్తించండి. అగ్ని క్షీణత ప్రయోగంతో భారతదేశం అగ్రస్థానాన్ని వహిస్తే మీ ముఖ్యమంత్రిగారి స్నేహితుడు ఒకాయన ఆ ప్రయోగాన్ని వ్యతిరేకిస్తూ ప్రదర్శనలు జరిపించారు. చివరకు ఆయనకూడా 'అగ్ని' ప్రయోగాన్ని అభివందించవలసివచ్చింది. వీరందరూ దేశ ప్రగతి నిరోధకులు. ఇప్పుడు కాషాయవర్ణాకం. అరుణ వర్ణాకం ఒకే జండా కొయ్యకు కలిసి ఎగురుతున్నాయి. ఇది అవకాశవాదంతో చేసే నటన" అని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి విమర్శించారు.

దేశ సమగ్రత, సమైక్యత, ప్రతిష్ట పెంచడానికి కాంగ్రెస్‌కు చేయూత నివ్వాలని ఆయన పిలుపు ఇచ్చారు. "నిరుద్యోగులకు ఉపాధికోసం జవహర్ రోజ్‌గార్ యోజన ప్రారంభించారు. పంచాయతీరాజ్‌ను పటిష్టంచేసేందుకు నిధులను నేరుగా పంచాయతీలకు పంపేసాము. అవి మీ చేతుల్లోనే ఉన్నాయి. చూసుకోండి" అని ఆయన అన్నారు.

హరిజనులు, మహిళల సంక్షేమానికి కొత్తపథకాలను చేపట్టామని, 10 వేల గ్రామాలను ఎంపికచేసి వాటిని అమలు చేస్తామని కూడా ప్రధాని అన్నారు. దీనికోసం ప్రతి జిల్లాలో కలెక్టర్, పార్లమెంటు, శాసన సభ్యులతో సంఘాలను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. కుటీరజ్యోతి, జలధార పథకాలద్వారా ప్రాథమిక సౌకర్యాలను కల్పిస్తున్నామని ఆయన అన్నారు.

వయోజనులు ఇతోధికంగా ప్రజాస్వామ్య సంధాలోకి రావడానికి ఓటింగ్ వయసును 21 ఏళ్ళనుండి 18 ఏళ్లకు తగ్గించామని అంటూ యువజనులను ఓటర్ల జాబితాలో నమోదు చేయించడానికి యువజన కాంగ్రెస్, ఎన్. ఎస్. యు. ఐ. కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

ఘనస్వాగతం

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి నేటి ఉదయం 11-45 గంటలకు ఇక్కడకు రాగానే ఘన స్వాగతం లభించింది. ఆయనకు కేంద్రమంత్రులు శ్రీ జలగం వెంగళరావు, శ్రీ పి. శివశంకర్, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ మర్రి చెన్నారెడ్డి, శ్రీయుతులు విజయభాస్కరరెడ్డి, ఎన్. జనార్దనరెడ్డి, బాలగౌడ్, చొక్కారావు, రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు శ్రీ బషీరుద్దీన్‌బాబూఖాన్, శ్రీ సి. ఆనందరావు స్వాగతం చెప్పారు.

తొలుత పి. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధివల్ల ప్రధాని ఎంతో ఆసక్తితో ఉన్నారని అన్నారు. కేంద్రం రు. 1-80 కిలో బియ్యం సరఫరా చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని తనవద్దే ఉంచేసుకుందని కూడా శ్రీ రెడ్డి విమర్శించారు. ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి వేదికపైకి రాగానే వలుపైపులా ప్రజా సమూహాన్ని చేతులు ఊపుతూ అభివందించారు.

ఈ సభకు అదిలాబాద్, మెదక్, ఖమ్మం జిల్లాలనుండి కూడా ప్రజలు హాజరయ్యారు. రెండు లక్షలమంది ప్రజలు హాజరయ్యారు. శ్రీ రాజీవ్ ప్రసంగిస్తుండగా వారు పదే పదే హర్ష ధ్వానాలు చేసారు. "దేశ్‌కి నేతా రాజీవ్, రాజీవ్! ఆగేచలో, హమ్ తుమ్హారే సాథ్‌హై" అంటూ వారు నినాదాలు చేసారు.

జెండాల సరస్సం అవకాశవాదమే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నిజామాబాద్, జూన్ 21 : అవకాశవాదం దేశానికి ప్రమాదకరంగా తయారయిందని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ హెచ్చరించారు. దేశ సమగ్రత, సమైక్యతకు, అభివృద్ధికి ప్రతిక్షణాలు ఆటంకాలు కల్పిస్తున్నాయని ఆయన ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఆరోపించారు. "కాషాయ వర్ణాకం, అరుణవర్ణాకం కలసి ఒకే కొయ్యకు ఎగురుతున్నాయి. వారు అవకాశవాదంతో కలసిపోయినట్లు నటిస్తున్నారు. దేశప్రగతికి నిరోధకులుగా వారిని ప్రజలు గుర్తించాలి" అని శ్రీ రాజీవ్ హెచ్చరించారు. అభివృద్ధి కార్యక్రమాలను తెలుగుదేశం, నేషనల్ ఫ్రంట్ జనతాదళ్ ప్రతిఘటిస్తున్నాయని కూడా ఆయన ఆరోపించారు.

న్యూఢిల్లీ, జూన్ 21 : కేంద్రప్రభుత్వం ఆదయ పన్ను మండి ప్రయాణపు ఖర్చును మినహాయించింది.

ఈ మినహాయింపు 1989-90 సంవత్సరపు పన్నులోనూ, ఆ తరవాత సంవత్సరాలకు వర్తిస్తుంది.

జలగం వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21 : ప్రాజెక్టుల కోసం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేస్తూ, వాటిని పచ్చ చొక్కాల జేబులోకి నేరుగా పంపుతున్నారని, రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని ఇటీవల కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు చేసిన వ్యాఖ్యల పట్ల ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు శాసనసభ్యుడు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి తీవ్రంగా స్పందించారు. బుధవారం సచివాలయంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు.

శ్రీ వెంగళరావు అవగాహన లేకుండా అభూత కల్పనలైన పచ్చి అబద్ధాలను చెప్పారని, ఆయన ఆరోపణలు కనుక నిరూపిస్తే తాను శాసన సభ్యత్వానికి, ప్రణాళికా బోర్డు వైస్‌చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని శ్రీ చౌదరి అన్నారు. వరంగల్, ఖమ్మం ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా శ్రీ వెంగళరావు వినోదపన్ను విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పై చేసిన విమర్శలో నిజంలేదని ఆయన పేర్కొన్నారు.

వినోదపుపన్నులో 90 శాతం స్థానిక సంస్థలకు

రాష్ట్రానికి వచ్చే వినోదపు పన్నులో 90 శాతం ఆదాయం నేరుగా స్థానిక సంస్థలకు చేరుకుంటుందని శ్రీ బుచ్చయ్యచౌదరి తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా అధికారులు వసూలు చేసే వినోదపు పన్నులలో పది శాతం, ఇతర పన్నులు ఆర్ట్స్ శాఖ, ఫిల్మ్‌డివిజన్‌కు చేరుకుంటున్నాయని, ఆయన చెప్పారు. అయితే ప్రతి మూడు నెలలకు ఒకసారి వాణిజ్యపన్నుల శాఖ లెక్కలు వేసి 90 శాతం నిధులను స్థానిక సంస్థలకు అందిస్తోందని పేర్కొన్నారు. 1982-83లో వసూలయిన వినోదపు పన్ను 29.32 కోట్లని అది 1988-89 లో 41.74 కోట్లకు పెరిగిందని శ్రీ చౌదరి తెలిపారు.

శ్రీరాం ప్రాజెక్టుకు అంచనా రు. 45 కోట్లు

1989-90 సంవత్సరానికి గాను శ్రీరాం ప్రాజెక్టుకు సంబంధించి వ్యయం రు. 45 కోట్లు అంచనా వేసినట్లు శ్రీ చౌదరి తెలిపారు. కాగా శ్రీరాం ప్రాజెక్టుకు సంబంధించి వరంగల్, ఖమ్మం జిల్లాలలో సిరందివ్యలేదని విమర్శించిన కేంద్ర మంత్రి మాటల్లో నిజం లేదని ఆయన పేర్కొన్నారు.

1983-84లో 37.50 కోట్లు, 1984-85లో 35.96 కోట్లు, 1985-86లో 40 కోట్లు, 1986-87లో 36.73 కోట్లు, 1987-88లో 35 కోట్లు, 1988-89లో 41 కోట్లు రూపాయలు శ్రీరాం ప్రాజెక్టు అభివృద్ధి కోసం ఖర్చు చేసినట్లు శ్రీ చౌదరి తెలిపారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇంతవరకు 630.30 కోట్ల వ్యయంకాగా, 1955 నుండి 1983 వరకు కాంగ్రెస్ హయాంలో 476.44 కోట్లు ఖర్చు కాగా, 1983 నుండి 1988 వరకు 154.06 కోట్లు టి.డి.పి. ప్రభుత్వం ఖర్చు చేసిందని శ్రీ చౌదరి తెలిపారు.

తుంగభద్ర ప్రాజెక్టు

1966 నుండి 1983 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం తుంగభద్ర ప్రాజెక్టుపై 43 కోట్లు మాత్రమే వెచ్చించినదని శ్రీ చౌదరి చెప్పారు. తెలుగుదేశ ప్రభుత్వం ఇప్పటివరకు రు. 30 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.

మేం కావలి కుక్కలమే

"రాష్ట్రాభివృద్ధి కోసం, స్వచ్ఛమైన పరిపాలనను అందివ్వడం కోసం మేమంతా కావలి కుక్కలమే" అంటూ శ్రీ బుచ్చయ్యచౌదరి అన్నారు. ఇటీవల కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వ్యాఖ్యకు ఆయన ప్రతిస్పందిస్తూ, కాంగ్రెస్ వారిలా అధికారం కోసం వెంపర్లాడి అధికార దోపిడి చేయడం తమకు చేతకాదని ఆయన అన్నారు.

670కోట్ల డాలర్ల సహాయం

కన్సార్టియం ఆమోదం

పారిస్, జూన్ 21 : 1989-90 ఆర్థిక సంవత్సరానికి ప్రపంచ బ్యాంకు భారత కన్సార్టియం భారత్‌కు 670 కోట్ల అమెరికా డాలర్లు సహాయంగా మంజూరు చేసింది. మొత్తంగా భారత అభివృద్ధి పథకాలను ఆమోదించింది.

60 శాతం రాయితీలతో కూడుకున్న ఈ సహాయం ప్రస్తుత ఎక్స్ఛేంజీ రేటుతో చూస్తే గత ఏడాది సహాయం 630 కోట్ల కన్నా 6.34 శాతం ఎక్కువ. కాగ గత ఏడాది ఎక్స్ఛేంజీ రేటుపై ఈ పెరుగుదల 11 శాతం ఉంది.

భారత్ కన్సార్టియం రెండు రోజుల సమావేశానంతరం పత్రికల వారికి భారత ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ గోపిఅరోరా వివరిస్తూ సమావేశ ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయ పరిస్థితి, రాయితీలతో కూడిన సహాయం పట్ల మారుతున్న వైఖరిని దృష్టిలో ఉంచుకుని భారత్‌కు మంజూరు చేసిన సహాయంలో పెరుగుదల ప్రాముఖ్యత సంతరించుకున్నదన్నారు.

అనావృష్టి మంచి తేరుకోవడం, గొప్ప వ్యవసాయ ఉత్పాదకత ఫలితాలకు సంబంధించి భారతదేశ స్థూల ఆర్థిక వ్యవస్థ యాజమాన్యాన్ని సమావేశం సమగ్రంగా ప్రసంశించిందని శ్రీ అరోరా అన్నారు.

దారిద్ర్య నిర్మూలనతో కూడిన మొత్తంగా అభివృద్ధికి భారతదేశ దీర్ఘకాలిక లక్ష్యాలు సాధించిస్తుందని కన్సార్టియం అంగీకరించింది. పరిశ్రమ, ఎగుమతుల పెరుగుదలకు భారతదేశ విధానాలను, ప్రత్యేకించి దేశీయ సరళీకృతం, వాణిజ్య సంస్కరణలను కన్సార్టియం మద్దతు తెలిపింది కూడా.

అయితే మానవ వనరుల అభివృద్ధి, భారతదేశ పర్యావరణ, సామాజ వనరుల పెరుగుదల, పరిరక్షణకు, అధిక కృషి అవసరాన్ని కన్సార్టియం సభ్యులు నొక్కి పలికారు. క్రొత్త ఉపాధి పథకం జవహర్ రోజ్‌గార్ యోజనకు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంస వచ్చిందని ఆయన చెప్పారు.

అగ్ని బాధితులకు ఉచితంగా ఎరువులు

ఒంగోలు,జూన్ 21 (నవవార్త) : ఇటీవల చినమనగుండం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలోసర్వస్వం కోల్పోయిన సన్నకారు రైతులకు భారత ప్రభుత్వం స్వంత్ర ఆయిన మద్రాసు ఫెర్టిలైజర్సు వారు ఒక బస్తా ఎరువులను యిచ్చి ఆదుకున్నారు.

గత మార్చి మొదటి వారంలో సంభవించిన పొగ అగ్నిప్రమాదంలో 27మంది సన్నకారు, చిన్నకారు వెనుకబడ్డకులాలకు చెందిన రైతులకు సంబంధించిన ఇళ్ళు, విత్తనాలు,ఇతర సామాగ్రి బూడిదపాలైనాయి. విజయ ఎరువుల సంస్థ మార్కెట్లు విస్తరణాధికారి ఆదనపు మేనేజరు శ్రీ ఎం.వి. చౌదరి ప్రతి రైతుకి ఒక బస్తా విజయ 17-17-17 ఎరువును 386 అనే రకం జొన్నలు నాలుగు కిలోలు, ఎల్.ఆర్.జి. 30 రకపుశనగలు మూడు కిలోలు చొప్పున 27మంది రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పంపిణీ చేసిన వాటి విలువ రు 7500లు అని తెలిపారు. అగ్ని బాధితులకు కల్గిన ఈ నష్టాన్ని పూర్తిగా ఆదుకోలేక పోయినప్పటికీ ఉదార భక్తిలా తమ సంస్థ వస్తు రూపంలో అందించిన ఈ ఎరువులు విత్తనాలతరాబోవు సీజనులో పంటలను అందించి అధిక దిగుబడి పొందాలని ఆ సంస్థ అసిస్టెంట్ రీజనల్ మేనేజర్ కోరారు.

సామూహిక వ్యవసాయాభివృద్ధి పథకంద్వారాచినమనగుండం గ్రామాన్ని 1988-89, 89-90 సంవత్సరములలో దత్తత తీసుకొని ఉచిత భూసార పరీక్ష కార్యక్రమం, 20వది ఎకరాల ప్రదర్శనా క్షేత్రాలలో సుమారు 20 వేల రూపాయల విలువ గల విత్తనాలు ఉచితంగా పంపిణీ చేస్తారు.

వ్యవసాయ అధికారుల సిఫార్సుల మేరకు 5 సార్లు వేరుశనగకు, ఒకసారి కంది, ఐదు సార్లకు జొన్నకు ఒక్కొసారి కంది చొప్పున మిశ్రమ పంటలను శాస్త్రీయ పద్ధతులలో పెట్టుట. ప్రాద్దు తిరుగుడు పువ్వు, పిసరపంట మొన్నగు కొత్త పంటలను పెట్టుట మొదలగు కార్యక్రమములు చేపట్టామన్నారు.

ఆ సంస్థ మార్కెటు విస్తరణాధికారి శ్రీ సి.రమేష్ బాబు వందన సమర్పణ చేశారు.

బియ్యం పునరుద్ధరణ

(1 వ పేజీ తరువాయి)

చేస్తున్నామని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లకు ఈ సంవత్సరం కూడా 2-65 పైసల చొప్పున బియ్యాన్ని సరఫరా చేయాలని తమ శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు.

సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లకు నెలకు 10 నుంచి 11 వేల టన్నులకు పౌరసరఫరాల శాఖ డిపోల ద్వారా సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజనులు బియ్యం బదులు జొన్నలు సరఫరా చేయాలని కోరడంతో 1-25 పైసలు చొప్పున జొన్నలను సరఫరా చేస్తున్నామని కిలో 3-20 పైసలకు తమ శాఖ ఈ జొన్నలను సేకరించారు. 2 సల్సిడిని ప్రభుత్వం భరించి గిరిజనులకు సరఫరా చేస్తున్నాయని ఆయన తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లాకు 300 టన్నుల జొన్నలను విడుదల చేయడం జరిగిందని, ఇతర జిల్లాలలోని గిరిజనులు బియ్యానికి బదులు జొన్నలు సరఫరా చేయమని అడిగితే వారికి కూడా సరఫరా చేస్తామని మంత్రి తెలిపారు.

27 లక్షల టన్నుల బియ్యం సేకరణ:

గత సంవత్సరం నవంబరు నుంచి ఇప్పటివరకు ఖరీఫ్, రబీ పంటలకుగాను 27 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించామని మరో మూడు లక్షల టన్నుల బియ్యాన్ని నిర్ణయించిన లక్ష్యానికి అదనంగా ఈ ఏడాది అక్టోబరు నాటికి సేకరిస్తామని మంత్రి తెలిపారు.

27 లక్షల టన్నుల బియ్యంలో 15 లక్షల టన్నుల బియ్యం భారత ఆహార సంస్థ 12 లక్షల టన్నుల బియ్యాన్ని పౌర సరఫరాల శాఖలు సేకరించాయని, మంత్రి తెలిపారు.

వృత్తుల్ని విడనాడాలి

(1 వ పేజీ తరువాయి)

న్నారు.

మన రాష్ట్ర పరిస్థితులను గమనించిన ఒక పార్టీ ఇంతకు పూర్వం అధికారంలో వుండేదని, కానీ కొన్ని తప్పిదాలు చేసిన కారణంగా ప్రజలు ఆ పార్టీని ఓడించి ఎన్నికల్లో మరో పార్టీకి ఓటువేసి గెలిపించారనీ తాము గెలిపించిన పార్టీవల్ల తమకు ప్రయోజనం కలుగదని నిర్ణయించుకున్నప్పుడు ఆ పార్టీని ఓడించుటకు ప్రజలు వెనుకాడరని శ్రీ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

సినిమాలలో నటించిన ప్రముఖ హీరోలలో శ్రీ రీగన్, శ్రీ ఎన్.జి.ఆర్. మంచి ప్రజా నాయకులుగా గుర్తింపు పొందారని శ్రీ నాగేశ్వరరావు తెలిపారు.

ఉన్నత పదవులలో వుంటూ వృత్తిపరంగా నటించకూడదనేది వారి మనస్తత్వంపై ఆధారపడి వుంటుందే తప్ప దీనికి శాసనాలతో అవసరం లేదని ఆయన అన్నారు.

మీరు రాజకీయాల్లోకి త్వరలో వస్తారని వింటున్నాం? ఎప్పుడు వస్తున్నారు? నా ఆరోగ్యం కారణంగా మా కుటుంబం సభ్యులు నన్ను రాజకీయాల్లోకి వెళ్లవద్దంటున్నారనీ, అయితే అవసరమని తోచినవాడు తాను రాజకీయాల్లోకి వచ్చుటకు వెనుకాడనని శ్రీ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

ప్రయాణీకుల విడుదల

అమృతసర్, జూన్ 21 : టెర్రరిస్టులు నిన్న పాయంత్రం అపహరించిన నలుగురు బస్సు ప్రయాణీకులలో ముగ్గురిని వదలిపెట్టగా వారు తమ స్వగ్రామాలకు తిరిగి వచ్చారు.

మందుపాతర ప్రేలి ఎనిమిది మంది మృతి

కొలంబో, జూన్ 21 : శ్రీలంక వాయువ్య రాష్ట్రంలో సోమవారం సాయంత్రం మందుపాతర ప్రేలి ఎనిమిది మంది మరణించారని భద్రతా దళాలు తెలిపాయి.

ఈ ప్రమాదంలో పాల్గపాల పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి అధికారి శ్రీ నాయకరత్నె అతని ఇద్దరు కుమారులు మరణించారు. ఈ సంఘటనకు జె.వి.పి. తీవ్రవాదులే కారణమని తెలుస్తుంది.

కొలంబో శివారు ప్రాంతంలో తీవ్రవాదులు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన డ్రైవర్ ను కాల్చి చంపారు.

ఆగ్నేయ రైల్వే

ప్రకటన

కన్‌సైన్‌మెంట్లు నష్టానికి, తరుగు, చెడిపోయిన సందర్భాలలో క్లెయిముల పరిష్కారానికి విజయవగరం రైల్వేస్టేషన్‌వద్ద మొబైల్ క్లెయిమ్సు ఆఫీస్-కమ్ ఓపెన్ హౌస్ కార్యరెమ్సు.

కన్‌సైన్‌మెంట్లు నష్టాన

ఎన్నికల అధికారుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 21: రాష్ట్రాల ఎన్నికల అధికారుల సమావేశం ఈ నెల 22, 23 తేదీల్లో తిరుపతిలో జరుగుతుంది. ఈ సమావేశాలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఏర్పాటు చేయవలసిన 150 నియోజకవర్గాలను ఎంపికచేస్తారు. రానున్న పార్లమెంటరీ ఎన్నికలకు ఎంత సామాగ్రి అవసరమౌతుందో కూడా ఈ సమావేశంలోనే నిర్ణయిస్తారు.

ఈ ఓటింగ్ యంత్రాలను నిర్వహించే అధికారులకు శిక్షణయిచ్చే కార్యక్రమాన్ని కూడా ఈ సంవత్సరంలోనే నిర్ణయిస్తారు. ఎన్నికలలో ఓటింగ్ యంత్రాలను ఇంతవెడ్డయ్యేత్తున ఉపయోగించడం ఇదే ప్రథమం.

బలహీనవర్గాలు, మహిళలు తమ ఓటు హక్కును ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినియోగించుకునేందుకు తీసుకోవలసిన చర్యల గురించి ఈ సమావేశాల్లో చర్చిస్తారని ఎన్నికల కమీషన్ వర్గాలు తెలిపాయి.

18 సంవత్సరాల వయస్సు నిండిన వారిని కలుపుతూ నవరించిన ఓటర్ల జాబితాను ఈ సమావేశంలో ఆమోదిస్తారు. ఎన్నికల ఉపసంఘం చేసిన సిఫారసులను ఈ సమావేశంలో చర్చిస్తారు. 18 సంవత్సరాల వయసు నిండిన వారికి ఓటు హక్కు కల్పించటం వల్ల ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన దృష్ట్యా, పోలింగ్ కేంద్రాలను పెంచవలసిన అవసరాన్ని గురించి కూడా సమీక్షిస్తారు.

స్టాక్‌హోంలో సోషలిస్టు ఇంటర్నేషనల్ సభలు

స్టాక్‌హోం, జూన్ 21: సోషలిస్టు ఇంటర్నేషనల్ సభలు మంగళవారంనాడు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ సభల్లో ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన 65 రాజకీయ పార్టీలు పాల్గొన్నాయి. మొట్టమొదటిసారిగా పాలస్తీనా విలరేషన్ ఆర్గనైజేషన్ (పి.ఎల్.ఓ.) ఈ సభలకు హాజరవుతుంది.

ఈ సభలలో పి.ఎల్.ఓ పాల్గొనడానికి నిరసనగా ఇజ్రాయిల్ ప్రతినిధి బృందం పాల్గొనేందుకు అనుమతి యివ్వడానికి ఇజ్రాయిల్ లేబర్‌పార్టీ వైర్మన్ షీమన్ పీర్స్ నిరాకరించారు. శ్రీ పీర్స్ ప్రస్తుతం స్టాక్‌హోంలో ఉన్నారు.

సోషలిస్టు ఇంటర్నేషనల్ వైర్మన్, పశ్చిమజర్మనీ మాజీ ఛాన్సలర్ శ్రీ విల్లీబ్రాండ్ ఈ సభలను ప్రారంభిస్తూ చైనాలో స్వేచ్ఛపై విరంకుశ దాడిని అంతమొందించాలని పిలుపు ఇచ్చారు.

వందకు పైగా దేశాలనుంచి వచ్చిన 6 వందలమంది ప్రతినిధులను ఉద్దేశించి శ్రీ బ్రాండ్ ప్రసంగించారు. నిరాయుధీకరణ, వాతావరణ సమస్యలు, మానవహక్కులకు సంబంధించి కొన్ని మౌతన కార్యక్రమాలను గురువారంనాడు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు.

ప్రతిపక్షాల కుట్రలపై రాజీవ్ ధ్వజం

నాగపూర్, జూన్ 21: మతం ప్రాతిపదికపై దేశాన్ని విభజించేందుకు జనతాదళ్, శివసేనలతో సహా కొన్ని ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ నేడు విమర్శించారు.

మరాఠి దినపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ దేశ ఐక్యతను, సమగ్రతను దెబ్బ తీసేందుకు యీ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ప్రధానమంత్రి అన్నారు. కాంగ్రెస్ (ఐ) పార్లమెంట్ సభ్యులు శ్రీ విలాస్ ముత్తేమ్వర్ ఈ పత్రికను ఏర్పాటు చేస్తున్నారు.

ఇంగ్లాండులోని ఒక గురుద్వారాలో ప్రసంగిస్తూ ఖలిస్తాన్‌ను బలపరిచే స్థితి వరకు ఒక ప్రతిపక్ష పార్టీ ప్రముఖుడు వెళ్ళారని ఆయనన్నారు.

భారతదేశ ఐక్యతను పణంగా పెట్టి ఖలిస్తాన్‌ను బలపరుస్తున్న అటువంటివ్యక్తుల కుటిల పథకాల పట్ల అప్రమత్తంగా వుండాలని పౌరులందరినీ ఆయన హెచ్చరించారు.

శివసేన గురించి పరోక్షంగా ప్రస్తావిస్తూ రాజకీయ ప్రయోజనాల నిమిత్తం శివాజీ పేరును వుపయోగించుకొని మతం వుద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు కొన్ని మతతత్వ సంస్థలు ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు.

"శివాజీ ఆదర్శాలను అలవరచుకొని వ్యవహరించే బదులు రాష్ట్రంలో ప్రజల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టేందుకు ఈ సంస్థ ప్రయత్నిస్తున్నదని రాజీవ్ గాంధీ అన్నారు. అటువంటి సంస్థలను బహిర్గతం చేయటంలో పత్రికలు తోడ్పడాలని" కోరారు.

విజయవంతంగా 'అగ్ని' క్షిపణి ప్రయోగించటాన్ని ప్రస్తావిస్తూ భారతదేశం సాధించిన పురోగమనం పట్ల కొన్ని దేశాలు కన్నెర్రగా వున్నాయని చెప్పారు. పర్యావరణానికి సంబంధించిన ప్రశ్నలను లేవనెత్తటం ద్వారా యీ ప్రయోగాన్ని నిరోధించేందుకు కొన్ని ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నించటాన్ని విమర్శించారు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ వంటి మహాపురుషుల సిద్ధాంతాలు, విధానాలు దేశం అభ్యున్నతి సాధించేందుకు దోహదం చేశాయని, వారిని ప్రజలు ఆదర్శంగా తీసుకొని వ్యవహరించాలని కోరారు.

శారద్‌పవార్‌కు ఢోకా లేదు

మహారాష్ట్రలో నాయకత్వం మారుగుతుందని, ముఖ్యమంత్రి శారద్‌పవార్ రాజీనామా సమర్పిస్తారనే వుకార్లను, వూహాగానాలను శ్రీ రాజీవ్‌గాంధీ ఖండించారు.

శ్రీ శారద్‌పవార్‌పైపు చూస్తూ 'నాకింకా రాజీనామా లేఖ అందలేదు' అని నవ్వుతూ చలోక్తిగా అన్నారు.

శ్రీ శారద్‌పవార్, పి.సి.సి.(ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ప్రతిభాపాటిల్‌లు చురుకుగా పని చేస్తున్నారని, అందువల్ల నాయకత్వాన్ని మార్చే ప్రసక్తి లేదని అన్నారు.

విదర్భ ప్రాంతం అభివృద్ధి కొరకు చట్టబద్ధ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను ప్రస్తావిస్తూ త్వరలోనే దీనిని ఏర్పాటు చేయగలమని చెప్పారు.

జపాన్ వైఖరి

టోక్యో, జూన్ 21

ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమాన్ని చైనాలో అణచివేసినందుకు నిరసన వ్యక్తీకరణకు చైనాపై ఆర్థిక ఆంక్షలను విధించాలని మాత్రం తాము యోచించటం లేదని, జపాన్ ప్రభుత్వం ఈవేళ మరల తన వైఖరిని స్పష్టీకరించింది. అమెరికా, చైనా ప్రభుత్వాల మధ్య అన్ని ఉన్నత స్థాయి సంబంధాలనూ సస్పెండ్ చేస్తూ అమెరికా తాజాగా గైకొన్న చర్యని గురించి, అమెరికా జపాన్‌కు ముందుగా ఎటువంటి సమాచారమూ అందించలేదనీ, అమెరికా చర్యకు అనుగుణంగా వ్యవహరించే యోచన ఏదీ జపాన్‌కు లేదనీ జపాన్ ప్రభుత్వం ప్రధాన ప్రతినిధి శ్రీ మసజురోషినొకావా చెప్పారు.

రిటైర్డు ఉద్యోగులకు ప్రత్యేక డిపాజిట్‌పథకం

న్యూఢిల్లీ, జూన్ 21: పదవీ విరమణ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వుద్యోగుల కొరకు రూపొందించిన కొత్త డిపాజిట్ల పథకం జూలై ఒకటవ తేదినుండి అమలులోకి వస్తుంది.

దేశమంతటా యీ పథకాన్ని ఎంపికచేసిన ప్రభుత్వరంగ బ్యాంకుల శాఖలద్వారానే అమలు పరుస్తారు.

ఒక ఉద్యోగి పదవి విరమణచేసే సమయంలో లభించే డబ్బునంతటిని యీ పథకం క్రింద డిపాజిట్ చేసుకోవచ్చును.

ఉద్యోగి ఖాతాలోవున్న ప్రావిడెంట్‌ఫండ్, రిటైర్మెంట్ గ్రాట్యుటి, అమ్ముకున్న పెన్షన్ డబ్బు, ప్రభుత్వ లీమా పథకంలోవున్న పొదుపు భాగం మొదలైన వాటిని యీ పథకంక్రింద డిపాజిట్ చేయవచ్చును.

ఈ డిపాజిట్లపై తొమ్మిది శాతం వడ్డీని యిస్తారు. ఈ డిపాజిట్లపై వచ్చే వడ్డీని ఆదాయపు పన్ను నుండి మినహాయిస్తారు. డిపాజిట్ల మొత్తాన్నికూడా సంపద పన్నునుండి మినహాయిస్తారు. సంపదపన్ను మినహాయింపు గరిష్టపరిమితి రు. 5 లక్షలనే నిబంధన యీ డిపాజిట్లకు వర్తించదు.

అయితే యీ పథకం క్రింద డిపాజిట్ చేసే మొత్తాలను మూడు సంవత్సరాలలోపు తీసుకోవటానికి వీలులేదు. ప్రత్యేక మినహాయింపుగా ఒక సంవత్సరం కాలపరిమితి తర్వాత ఒక్కసారి మాత్రమే పుపసంహరణకు అవకాశం కలుగచేస్తారు.

ఈ పథకంలో రిటైరైన, రిటైరవబోతున్న వుద్యోగులు తమ రిటైర్మెంట్ ప్రయోజనాలను డిపాజిట్ చేసుకోవచ్చును. రిటైర్మెంట్ ప్రయోజనాలు పొందిన మూడు నెలలలో ఆ మొత్తాన్ని డిపాజిట్ చేయవలసి వుంటుంది.

వేములచేడులో అగ్నిప్రమాదం

ఇరువురి సజీవదహనం

వెంకటగిరి, జూన్ 21: ఇక్కడకు సమీపంలోని ఒక గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో 17 గృహాలు బూడిద అవ్వటమేగాక ఇరువురు సజీవ దహనమైన దారుణ సంఘటన జరిగింది.

సైదాపురం మండలం వేములచేడు గ్రామంలో 19 న అగ్నిప్రమాదం జరిగింది. 17 గృహాలు పరుశురామప్రీతి అయ్యాయి. ఈ దారుణ ప్రమాదంలో వై. శ్రీనివాసరావు (10) అనే బాలుడు, రూప(5) అనే బాలికఅగ్నికి ఆహుతైపోయారు. వేరుశెనగకాయలు, మిరపకాయలు కాలిపోయాయి. గృహోపయోగ వస్తువులు బూడిదైపోయాయి. మొత్తం నష్టం రు. 3 లక్షలు ఉంటుంది. గూడూరు అగ్నిమాపక కేంద్రం మంటలను అదుపుచేసింది.

కడియం మండల తె. దే. అధ్యక్షుని సస్పెన్షన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21: తెలుగుదేశం పార్టీ ప్రయోజనాలకు, ప్రతిష్టకు భంగకరంగా వ్యవహరించిన తూర్పుగోదావరి జిల్లా కడియం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ టి. సత్యనారాయణను పార్టీ నుండి సస్పెండ్ చేశామని, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోకగజపతిరాజు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

రోజ్‌గార్ నిధులకు ప్రత్యేక ఖాతాలు

వెంకటగిరి, జూన్ 21 (నవవార్త): జవహర్ రోజ్‌గార్ యోజన పథకం కింద విడుదల చేసే నిధులను ప్రత్యేకంగా డిపాజిట్ చేయుటకు వాణిజ్య బ్యాంక్‌లలో కొత్తగా ఖాతాలు ప్రారంభించాలని నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. రాజు సర్పంచ్‌లకు ఉత్తర్వు జారీ చేశారు. నిర్దేశించబడిన బ్యాంక్‌ల్లోనే ఈ ఖాతాలు తెరవాలని ఆదేశించారు.

సబ్సిడీ ధరపై నూలు సరఫరా

న్యూఢిల్లీ, జూన్ 21 : నూలు ధర తగ్గించేందుకు పరిష్కార మార్గం సూచించేందుకు గాను చేనేత పరిశ్రమలోని వివిధ వర్గాల ప్రతినిధులతో కూడిన సమావేశాన్ని ఏర్పాటు చేసేటట్లు జౌళి శాఖామంత్రి శ్రీ రామ్‌నివాస్ మిర్ధా చేనేత కార్మికులు, ఉత్పత్తిదార్లు, ఎగుమతిదార్ల ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు.

ఈ ప్రతినిధి వర్గానికి తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తి నాయకత్వం వహించారు. చేనేత ఎగుమతి ప్రోత్సాహక కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. ధనశేఖర్ కూడా ప్రతినిధివర్గంలో వున్నారు.

జాతీయ చేనేత అభివృద్ధి సంస్థ (ఎన్. హెచ్. డి. సి.), భారత ప్రత్తి సంస్థ నుంచి ప్రత్తి సమకూర్చుకుని ఎన్. టి. సి. మిల్లుల ద్వారా నూలు తయారు చేయించి సబ్సిడీ ధరలపై చేనేత కార్మికులకు నూలు సరఫరా చేస్తుందని శ్రీ మిర్ధా హామీ ఇచ్చినట్లు శ్రీ రామమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను తెలుపుతూ తమిళనాడు చేనేత పరిశ్రమ, వాణిజ్య సంఘం, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల సంఘం, తమిళనాడు చేనేత జౌళి ఉత్పత్తిదార్ల సంఘం పంపించిన వినతి పత్రాల ప్రతులను కూడా శ్రీ రామమూర్తి విడుదల చేశారు.

నూలు ఎగుమతి చేయటం వల్ల పెరిగిన ధరల ఫలితంగా మగ్గాలు పనిచేయటం లేదని, దేశంలో లక్షలాది చేనేత కార్మికులు సమ్మెకు ఉపక్రమించారని ఆ వినతిపత్రాల్లో పేర్కొన్నారు.

ప్రైవేటు రంగం మిల్లుల నుండి 20 శాతం నూలు సమకూర్చడం, ఎన్. హెచ్. డి. సి., హెచ్. ఇ. పి. సి. ల ద్వారా సబ్సిడీ రేట్లపై నూలు పంపిణీ చేయటం గత జనవరిలో పలికిన నూలు ధరకు 10 శాతం సబ్సిడీ మంజూరు చేయడం, చేనేత పరిశ్రమలో వాడే ముతక రకమైన నూలుకైనా సబ్సిడీ పథకం అమలు పర్చటం వంటివి చేయటం ద్వారా తక్షణం సహాయం అందచేయాలని ఆయా సంఘాలు డిమాండ్ చేశాయి.

వోట్ల చీలిక నివారణకు ప్రతిపక్షాల ఐక్యత

కలకత్తా, జూన్ 21 : వచ్చే లోక్‌సభ ఎన్నికలలో బి.జె.పి. పార్టీతో ఎన్నికల ఒప్పందం దేశంలోని అన్ని రాష్ట్రాలలో కుదరకపోయినా ఉత్తర భారత్‌లో అది సాధ్యపడవచ్చునని జనతాదళ్ నాయకుడు, హర్యానా ఉప ముఖ్యమంత్రి శ్రీ బనారసీదాస్ గుప్తా ఇక్కడ తెలిపారు.

బి.జె.పి. తో వామపక్ష పార్టీలు ఎన్నికల సర్దుబాటు కుదుర్చుకోని పక్షంలో తమ పార్టీ బి.జె.పి. తో పొత్తు కుదరని రాష్ట్రాలలో వామపక్ష పార్టీలతో ఎన్నికల సర్దుబాటు చేసికోవచ్చునని శ్రీ గుప్తా తెలిపారు.

రాబోయే ఎన్నికలలో ప్రతిపక్షాల వోట్ల చీలికను నివారించటానికి కాంగ్రెస్(ఐ)కి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఐక్యంగా పోరాడాలని తాము భావిస్తున్నట్లు తెలిపారు.

మహారాష్ట్రలో శివసేనతో బి.జె.పి.కి సంబంధాలు ఉన్నంత మాత్రాన అది ఇతర రాష్ట్రాలలో ఆ పార్టీతో ఎన్నికల పొత్తుకి అడ్డంకిగా ఉండబోదని ఆయన స్పష్టంచేశారు.

హర్యానాలో గత అసెంబ్లీ ఎన్నికలలో లోక్‌దళ్, బి.జె.పి., సి.పి.ఎమ్., సి.పి.ఐ. పార్టీలు కలిసి పోటీ చేసాయని, 'హర్యానా ప్రయోగాన్ని' రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కూడా వర్తింపజేయవచ్చునని శ్రీ గుప్తా అన్నారు.

హర్యానాలో జనతాదళ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన ఉత్సవంలో పాల్గొనడానికి ఆయన ఇక్కడకు వచ్చారు.

హర్యానా ప్రభుత్వం సర్వతోముఖాభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలను పెంచటానికి ప్రయత్నించిందని ఆయన తెలిపారు.

కేంద్రంలో ప్రతిపక్ష పార్టీలు అధికారంలోకి వస్తే శ్రీ వి.పి. సింగ్‌ను ప్రధాన మంత్రిగా మీరు అంగీకరించగలరా అని ఆయన ప్రశ్నించగా ప్రస్తుతం ఎవరినైనా భవిష్యత్ ప్రధాన మంత్రిగా ప్రచారం చేయడం సముచితం కాదని శ్రీ చంద్రశేఖర్ లాగా తానూ భావిస్తున్నట్లు శ్రీ బనారసీగుప్తా తెలిపారు.



ఈనెల 24న దుర్గా అర్బన్ బ్యాంకు వజ్రోత్సవాలు

విజయవాడ, జూన్ 21 (నవవార్త): ఈనెల 24వ తేదీన విజయవాడ దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ వజ్రోత్సవం జరుగుతుందని బ్యాంకు వ్యవహారక అధ్యక్షులు శ్రీ డి. అంజిబాబు, కార్యదర్శి శ్రీ హరి కృష్ణమూర్తి, డైరెక్టర్లు శ్రీ ఎం. వెంకటనుబ్బారావు, శ్రీ ఎం. ఎ. ఖుద్దూస్‌లు తెలిపారు.

బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు ప్రసంగిస్తూ బ్యాంకు స్థాపించినప్పటినుంచి నేటివరకూ గణనీయంగా అభివృద్ధి సాధించిందని, గత ఏడాది నయ్యూద్ అవ్వలస్వామి కళాశాలకు లక్ష రూపాయలు బ్యాంకు విరాళం ఇచ్చిందని చెప్పారు.

పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వడంవంటి కార్యక్రమాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని చెప్పారు.

బ్యాంకు డిపాజిట్లు 2.85 కోట్ల రూపాయలకు చేరి రాష్ట్రంలోని అర్బన్‌బ్యాంకులలో 5వ స్థానం సంపాదించిందని వారు తెలియజేశారు.

ఈ అభివృద్ధి క్రమంలోనే బ్యాంకుకు స్వంత భవనాన్ని కూడా కొనుగోలు చేసుకున్నామని పాతబస్తీలో బ్యాంకుశాఖను ప్రారంభించడానికి ప్రయత్నాలు సాగిస్తున్నామని వారు వివరించారు.

వజ్రోత్సవ కార్యక్రమం జూన్ 24 సాయంత్రం బ్యాంకు ఆవరణలో జరుగుతాయని రాష్ట్ర సహకార మంత్రి శ్రీ జి. సూర్యారావు, రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి శ్రీ వడ్డి రంగారావులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వారు వివరించారు.

పథకం ఓట్లకోసమే

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సంక్షేమ కార్యక్రమాల వల్ల రోజురోజుకు పెరుగుతున్న పలుకుబడిని చూసి అలాగే దేశవ్యాప్తంగా తగ్గుతున్న కాంగ్రెస్ పలుకుబడిని చూసి రాబోయే ఎన్నికలలో తమ ఉనికికి భంగం కలుగుతుందనే భయంతోనే దేశప్రధాని రాజీవ్‌గాంధీ ఈ రోజ్‌గార్ పథకం ప్రవేశపెట్టారు.

గతంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నికలముందు అనేక ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి ఎన్నికల



అర్థాన్ని మరిచివోయారు. అది పూర్తిగా ప్రజలకు తెలుసు.

రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ పాలన వచ్చిన తర్వాతనే సంక్షేమ కార్యక్రమాల ఆచరణ మొదలయ్యింది. ఈ రోజ్‌గార్ పథకం కేవలం ఎన్నికల వరకే పరిమితం కాని రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు తె.దే. ఆధ్వర్యంలో దిగ్విజయంగా నడుస్తున్నాయి.

ఈ రోజ్‌గార్ పథకం వల్ల కేవలం పల్లెప్రాంతాలలో ప్రజలను నమ్మించి వారి ఓట్లు లాగడానికి ప్రవేశపెట్టిన పథకం మాత్రమే.

ఈ పథకం ప్రవేశపెట్టడం, కేవలం కలెక్టర్లకే అధికారాలివ్వడం చూస్తుంటే గత కాంగ్రెస్‌పాలనలో అవినీతికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులకు పైరవీకార్లకు అప్పగించినట్లే. దీనివల్ల వారిపైన అణమాయిషీ ఉండదని దీనివల్ల వారు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తారు.

ఏది ఏమయినప్పటికీ ఈ రోజ్‌గార్ పథకం వల్ల తెలుగుదేశం పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి ఏ విధమైన నష్టం వుండదు. కాంగ్రెస్‌పార్టీకి, కేంద్రప్రభుత్వానికి లాభం వుండదు కేవలం మధ్య దళారీలు బ్రతకడానికే.

-సామ నర్సింహ్మా రెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు, రంగారెడ్డిజిల్లా.

ప్రజల్ని ఉద్ధరించే పథకంకాదు

గతంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిందని కాని అవన్నీ అధికార వికేంద్రీకరణలో, నిధుల కేటాయింపు సరిగ్గా చేయక పోవడంలో పూర్తిగా విఫలమైనాయని వాటన్నింటిని కలిపి రాజీవ్‌గాంధీ రాష్ట్ర ప్రభుత్వంపై సంధించిన పథకమే రోజ్‌గార్, కాని ప్రజలను ఉద్ధరించడానికి మాత్రం కాదని తెలుగుయువత కార్యదర్శి శ్రీ లింగాల దశరథగౌడ్ అభిప్రాయ పడుతున్నారు.

రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాసంక్షేమ కార్యక్రమాలన్ని దిగ్విజయంగా నడుస్తుండటంతో, గ్రామాలలో తెలుగుదేశం పట్ల ఉన్న ఆదరణను చూసిన రాజీవ్‌గాంధీ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి స్థానం వుండదేమోనని ఆదరబాదరాగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇది కేవలం, ఎన్నికలలో ఓట్లు పొందడానికే.

కేంద్ర ప్రభుత్వానికి రాజీవ్‌గాంధీకి నిజంగా ప్రజలను ఆదుకోవాలనే



ఉంటే రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలోనే పంపిణీ చేయవచ్చు. కాని నేరుగా జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు పంపటంలో కాంగ్రెస్‌నాయకులు కలెక్టర్ల ద్వారా కూడా కాంగ్రెస్‌పార్టీ ప్రచారం చేయిస్తారు. ఇలాంటి పరిస్థితులను ప్రజలు నిత్యం జరుగుతున్న మార్పులను కేంద్ర ప్రభుత్వ కుట్రలను గమనిస్తున్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌ను తప్పకుండా ఓడిస్తారు.

-లింగాల దశరథగౌడ్, తెలుగుయువత కార్యదర్శి, రంగారెడ్డిజిల్లా.

గ్రామాలు బాగుపడతాయి

మన రాష్ట్రంలోని ప్రజలు పనిలేక నిరుద్యోగం వల్ల ఇతర రాష్ట్రాలకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. అలాంటి నిరుద్యోగులందరికి చిరుదీపం- ఆశాదీపం ఈ రోజ్‌గార్ పథకం.

రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన ఈ పథకంవల్ల ప్రజలకు తమ స్వంత గ్రామాలలో పనులు దొరుకుతాయి. పైగా తమ గ్రామాలే అభివృద్ధి అవుతాయి.

గతంలో రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం, అవిచేస్తాం, ఇవిచేస్తాం అని వాగ్దానాలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చివరకు ఏమీ

చేయలేక చేసిన కొద్దిపాటి ఆకర్షణీయ పథకాలు విఫలమైనాయి. దీనివల్ల రాష్ట్రంలో తెలుగుదేశం పట్ల ప్రజలు పూర్తి విరక్తిచెంది యున్నారు. ఈ తరుణంలో అపద్బాంధవుడిలా రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన ఈ రోజ్‌గార్ ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది.

భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేశారని ఆ తర్వాత ఈ రోజ్‌గార్ పథకకీర్తి రాజీవ్‌గాంధీకే దక్కుతుంది.

ఈ పథకం వల్ల అనేక పల్లెలు స్వచ్ఛందంగా వాటంతటవే అభివృద్ధిలోకి వస్తాయి. ఈ పథకం ప్రవేశపెట్టడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రజలలో రాజీవ్‌గాంధీ పట్ల అభిమానం పెరిగింది.

గతంలో గ్రామపంచాయతీల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బును రాష్ట్ర ప్రభుత్వం పార్టీ ప్రచారానికి, ఉపయోగపడే ఆకర్షణీయ పథకాలకు ఉపయోగించారు. దీనివల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందనే కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా రాజీవ్‌గాంధీ పల్లెప్రజల సంక్షేమాన్ని ఆశించి తీసుకున్న ఆదర్శపథకం ఈ రోజ్‌గార్.

-సమ్‌రెడ్డి కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, రంగారెడ్డిజిల్లా.

పంచాయతీపై ప్రజాభిప్రాయం

తె.దే.వారే 'రోజ్‌గార్' నిధులకై ఎదురు చూస్తున్నారు

ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన "రోజ్‌గార్ యోజన" పథకం నిరుద్యోగులకు, గ్రామపంచాయతీలకు ఒక ఆశాకిరణం లాంటిది. అవినీతితో కూరుకుపోయి రోజురోజుకు ప్రజలలో పలుకుబడి పోతున్న రాష్ట్ర ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీవారు ఏమీ చేయలేక రాజకీయ స్వలాభాన్ని ఆశించే ప్రధాని ఈ పథకం ప్రవేశపెట్టారని విమర్శలు

చేస్తున్నారు. గ్రామాలలో కూడా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టింది.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయిస్తున్న నిధులన్ని తెలుగుదేశంపార్టీ ప్రచార కార్యక్రమంలో భాగమైన దియ్యం, చీర, ధోవతి పథకాలకు వినియోగిస్తూ అభివృద్ధిని కుంటుపడేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పార్టీ ప్రచార సంక్షేమ కార్యక్రమాలన్ని విఫలం కావడంతో ప్రజలంతా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంపట్ల హర్షామోదాలు వ్యక్తం చేస్తుండటంతో ప్రజలలో తమ పలుకుబడి తగ్గుతుందని భయపడి విమర్శలు చేస్తున్నారు. నిజంగా ఈ పథకంపట్ల వారికి ఏమాత్రం వ్యతిరేకంలేదు.

ఈ రోజ్‌గార్ పథకం నిధులు ఎప్పుడు వస్తాయా అని తెలుగుదేశం వారే ఎదురుచూస్తున్నారు

-రుద్ర రామలింగం, కాంగ్రెస్ నాయకుడు, గడ్డిఅన్నారం, రంగారెడ్డిజిల్లా.

దినఫలం

22-6-1989 గురువారం

గంటల పంచాంగం

శ్రీ శుక్లనామ సం. జ్యేష్ఠ మాసం బ. తదియ గురువారం.

1989వ సం. జూన్ 22 గురువారం. గురు బ. తదియ: వ. 10-25, శ్రవణ: తె. 4-32, వర్జ్యం : వ. 8-57 మొదలు 10-31 వరకు.

1989వ సం. జూన్ 23 శుక్రవారం. శుక్ర బ. చవితి. వ. 9-06, ధనిష్ఠ: వ. 3-46, వర్జ్యం: వ. 8-24 మొదలు 9-57 వరకు.

మేషం : గ్రహబలమున్నది. స్థిరాస్తి పెంపు చెప్పదగిన దినం. అయినవారి సంబంధం నిశ్చయించబడుతుంది. క్రమంగా మీ ఆదాయం వృద్ధినందగలదని గ్రహిస్తారు.

వృషభం : వృత్తి యందు చెప్పదగిన మార్పు రానున్నది. స్థిరాస్తి యందు పెంపు చేకూరనున్నది. అనుకూలమిత్ర సమాగమం. రాజకీయంగా ఎంతదూరాన ఉంటే అంత మంచిది.

మిధునం : ప్రసిద్ధుల సహాయం. ప్రజ్ఞావంతుల స్నేహం, ప్రజారంగానుకూలతకు అస్కారమున్న దినం. రాజకీయాల జోలికిపోకుంటే శ్రేయస్కరం.

కర్కాటకం : ఏ విధంగా ధన లోపంలేదు. ప్రజారంగాన పేరు ప్రతిష్టలుంటాయి. పనిలేనివారు, కాలయాపనకై వెంటబడతారు, బహుజాగ్రత్తగా మెలగండి, మంచి చెడులను గమనించి మెలగవలసిన దినం.

సింహం : ప్రజారంగాన ప్రసిద్ధియున్నది. రాజకీయాలు అనుకూలించవు. కేతు గ్రహానుకూలత లేదు. వృత్తియందు విశ్వాసం చెప్పనీలులేదు, గ్రహించాలి.

కన్య : సభామర్యాదయున్నది. మాట తిరుగులేనిదవుతుంది. ఆదాయమందు పెంపు చెప్పదగిన సమయం. రాజకీయ రంగాన ప్రసిద్ధి రానున్నది, గ్రహించాలి.

తులా: మీరు పూనుకొనే కార్యాలు అంతింతవి కావు. చాల పట్టుదలతో నిబ్బరంతో నెరవేరిస్తేగాని కావు. ధనలోపంరాని దినం. మీకు చెందవలసిన డబ్బు అయినా చెందుతుంది.

వృశ్చికం: మిత్రబృందమున్నది. అనుకూల వార్తలు వింటారు. ఉత్తర ప్రత్యుత్తరాల వలన ఏదో మేలు జరుగనున్నది. విశ్వవిఖ్యాత పురుషులు కలుస్తారు. మూతన యత్నం ఫలిస్తుంది. సుఖశాంతులకు లోపంరాదు.

ధనుస్సు: దూరప్రాంతాల నుండి బంధువులు రానున్నారు. విషయం కల్యాణ సంబంధమైనది. వృత్తి యందు పెంపు చెప్పదగినది. స్థిరాస్తి యందు పెంపు కనిపిస్తుంది.

మకరం: రాజకీయంగా మేల

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చిత్రపటాన్ని కలకత్తాలోని గవర్నర్ బంగ్లాలో ఆవిష్కరిస్తుండగా, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి తిలకిస్తున్న దృశ్యం.

మందు భాయీలకు మార్విన్ హెచ్చరిక

ఆస్ట్రేలియాలో 'మార్విన్' అనే పేరుగల కంప్యూటర్ సాఫ్ట్ వేర్ డిజైన్ ద్వారా ఆస్ట్రేలియన్‌ల నుండి వారి మద్యపాన అలవాట్ల గురించి చిత్తశుద్ధితో కూడిన సమాధానాలు రాబట్టే ఒక పథకాన్ని జూన్ మొదటి వారంలో రూపొందించారు.

మద్యపాన అలవాట్లను కంప్యూటర్ ద్వారా బేరీజు వేసే ఈ కార్యక్రమాన్ని 'నేషనల్ క్యాంపైన్ ఎగైనెస్ట్ డ్రగ్ ఎ బ్యూక్' అనే సంస్థ నిర్వహిస్తుంది.

కాన్ బెర్రాలోని జాతీయ శాస్త్రీయ సాంకేతిక కేంద్రంలో ఆస్ట్రేలియా సాంఘిక సేవ, ఆరోగ్య శాఖా మంత్రి నీల్-బ్లిథెట్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మద్యపాన నిషేధ కార్యక్రమంలో 'మార్విన్' యొక్క ప్రాధాన్యతను ప్రదర్శించేందుకు బ్లిథెట్ మార్విన్‌తో సంభాషించాడు. ఈ ఆస్ట్రేలియాలోని పాఠశాలలకు డ్రగ్ అండ్ హాల్కాహాల్ అధికారులకు ఈ కార్యక్రమం అందుబాటులో ఉండేలా చూస్తారు. ఎనిమిది నుండి ఏది నిమిషాల వరకు గుర్తు చేయడం, ధార్మిక సహకారం, అభినందనీయ సంగతి, హెచ్చరికల ద్వారా ఇంటర్వ్యూ చేయబడే వాళ్లతో ఈ యంత్రం ఆంతరక్రియాశీలక కార్యక్రమాన్ని నడిపి తప్పకుండ సమాధానాలు, జారుడు సమాధానాలు ఇవ్వకుండ జాగ్రత్తపడగల సామర్థ్యం ఈ యంత్రానికి ఉంది.

గత డిసెంబర్‌లో పేసిన 'ఎయల్స్'లో భాగంగా బ్రిస్‌బేన్, సిడ్నీలలో నిర్వహించిన మాదక ద్రవ్య నేర ప్రదర్శనలో దాదాపు 40,000 మంది పాల్గొన్నట్లు బ్లిథెట్ చెప్పారు. ప్రమాదకరం కాని ఈ కంప్యూటర్‌తో తమ త్రాగుడు విషయాలు మాట్లాడటానికి చాలా మంది ఉత్సాహపడుతున్నారు.

నేషనల్ కాంపైన్ ఎగెనెస్ట్ డ్రగ్ ఎ బ్యూక్ సంస్థ'మార్విన్' కార్యక్రమాన్ని కంప్యూటర్ డిస్కెట్స్, వాటిని పని చేయించే పథకం తెలిపే చిన్న పుస్తకాలు దేశం అంతటా సరఫరా చేస్తుంది అని బ్లిథెట్ చెప్పారు.

ప్రజలతో సంభాషించి వారి మద్యపాన అలవాట్లను గురించి సంక్షిప్తంగా వివరించగల ప్రాథమిక కార్యక్రమాన్ని ఏర్పరచిన ఈ కంప్యూటర్ ద్వారా ఉపాధ్యాయులకు, సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు, మాదక ద్రవ్యాలు, మత్తు పానీయాలు సేవించడంవల్ల వచ్చే దుష్ఫలితాలు గురించి బోధించే సామాజిక ఉపాధ్యాయులకు విశ్లేషణాత్మక సమాచారాన్ని అందించగలమని విశ్వసిస్తున్నారు.

గాడిదకు మరో బరువు

బుజంబురా (బురుండి), జూన్ 21 : వ్యవసాయ పనుల్లో ఎద్దు, దున్నపోతులు వాడకం గురించి మన అందరికీ తెలుసు. యంత్రయుగం వచ్చేసిందని శాస్త్రవేత్తలు ఎంతగా ఘోషించినా నేటికీ పల్లెసీమల్లో చిన్న చిన్న రైతులు తమ పొలాలను దున్నుకొనేందుకు, పంట నూర్చిళ్లకు, పండిన ధాన్యాన్ని ఇంటికి చేరవేసేందుకు ఎడ్లను, దున్నపోతులనే ఎక్కువగా ఉపయోగిస్తుంటారనడంలో సందేహం ఇసుమంతైనా లేదు.

వ్యవసాయ పనులకు పైన చెప్పిన పశువులు మాత్రమే కాక 'గాడిదలు' కూడా ఉపయోగపడతాయా ? అవునంటున్నారు బురుండి పాలకులు. పెద్ద పెద్ద బరువులు మోయటంలో గాడిదలు అత్యంత అనుకూలమైనవని ప్రతితి.గాడిదలకు గల ఈ సుగుణమే వ్యవసాయ రంగంలో వాటిని మరింత ఎక్కువగా వినియోగించేందుకు దోహదం చేస్తాయని బురుండి పాలకుల విశ్వాసం.

మత్తుమందులు మనిషిని సర్వనాశనం చేస్తాయి. మాదక ద్రవ్యాలకు బానిస అయిన వ్యక్తి తనకు తానే సమస్యగా పరిణమిస్తాడు. కాగా, ఈ 'డ్రగ్స్'కి చిన్న పిల్లలు-కూడా అలవాటు పడితే...ఇక అప్పుడు సంఘానికి ఎంత నష్టం జరుగుతుందనేది చేరుగా చెప్పనవసరంలేదు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకునే ఇప్పుడు అమెరికాలో బాలబాలికలను మత్తు మందులకు దూరంగా ఉంచేందుకై 'డేర్' (డ్రగ్స్ అబ్యూజ్ రెసిస్టెన్స్ ఎడ్యుకేషన్) అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ 'డేర్' కార్యక్రమం క్రింద 'యూనిఫామ్' ధరించిన పోలీసు అధికారులు ప్రాథమిక పాఠశాలలోఆరవ తరగతి విద్యార్థులకు 17 పాఠ్యాంశాలలో కూడుకొని వున్న మాదక ద్రవ్య వ్యతిరేక తరగతులను నిర్వహిస్తున్నారు. 'డ్రగ్స్' తీసుకొనకపోవడం వల్ల ఎంత మంచి జరుగుతుందనేది ఇందులో బోధిస్తారు.

మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన పిల్లలను ఎలా గుర్తించాలి. వారితో ఎలా ప్రవర్తించాలి అనే అంశాలను గురించి ఈ బోధనా కార్యక్రమంలో పాల్గొనే పోలీస్ అధికారులు ఆయా బాలబాలికల తల్లిదండ్రులకు, టీచర్లకు

'డ్రగ్స్'పై పోరాటంలో విలక్షణ కార్యక్రమం - 'డేర్ అమెరికా'

కూడా కొన్ని సూచనలు చేస్తారు.

'డ్రగ్స్'కి అలవాటుపడిన పిల్లలను అరెస్టు చేయడంతోనే సరిపెట్టకొనక పోలీసులు ఈ సమస్య పరిష్కారానికి మార్గాలను సైతం అన్వేషించడం ప్రారంభించిన పర్యవసానంగా ఈ 'డేర్' కార్యక్రమం 1983లో లాస్ ఏంజిలిస్‌లో మొదలైంది. ఆ సందర్భంగా పోలీస్ టాస్క్ ఫోర్స్ తయారు చేసిన పాఠ్యాంశాలను ఇప్పుడు నగరంలోని ప్రతి ప్రాథమిక పాఠశాల, జూనియర్ హైస్కూలు వినియోగిస్తున్నాయి. వచ్చే ఏడాది నుంచి హైస్కూలు స్థాయి విద్యార్థులకు సైతం ఇదే మాదిరి బోధనను జరిపేందుకై మరో ప్రత్యేక పాఠ్యప్రణాళికను కూడా ఇప్పుడు రూపొందిస్తున్నారు.

లాస్ ఏంజిలిస్‌లోని "డేర్ అమెరికా" కార్యక్రమానికి ఇప్పుడు సార్జంట్ సిల్లాలో బోస్ అనే పోలీస్ అధికారి పర్యవేక్షకునిగా ఉన్నారు. ఇప్పుడు 'డేర్ అమెరికా' కార్యక్రమానికి-లాస్ ఏంజిలిస్ 'ప్రధాన పర్యవేక్షక' హోదాలో వుంది. ఈ కార్యక్రమానికై అమెరికాలోని 45 రాష్ట్రాలలో 1,140 మంది సిబ్బందికి కూడా శిక్షణ యిచ్చారు. మెక్సికో, అమెరికా లాంటి కొన్ని దేశాలు కూడా 'డేర్' కార్యక్రమంవల్ల ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి.

భారత్‌లో పార్టీయేతర ప్రతిపక్షాలదే పైచేయి

పార్టీ వ్యవస్థలో తీవ్రమైన మార్పులు ఏర్పడుతున్న తరుణంలో, ఇండియాలో న్యాయమూర్తులు, ముఖ్యంగా సుప్రీంకోర్టు న్యాయాధీశులు, పత్రికారంగం, పార్టీయేతర సంస్థలు ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్నాయని ప్రముఖ బ్రిటిష్ రాజ్యాంగ నిపుణుడు డాక్టర్ రజ్జు.వాన్. మోరిస్ జోన్స్ పేర్కొన్నారు. ఈ మూడు భిన్న శాఖలు ప్రతిపక్ష పార్టీ కాకపోయినప్పటికీ ప్రతిపక్షంవలే వ్యవహరించుచున్నాయని ఆయన అన్నారు. అసంతృప్తంగా ఉన్న కోరికలను, ప్రభుత్వం దుర్వినియోగ చర్యల పట్ల దృష్టి మళ్లించడంలో వీటి బాధ్యత పెరుగుతోందని ఆయన చెప్పారు.

ఇటీవల ఆయన రాసిన 'కన్‌స్టిట్యూషన్ ఇన్ డెమోక్రటిక్ పాలిటిక్స్' పుస్తకంలో 'ది పాలిటిక్స్ ఆఫ్ ది ఇండియన్ కన్‌స్టిట్యూషన్' పేరిట డాక్టర్ జోన్స్ భారత రాజకీయాల గురించి చర్చించారు. భారత రాజ్యాంగ పరిరక్షకులైన ఈ మూడు రంగాలు పదేళ్ల నాటి అత్యవసర పరిస్థితి భయాలను పోగొట్టడంలో చాలావరకు కృతకృత్యులయ్యాయని ఆయన అన్నారు. దీనిని ఖచ్చితంగా పేర్కొంటూ డాక్టర్ జోన్స్ పార్టీ రహిత సంస్థలు, అంతమవుతున్న పార్టీల పాత్ర తీసుకుంటున్నాయన్నారు. అత్యవసర పరిస్థితిలో పత్రికారంగం విమర్శనాత్మకంగా, పరిశోధనాత్మక రంగంగా బాధ్యత వహించి, సాహసంగా వ్యవహరించిందని ఆయన ప్రశంసించారు. అలాగే పత్రికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు సుప్రీంకోర్టు అడ్డుకున్నదని డాక్టర్ జోన్స్ పేర్కొన్నారు. దీనికి సకర్ వార్తా పత్రికలు (1961), బెన్నెట్ కోల్‌మన్ (1972), ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (1986) ఉదంతాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇంతేగాక సుప్రీంకోర్టు తనంతట తానునా కొన్ని ప్రజా సంబంధమైన వ్యవహారాల్లో బాధ్యతగా వ్యవహరించిందని అన్నారు. జైదీల్ పాక్కుల పట్ల, జైళ్ల పనితీరుపట్ల అది శ్రద్ధ చూపడం ప్రారంభించిందని, తన నిర్ణయాల అమలుకు జిల్లా స్థాయి కోర్టులను కోరడం జరిగిందని డాక్టర్ జోన్స్ పేర్కొన్నారు.

ఎక్కడ రాజ్యాంగ రక్షణ అవసరమో అక్కడ రక్షణ కల్పించడం ఇంకా చేయవలసి ఉందని డాక్టర్ జోన్స్ అన్నారు. అలాగే పౌర సంస్థకు రాజకీయ విధానం జవాబుదారీ అయ్యేటట్లు చూడవలసి ఉందని ఆయన అన్నారు.

కజక్‌స్తాన్ యువజన కల్లోలం

మాస్కో జూన్ 21 : కజక్‌స్తాన్‌లో, అల్లర్లకు దిగిన యువకులు బాంబులూ, ఇనుపకడ్డీలు పట్టుకొని, ఒక పోలీస్ స్టేషన్‌ను స్వాధీనం చేసుకొనే ప్రయత్నం చేశారు. ప్రజలపై దాడి చేశారు అని టాస్ సోమవారం తెలియజేసింది.

ఇటీవల అల్లర్లు చెలరేగిన సోవియెట్ సెంట్రల్ ఏషియన్ రిపబ్లిక్‌లలో, కజక్‌స్తాన్ రిపబ్లిక్ రెండవది. శుక్రవారం రాత్రి ప్రారంభం అయిన ఈ దాడులలో పలువురు మరణించారు. వారి సంఖ్య ఇతమిత్థంగా తెలియలేదు.

మాస్కోకు ఆగ్నేయ దిశలో 1700కి.మీ. దూరాన పశ్చిమ కజక్‌స్తాన్‌లోని, నోవీయూజెన్ పట్టణంలో యీ అల్లర్లు రెండు ప్రత్యర్థి ముఠాల మధ్య పోరాటంగా ప్రారంభమయినై. అల్లర్లు సాగించిన ఆ యువకులు, కిటికీలు పగలగొట్టారు. తలుపులు విరగగొట్టారు, కార్లు తగులబెట్టారు. అని, యువజన పత్రిక 'కామ్ సోమాల్‌స్కయా' పేర్కొన్నది.

ప్రశాంతి పునరుద్ధరణకు పోలీస్‌వారు ప్రయత్నం చేసినా, అల్లర్లు కొనసాగాయని టాస్ వార్త సూచించింది.

"అల్లరి శక్తులు గ్రూపులుగా ఏర్పడి కర్రలూ, ఇనుపరాడ్‌లు, రాళ్లూ ఆయుధాలను పట్టుకొని, ఇండ్లలో స్టోర్‌లలో, పరిపాలనా నిర్వహణ భవనాలలో, వర్గ హత్యాకాండ సాగిస్తున్నారు. రోడ్లపై వెళ్ళే వారిపై గృహ వసతి కాలనీలలో వీధులలో వెడుతున్న వారిపై దాడులు సాగిస్తున్నారు" అని టాస్ వివరించింది.

ఈ మురాలో కాల్పులు జరిపేందుకు తుపాకులు, మొదలైన ఆయుధాలు, పెట్రోలు బాంబ్‌లు కూడా వాడుతున్నారనీ, పోలీస్ స్టేషన్ స్వాధీనం చేసుకొనేందుకు యత్నించారనీ, నీటి సరఫరా ఏర్పాట్లకు విఘాతం కల్గించ జూచారనీ తెలియజేసింది.

పలువురు మృతి చెందారని తెల్పింది. కాని సంఖ్య తెలుపలేదు. అయితే ఈ నోవీయూజెన్ పట్టణ అల్లర్లకు కారణం జాతుల మధ్య వైరాలని అనేదుకు సూచనలు ఏమీవ్యక్తం కాలేదు.

ఆర్థిక కారణాలు, 'సాంఘిక ఉద్రిక్తత,' యీ అల్లర్లకు మూల కారణం అని, "కామ్ సోమాల్‌స్కయా ప్రావ్దా" తెలియజేసింది.

రేషనింగ్ పోవాలని ఆ యువకులు కోరుతున్నారు. కొరత వలన మాంసం, వెన్న, పంచదారపై రేషనింగ్, సోవియట్ యూనియన్‌లో చాలా చోట్ల విధించారు. గోర్బచేవ్ ఆర్థిక సంస్కరణల క్రింద ఏర్పాటైన కో ఆపరేటివ్‌లను మూసివేయాలని యువకులు కోరుతున్నారు.

తమ ప్రాంతంలోకి రప్పించబడిన కార్మికులు, స్థానిక కార్మికుల కంటే ఎక్కువ డబ్బు చేసుకుంటున్నారని కూడ, యీ ముఠాలో కలత చెందినట్లు తెలుస్తోంది.

దోషులకు దండన తప్పదు

బీజింగ్, జూన్ 21 : ఏప్రిల్ మధ్య కాలం నాటి నుండి చైనా కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వం, సైన్యం ప్రదర్శించినటువంటి సంయమనం, సహనం ప్రపంచంలోని మరే దేశంలోను చూడలేమని ప్రధానమంత్రి లీపెంగ్ చెప్పుకొన్నారు.

ప్రతిఘాత విప్లవ తిరుగుబాటు అణచివేత సందర్భంగా చనిపోయిన ముగ్గురికి నివాళులర్పించేందుకుగాను ఏర్పాటుచేసిన సంతాప సభలో లీపెంగ్ ప్రసంగించారు. కొన్ని దేశాలు చైనాలో జరిగిన ఘటనలకు సంబంధించి పుకార్లను వ్యాపింప చేస్తున్నాయని లీపెంగ్ ఆరోపించారు.

ఆఖరి క్షణంలో ఆత్మరక్షణ నిమిత్తం సైనిక దళాలు వ్యవహరించవలసి వచ్చిందని, ఆ విధంగా చేయనట్లయితే మరింతగా మరణాలు సంభవించి ఉండేవని ఆయన అన్నారు.

తిరుగుబాటును అణచివేశామని, తిరిగి పరిస్థితులలో సుస్థిరత ఏర్పడుతున్నదని లీ చెప్పారు. అయితే ఇంకా దొమ్మీదార్లు అనేకమందిని నిర్బంధించవలసి వున్నదని, శిక్షించకుండా వదిలివేసే ప్రసక్తే లేదని అన్నారు.

తొలుత అల్లర్లుగాను, ఆ తర్వాత తిరుగుబాటుగాను మార్పు చెందిన విద్యార్థి ఉద్యమంలో కొందరు కొట్టుకుపోయారని అన్నారు. లూటీలు, దొంగతనాలు లేక ఇతరత్రా అరాచక చర్యలకు పాల్పడిన విద్యార్థిని గాని, ఇతర వ్యక్తిని గాని దయాదాక్షిణ్యాలు చూపి వదిలివేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

తియానన్‌మెన్ స్క్వేర్ ఘటనల సందర్భంగా పారిపోయిన విదేశీ వాణిజ్య వేత్తలు తిరిగి రావాలని చైనా ఆహ్వానిస్తున్నట్లు వాషింగ్టన్ పోస్ట్ పత్రిక తెలిపింది.

రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఆఫ్రికాదేశాల పర్యటానంతరం ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెబుతున్న ఉపరాష్ట్రపతి శ్రీ శంకర్ దయాళ్‌శర్మ, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ దంపతులు.

విశ్వదర్శనం

ఉమ్మడిపథకాల కోసం 'డేటాబేస్'

అమెరికాలో ఒక 'నాన్ రెసిడెంట్ ఇండియన్' స్థాపించిన ఒక కన్సల్టెన్సీ సంస్థ భారత-అమెరికన్ వాణిజ్యాభివృద్ధి ఒక 'డేటా బేస్'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. కేరళ నుంచి అమెరికా వెళ్లిన శ్రీమతి చిన్నమ్మ సి.మాథ్యూ అనే వాణిజ్యవేత్త. ఎపామోలోని ఫిండ్లే కాలేజీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీ శిబ్ కె.గుప్తతో కలసి ఈ మధ్య పారిశ్రామిక రంగంపై సర్వే కోసం ఇండియాను సందర్శించారు. ద్వైపాక్షిక వాణిజ్యం పెంపుదలకై భారత ఇంజనీరింగ్ పరిశ్రమ సమాఖ్యత కలసి వీరు కృషి జరుపుతున్నారు.

"మూడ్‌మేకర్ సర్వే ప్రాజెక్టు" అనే పేరి పథకం క్రింద 'కన్సల్టెన్సీ' సంస్థ వివిధ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లని ఇండియాలోని రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల సీనియర్ అధికారులను ఇంటర్వ్యూ చేస్తుంది. ఈ ఇంటర్వ్యూల ఫలితాలలోను, దాటితో పాటు 1,500 కంపెనీలకు పంపిన 'ప్రశ్నావళుల' నుంచి లభించే వివరాలతోను ఈ కన్సల్టెన్సీ సంస్థ ఇండియాపైనే ఇండియాలగల పారిశ్రామిక సామర్థ్యం పైన ఒక 'సమాచార వ్యవస్థ' (డేటాబేస్) ను ఏర్పాటు చేస్తుంది.

ఇండియాలోని సంస్థలతో ఉమ్మడి పథకాలు నిర్వహించదలచే అమెరికన్ కంపెనీలకు ఈ 'డేటాబేస్' ఎంతో ఉపయుక్తంగా వుంటుందని భావిస్తున్నారు. తమ పథకం రెండవ ఘట్టంలో అమెరికన్ కంపెనీల సమాచారాన్ని ఇదే మాదిరిగా సేకరించనున్నట్లు మాథ్యూ తెలిపారు.

ఇది ఇలా ఉండగా భారత-అమెరికన్ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని సుమారు 100 కోట్ల డాలర్ల స్థాయికి పెంపొందించేందుకై ఒక పద్ధతి ప్రకారం అమలు జరిగే కాలపరిమితిగల ప్రణాళికను రూపొందించాలని భారత-అమెరికన్ సంయుక్త వాణిజ్యమండలికి చెందిన 'టాస్క్‌ఫోర్స్' కోరింది. ఇటీవల న్యూఢిల్లీలో కొన్ని సమావేశాలు జరిపిన అనంతరం ఈ మండలి ఒక నివేదికను సమర్పిస్తూ....అవరోధాలను అధిగమించడానికి ఉభయపక్షాల నుంచి గట్టి అంకితభావం అవసరమని పేర్కొన్నది. ద్వైపాక్షిక వాణిజ్యంలో పెంపుదలకు విస్తృతంగా అవకాశం వున్నదని సంయుక్త మండలి అభిప్రాయపడింది.

చర్చలలో పాల్గొన్న అమెరికన్ ప్రతినిధి వర్గానికి ఇల్లినాయ్ మాజీ సెనెటర్ శ్రీ చార్లెస్ పెర్సీ నాయకత్వం వహించగా భారతీయ బృందానికి భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య మాజీ అధ్యక్షుడు శ్రీ ఎం.వి. అరుణాచలం నాయకుడునా వున్నారు.

ఇండియాలో అమెరికా పెట్టుబడులు పెట్రోకెమికల్స్, ప్లాస్టిక్స్, ఎరువులు, అల్యూమినియం, ఎలెక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్స్, బయోటెక్నాలజీ రంగాలలో పెరగవచ్చునని శ్రీ అరుణాచలం ఈ సందర్భంగా అన్నారు.

అరుదైన శారీరక లోపానికి స్పేస్‌సూట్

పుట్టుకతోనే సంక్రమించిన ఒక శారీరక లోపం గల నాలుగు సంవత్సరాల భారతీయ బాలునికి అమెరికాలోని ఒక సంస్థ సహాయంతో నూతన జీవితం లభించినట్లయింది.

జలంధర్‌కి చెందిన తరుణ్‌ప్రీత్ అరోరా అనే చిన్నారి బాలుడు పుట్టుకతోనే తన శరీరంలో స్వేద గ్రంథులు లేకుండా జన్మించాడు. 'హెపోడ్రాటిక్ ఎక్టోడెర్మల్ డిస్‌ప్లాసియా' (హెడ్ ఇ డి) అనే ఈ అరుదైన శారీరక లోపం వల్ల తరుణ్ ప్రీత్‌కి.....మానవ దేహాన్ని చల్లబరిచేందుకు స్వేద గ్రంథుల రూపంలో సంక్రమించే సహజ సిద్ధమైన 'శీతలీకరణ వ్యవస్థ' లేకుండా పోయింది. కాగా, తరుణ్ దేహం లోని ఈ లోపాన్ని సవరించేందుకై అమెరికన్ సంస్థ ఇటీవల అతడికి ఒక 'స్పేస్ సూట్'ని సమకూర్చింది. అంతరిక్ష యాత్రికులు తమ శరీరాన్ని చల్లగా వుంచుకునేందుకై ఇట్టి 'స్పేస్ సూట్'లనే వాడుతుంటారు.

'హెడ్.ఇ.డి. ఫౌండేషన్' సభ్యుడు, అమెరికా వ్యోమ, వైమానిక సంస్థ (నాసా) 'పబ్లిక్ అఫయిర్స్' అధికారి అయిన శ్రీ కీత్ హెన్రీ ఇటీవల న్యూఢిల్లీలో తరుణ్‌ప్రీత్‌కి ఈ 'సూట్'ని అందజేశారు. ఈ సూట్ ఒక హెల్మెట్‌ని, తరుణ్ ప్రీత్ దుస్తుల క్రింద ధరించగల ఒక 'వెస్ట్'ని కలిగివుంటుంది. ఇందులో.....బ్యాటరీతో పనిచేసే ఒక చిన్న'రిఫ్రిజిరేటర్' నుంచి చల్లబడిన 'యాంటీ ఫ్రీజ్ సొల్యూషన్' చిన్న చిన్న ట్యూబుల ద్వారా 'వెస్ట్' కి హెల్మెట్‌కి చేరుతుంటుంది. వ్యక్తి శరీరంలో చేరుకునే ఉష్ణోగ్రతలో 40 నుంచి 60 శాతాన్ని తొలగించడానికి, అదే సమయంలో హృదయ స్పందనను కూడా తగ్గించడానికి వీలుగా ఈ 'శీతలీకరణ వ్యవస్థ'ను రూపొందించారు.

'జీతిస్సకు లొంగని లోపం' నుంచి తమ కుమారునికి ఈ 'వ్యవస్థ' ఎంతగానో ఉపశమనాన్ని కలుగజేస్తుందని తరుణ్‌ప్రీత్ తల్లిదండ్రులు పేర్కొన్నారు. చేసవి కాలంలో అతడు తన శరీరాన్ని చల్లబరుచుకునేందుకై లెఖ్ఖలేనన్నిసార్లు స్నానం చేయవలసి వచ్చేదని, చేసవికాలం తరుణ్‌కి పీడకలలా ఉండేదని, అయితే ఇప్పుడు లభించిన'స్పేస్‌సూట్' వల్ల అతడు సాధారణ జీవితం గడపగలడని తాము విశ్వసిస్తున్నామని వారు చెప్పారు.

ఈ 'కూలింగ్ సూట్'ని కనిపెట్టక పూర్వం'హెడ్.ఇ.డి.'తో బాధపడే వారికి రెండే రెండు ప్రత్యామ్నాయాలుండేవి. అవి: శీతల వాతావరణంలో జీవించడం, లేదా ఎంబర్ కండిషన్ గదుల్లో కాలం గడపడం.

ఈ శారీరక లోపంతో జన్మించిన వారిని ఆదుకునేందుకై ఏర్పడిన 'హెడ్.ఇ.డి.ఫౌండేషన్' వర్జీనియాలోని హాంప్టన్‌లో నెలకొని ఉంది. లాభాపేక్షరహితమైన ఈ ప్రయివేట్ సంస్థను సారా మూడీ అనే మహిళ గత ఏడాదిలో స్థాపించారు. ఆమె తొలుత తన బంధువు కోసం ఒక శీతలీకరణ వ్యవస్థను సేకరించేందుకై'నాసా'తోను, కాలిఫోర్నియాలోని 'స్పేస్ సూట్' ఉత్పత్తిదార్లతోను కలసి పనిచేశారు. ఆ తర్వాత ఆమె....ఇట్టి శారీరక లోపంగల ఇతర బాలలకు సైతం తోడ్పడే ఉద్దేశ్యంతో'హెడ్.ఇ.డి. ఫౌండేషన్'ని స్థాపించారు.

తెగుళ్లుసోకి దిగతీసిపోతున్న తమలపాకు తోటలు

అన్ని శుభకార్యాలకూ తమలపాకు ఎంత ముఖ్యమో తెలిసిందే. అటువంటి తమలపాకు పండించే రైతు ఎటువంటి కష్టనష్టములకు గురి అవుతున్నాడో పట్టించుకొనే నాథుడు లేడు.

పొన్నూరు మండలంలోని చింతలపూడి, మాచవరం, ములుకుదురు, కనుకర్రు, నిడుబ్రోలు, ఆలూరు, దండమూడి, కట్టెంపూడి, తాళ్లపాలెం, ఆరెమండ, మామిళ్లపల్లి మొదలగు గ్రామాలలో తమలపాకు పంట విపరీతంగా పండిస్తారు. 1977 సం. ముందు దాదాపు 2,500 ఎకరాల విస్తీర్ణములో ఈ పంట పండించేవారు. రైతు ఒక ఎకరానికి దాదాపు 20 నుండి 25 వేల వరకు ఖర్చుపెడతాడు. ఈ తోట 3 సం. కాలం ఉంటుంది.

1977 సం. తుపానుకు తోటలు పూర్తిగా ధ్వంసమై రైతులు విపరీతమైన నష్టములకు గురి అయినారు. ఆ తరువాత తోటలకు తెగుళ్లు సోకి తీగె మాడిపోవుట వలన ఈ తోటలపై ఆధారపడి జీవించు 7 నుండి 10 వేల వరకు కూలీలు ఇక్కడనుండి ఇతర ప్రాంతాలకు వలసపోయినారు. ఒక ఎకరము తోట పని చేయుటకు 40 మంది వరకు కూలీల అవసరం ఉంటుంది.

దాదాపు 50 నుండి 75 వరకు తమలపాకులు ఎగుమతి చేయు చిన్న, పెద్ద వ్యాపార సంస్థలు ఉండేవి. దాదాపు ప్రతిరోజు 5 లారీల సరుకు ఇతర (మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్నాటక) రాష్ట్రములకు సరుకు లారీల ద్వారా ఎగుమతి చేస్తారు. లారీకి 900 బుట్టలు వేస్తారు. ఒక బుట్టకు 3000 ఆకులు ఉంటాయి. ఆకులలో కల్లి, పావడ అని రెండు రకాలు ఉంటాయి. బుట్టరేటు సగటున 40 రూ. ఉంటుంది. తమలపాకు ధర నిలకడగా ఉండదు. సీజనులబట్టి రేటు మారుతుంది.

తోట 8 అడుగులు ఎత్తు పెరుగుతుంది. ప్రతి సం. తోటను ఎత్తు దించి తీగెను మట్టి మట్టిలో పూడ్చి గడను ఎత్తువరకు ఉంచుతారు. ఈ విధముగా రెండవ సంవత్సరము కూడా చేస్తారు. ఆ తరువాత 3 సం. అనంతరం తోటను తీసివేస్తారు. మొదటగా అవిసి విత్తనాలు 3, 4 అడుగులు చెడల్పుతో సాళ్లుగా పోస్తారు. అవి 3, 4 అడుగులు పెరిగిన తరువాత తమలపాకు తీగ ఒక అడుగు ముక్కలను అడుక్కు ఆరు చొప్పున ఎకరానికి 25 వేల మొక్కలు వరకు నాటుతారు.

మొక్కనాటిన తరువాత 3 నెలలకు ఆరు కోతకు వస్తుంది. అప్పటినుండి నెలకు ఒకసారి ఆకు కోస్తారు. తోటకు మొదటిసారి 2 లారీల గొర్రె ఎరువు గాని, 50 బండ్ల చేనెల ఎరువు గాని వేస్తారు. 20 బస్తాల నానుగుండి లేదా ఆముదపుపిండి, వేపపిండితో కలిపివేస్తారు. ప్రతినెలా ఎకరానికి 2 బస్తాలు కాంప్లెక్స్ ఎరువులు వాడతారు. ప్రతినెల పెరిగిన తీగను అవిసెపుట్టకు జమ్ముతో కడతారు. అవిసి పరిగిపోయిన దగ్గర ఎరువునడ ఎకరానికి 4 వేల దాకా వాడతారు. గడ చేయుటవలన పంట తోటలు గాలికి పడిపోకుండా ఉంటాయి. కొబ్బరితాడుతో అవిసె పైభాగాన సాళ్లను వరుసగా లాగుతారు. ఆకు పంట 30 రోజులకు ఒకసారి కోతకు వస్తుంది. అప్పుడు కోస్తారు.

పైపనులన్నీ తోటవేసిన నాలుగు నెలలకు పూర్తిచేయాలి. ఇంత పెట్టుబడి క్రమ పెట్టుబడిగా పెట్టిన తరువాత తోటకు తెగుళ్లు సోకి చనిపోవుట వలన దీనిమీద ఆధారపడి జీవించువారు విపరీతంగా నష్టపోతారు. సామాన్యముగా ఈ తమలపాకు తోటలు జూన్ నెలలో అవిసిపోతే ఎండ్లలో తమలపాకు తీగ నాటుతారు. డిసెంబరునాటికి రైతు తోటమీద దాదాపు 20 వేల రూపాయలు ఖర్చుపెట్టి పనులన్నియు పూర్తిచేస్తాడు. దాదాపు ఇరికాక ఎకరానికి కౌలు 5 వేల నుండి 10 వేల దాకా ఉంటుంది. అదికూడా సగము కౌలు ముందు కట్టాలి. అన్ని చేసి పెట్టవలసిన పెట్టుబడి అంతా పెట్టిన తరువాత జనవరినెలలో తెగుళ్లు సోకుటవలన రైతు తీవ్ర నష్టానికి గురి అవుతున్నాడు.

ఈ తెగుళ్లు నివారణకు సరియైన పరిశోధనా కేంద్రం లేక రైతులు దిక్కుతోచని పరిస్థితిలో తోటల పెంపకం మానివేయుటము వలన పై గ్రామాలలో మొత్తం మీద ఇప్పుడు 200 ఎకరాల తోటలు మాత్రమే ఉన్నవి. అవికూడా కొంతమేరకు తెగుళ్లు సోకి ఉన్నవి.

1981 ప్రాంతంలో పొన్నూరు మండలంలో చింతలపూడి గ్రామంలో తమలపాకుల తెగుళ్ల నివారణ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటుచేసినారు. వారు ఒక ఎకరములో తోట వేసినారు. పాపం వారు గానే వారు ఆ పరిశోధన కేంద్రంలో తోట పెంపకం గూర్చి రైతులకు సలహాలు ఇచ్చినారు. వారు చెప్పిన విధముగా తోటలకు గుళికలు వాడుట వలన తెగులు నివారణకు బదులు తోటలు ఎక్కువగా చనిపోవటము జరిగినది. ఈ పరిశోధన కేంద్రం వారు చేసిన తోట రైతుల తోటలకన్న ముందు చనిపోవుట వలన వారిపై రైతులకు నమ్మకము పోయినది. తగిన విధముగా శాస్త్రీయ పరిశోధనలు జరిపి తమలపాకు తెగుళ్లు నివారణోపాయము ఆలోచించి రైతులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

తమలపాకులు ఎగుమతి చేయుటకుపయోగించే వెదురుబుట్టలు అల్లే కుటుంబాలు దాదాపు 100 వరకు ములుకుదురు నుండి పొన్నూరు వరకు రోడ్డు ప్రక్కన ఇళ్లు వేసుకొని నివసిస్తు ఉన్నారు. వీరికి తగినంత పని లేక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది.

ఆకుల బుట్టలు రిక్షాల ద్వారా రైలు స్టేషన్‌కు తీసుకొని వెళ్లే రిక్షా కార్మికుల పని అలాగే ఉంది. రైళ్లలో మద్రాసు, ఢిల్లీ ఇతర ప్రాంతాలకు కూడా కొన్ని బుట్టలు పంపుతారు. ఇన్ని రకాల ప్రజలు తమలపాకులపై జీవిస్తున్నారు.

ఈ వందలాది కుటుంబాలు వీధిన పడి పస్తులుండే స్థితి ఏర్పడింది. కావున ప్రభుత్వం తక్షణ

ఒకరిలేమి మొనరించిన పుణ్యవర యత్నము తన నగుబాటుకొరకు దా
నొరులకు పని సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెక్కెన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938–1972

కర్షకపరిషత్

కర్షకపరిషత్ ఎన్నికలు వాయిదా పడడంతో గ్రామాలలో ఎన్నికల రణరంగానికి గీచిన యుద్ధరేఖలు చెరిగిపోయాయి. పంచాయతీ ఎన్నికలంతటి స్థాయిలో జరగవలసిన కోలాహలం ఆరంభంలోనే నడ్డుమణిగిపోయింది. జూలై నెల మొదటివారంలో జరగవలసిన ఈ ఎన్నికల ఫలితాల వెల్లడిపై హైకోర్టు ఇచ్చిన 'స్టే' ఉత్తర్వులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేసింది. ఫలితాలు ప్రకటించడానికి వీలు లేని ఎన్నికల వల్ల ఫలితం శూన్యమన్నది బయటకు కనిపిస్తున్న కారణం అయినప్పటికీ, కర్షకపరిషత్ వ్యవస్థ పట్ల తల ఎత్తిన అనేక ప్రశ్నలకు ప్రభుత్వమే సమాధానపడలేని పరిస్థితి తల ఎత్తి ఈ ఎన్నికలను వాయిదా వేసుకొన్నదనుకోవలసి ఉంది. కర్షకపరిషత్ ఎన్నికలను వాయిదా వేయడం పట్ల రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాలు హర్షం వ్యక్తం చేయడం గమనించదగిన అంశం.

వ్యవసాయం మీద ఆధారపడి జీవించే జనాభా అత్యధికంగా ఉన్న రాష్ట్రం మనది. అయితే పరిశ్రమలు పెట్టే వారితో పరిశ్రమలలో పని చేసే వారితో పోలిస్తే వ్యవసాయాధార జీవుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయి. ముఖ్యంగా కష్టించి పండించే రైతు పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి అన్నట్టుగా ఉంది మన రైతు పరిస్థితి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు రైతు దుస్థితి పట్ల తన గుండె తరుక్కుపోతున్నదన్నట్టుగా ఆవేదన వ్యక్తం చేసి రైతుల సంక్షేమం కోసమని కర్షకపరిషత్తును నెలకొల్పుతున్నామని రైతులు ఏ సీజనులో ఏ పంట ఎంత విస్తీర్ణంలో వేసుకోవాలి, మార్కెట్లో ఏ ధరకు అమ్ముకోవాలి ఇత్యాది కీలకమైన నిర్ణయాలు తమకు తామే తీసుకొని వ్యవహారాలను తామే చక్కదిద్దుకోవడానికి అవకాశమిచ్చే రైతుజన సామ్రాజ్యాన్ని స్థాపిస్తున్నామని ఘనంగా ప్రకటించుకొన్నారు. ఆ విధంగా ఒక వినూత్న, విప్లవాత్మక వ్యవస్థగా ఆయన ఈ కర్షకపరిషత్తులను అభివర్ణించారు. రాష్ట్రస్థాయి కర్షక పరిషత్తుకు తన అల్లుడు శ్రీ చంద్రబాబు నాయుడుని అధినేతగా చేసి కొంత కాలం చక్రం తిప్పించారు. శ్రీ చంద్రబాబునాయుడు రాష్ట్ర కర్షకపరిషత్ అధిపత్యాన్ని వహించడం కూడా కోర్టులలో సవాలుకు గురి అయింది. ఆయన దానికి అధినేతగా ఉండతగరని కోర్టులు ఒకటికి రెండుసార్లు తీర్పు ఇచ్చాయి. ఇప్పుడు కర్షకపరిషత్ ఎన్నికలకు ముందు పరిషత్ సభ్యత్వ నిబంధనలకు సంబంధించి హైకోర్టులో రిట్ దాఖలు అయింది. కర్షకపరిషత్‌లో సభ్యత్వం పొందడానికి కనీస అర్హతగా అర ఎకరం మాగాణి లేదా ఎకరం మెట్ట కలిగి ఉండాలన్న నిబంధనను సవాలు చేస్తూ ఈ రిట్ దాఖలు అయింది.

కర్షక పరిషత్‌ల ఎన్నికలకు ఏర్పాట్లు ముప్పావు వంతు పూర్తి అయాయి. ఎనభై శాతం వోటర్ల నమోదు జరిగిపోయిందని ప్రభుత్వం ప్రకటించింది. నామినేషన్ల ఘట్టం కూడా పూర్తి అయింది. చివరి నిముషంలో హైకోర్టు 'స్టే' ఉత్తర్వులు రావడం ఎన్నికలు వాయిదా పడడం జరిగింది. అహోరాత్రాలూ శ్రమించి ఎన్నికల కోసం ఇన్ని ఏర్పాట్లు, ఇంత హంగామా జరిగిన తర్వాత కూడా ఎన్నికలు వాయిదా పడ్డాయంటే సంతోషించవలసిందే అనిపిస్తున్నదిగాని బాధ కలగడం లేదు. ఎందుకంటే ప్రస్తుత కర్షక పరిషత్ వ్యవస్థ రైతు జన సంక్షేమం అనే ఆక్ష్య పరిపూర్తికి పెద్దగా తోడ్పడేదిగా లేకపోవడమే ఇందుకు కారణం. రైతు ఉత్పత్తి చేసే పంటపై వాణిజ్య వ్యాపార వర్గాల దోపిడీని అంతం చేసే శక్తి సామర్థ్యాలు లేని అనాకారి వ్యవస్థగా కర్షక పరిషత్తులు రూపు దిద్దుకొన్నాయి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు ఇంత వరకూ పని చేస్తూ ఉన్న వివిధ శాఖలకు మారుగా ఏర్పడిన ఏకీకృత వ్యవస్థగానే కర్షకపరిషత్తులను భావించవలసి ఉంది కాని, రైతుల జీవితాలతో ఆటలాడుకొంటున్న మార్కెట్ శక్తులను అదుపు చేసే సమర్థవంతమైన శక్తిగా అది అవతరించలేకపోయింది.

కర్షకపరిషత్‌లలో సభ్యులుగా చేరడానికి నిర్ణయించిన పది రూపాయల ఏభై పైసల సభ్యత్వ రుసుంను రద్దు చేసుకోవలసిన పరిస్థితి తల ఎత్తిందంటే కర్షకపరిషత్‌లు రైతాంగంలో ఎటువంటి ఆసక్తిని రేకెత్తించలేకపోయాయని రుజువు కావడం లేదా! ఆపాటి రుసుం చెల్లించి కర్షకపరిషత్‌లలో చేరడానికి రైతులు ముందుకు రాకపోవడంతోనే దానిని రద్దు చేసుకోవలసి వచ్చింది. పైగా బతికి ఉన్న వారెవరో, చనిపోయినవారెవరో తెలుసుకోకుండానే విచక్షణారహితంగా గ్రుడ్డిగా సభ్యత్వాలను చేర్పించారనే విమర్శ ఒకటి వినవలసివస్తున్నది. రైతు స్థాయిని, స్థితిని నిర్ధారించే పట్టా పాస్‌బుక్‌ల పంపిణీ ఇంకా పూర్తి కానేలేదు. ఇంతటి అస్తవ్యస్త వాతావరణంలో కర్షకపరిషత్‌ల ఎన్నికలను జరిపించాలని తొలుత నిర్ణయించడం తొందరపాటు తప్ప వేరొకటి కాదు. ఆలస్యంగానైనా విజ్ఞతను ప్రదర్శించి ఎన్నికలను వాయిదా వేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసి వుంది. కర్షకపరిషత్తులకు తిరిగి ఎన్నికలు జరిపించేలోగా న్యాయస్థానాలు వెలిబుచ్చే అభిప్రాయాలను సైతం దృష్టిలో ఉంచుకొని కర్షకపరిషత్‌ల వ్యవస్థలోని లోపాలను సవరించి దానిని నిజంగానే రైతు బాంధవిగా తీర్చిదిద్దడం అవసరం.

రైతుల సంక్షేమం పేరుతో ఏర్పాటు చేసిన వ్యవస్థను తమ వారికి పదవులను, పీఠాలను కట్టబెట్టే నిధులపై ఆధిపత్యాన్ని అన్నదీయులకు అప్పగించే ఒక ఉపాయంగా దుర్వినియోగపరచడం ధర్మం కాదు.

మంచిమాట

చెక్కతో చేసిన చెంచా అహార పదార్థంలోని మాధుర్యాన్ని గ్రహించనట్లే, వివేకం లేకపోయినట్లయితే విద్యావంతుడైనా జీవిత ప్రయోజనాన్ని అర్థం చేసుకోలేడు.

-సంస్కృతసూక్తి

నల్లధనానికి ఆమ్నిస్టీన్న శరదీ పవార్

బొంబాయిలో స్థలాసమస్యంత ధర మరి దేనికీ ఉండదు. స్వస్థమైన గాలికంటే స్థలం కొరత బొంబాయిలో ఎక్కువగా ఉంటుంది. అటువంటి స్థలాల వ్యాపారంలో కొట్లకు కోట్ల రూపాయలు రాత్రికి రాత్రే చేతులు మారిపోతుంటాయి. ఇది వ్యక్తుల ప్రైవేట్ వ్యవహారంగా గడిచిపోతుంటుంది. కాని ఇప్పుడు ఈ స్థలాల వ్యాపారంలో మహారాష్ట్ర ప్రభుత్వం, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శరద్‌పవార్ కొంతవరకూ కూరుకుపోయారు.

బొంబాయి అభివృద్ధి కోసం పట్టణాభివృద్ధి సంస్థ కేటాయించిన స్థలాలను ప్రయివేట్ వ్యక్తుల వినియోగం కోసం కేటాయింపు తొలగించటం చేసిన శరద్‌పవార్ ప్రభుత్వం కనీసం 500 కోట్ల రూపాయల కుంభకోణం జరిపించిన్న కఠోర వాస్తవం తాజాగా వెల్లడై మహారాష్ట్ర ప్రభుత్వాన్ని, శరద్‌పవార్‌ను, రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) పార్టీ కుదిపివేస్తున్నది. ముఖ్యంగా ఈ వివాదంలో ఎన్నికలు జరగనున్నాయని మహారాష్ట్ర నేపథ్యంలో ఈ వ్యవహారం వెల్లడిరావడం, పత్రికలు దాన్ని ప్రముఖంగా ప్రచురించడం దానికి తలమీద్దునా తయారయింది.

బొంబాయి నగర అభివృద్ధి సంస్థ కేటాయించిన 285 స్థలాలు ఈ విధమైన అమ్మకపు కుంభకోణానికి గురయ్యాయని అంటారు. ఈ స్థలాలలో చాలా స్థలాలు, పార్కులు, తోటలు, బస్‌డిపోలు, పాఠశాలలు, హాస్పిటల్స్ నిమిత్తం శ్మశానాలు నిర్మించడానికి కేటాయించిన స్థలాలు కూడా ఉన్నాయి. ఈ స్థలాలపై ప్రభుత్వం కేటాయింపు తొలగించటం పట్ల బొంబాయి నగర కమీషనరు ఎస్. ఎస్. తివారీకర్ అభ్యంతరం చెప్పడంతో దానిపై వివాదం చెలరేగింది. బొంబాయి పర్యావరణ కార్యకర్తల బృందం (బేగ్) హైకోర్టులో ఒక రిట్ పిటిషన్ దాఖలుచేసింది. ఈ రిట్ పరిణామం, ప్రజోపయోగానికి కేటాయించిన స్థలాలను ఇతరులకు ఇవ్వరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ న్యాయమూర్తి మే 16న స్టే ఇచ్చారు. ఈ పద్ధతిని కొనసాగిస్తే పార్టీకి చాలా నష్టం కలుగుతుందని ముఖ్యమంత్రి శరద్‌పవార్ బొంబాయి ప్రాంత కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు మురళీదేవ్‌రా గతంలోనే హెచ్చరించారు. అంతూలే అవినీతి కుంభకోణంతోనే చిక్కుల్లో పడ్డ మహారాష్ట్ర కాంగ్రెస్ (ఐ) కి ఈ కుంభకోణం మరో పెద్ద అపకీర్తి తెచ్చిపెట్టేదిగా తయారయింది.

అసలు ఈ కుంభకోణంలో చేతులు మారిన డబ్బు 1000 కోట్ల రూపాయలు దాకా ఉండవచ్చునని కూడా మరో అంచనా. బొంబాయిలోను, బొంబాయి శివార్లలోను ప్రజాపయోగానికి కేటాయించిన స్థలాలలో 5 కోట్ల చదరపు అడుగుల స్థలం అన్యాక్రాంతమయిందని చెపుతున్నారు. కోర్టు స్టే లేకపోతే ఇది మరింతగా పెరిగిపోయేది.

ఈ స్థల కుంభకోణం వెనుక ప్రభుత్వంలో అత్యున్నత పదవుల్లో ఉన్నవారి హస్తం బలంగానే ఉన్నదని బొంబాయిలో ప్రతిఒక్కరికీ తెలిసిన రహస్యం. స్థల కుంభకోణం చేతులు మారే డబ్బు ఒక సీనియర్ మంత్రి జిజానాలోకి చేరిపోతున్నదనే సంగతి తెలిసిందే. "ఆ డబ్బంతా కాంగ్రెస్ (ఐ) పార్టీ నిధులకు చేరుతుంటే మేము పిర్యాదు చేసేవాళ్లం కాదు. కాని ఆ నిధులు వేరేచోటికి జారిపోతున్నాయి" అని బొంబాయిలోని కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యుడు వ్యాఖ్యానించాడు. ఈ కుంభకోణం గురించి తెలుసుకున్న ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ దీనికి సంబంధించిన అన్ని వివరాలు పంపమని రాష్ట్ర శాసన సభ్యులను కోరాడు. చంద్రశేఖర్ ప్రభు అనే వాస్తు శిల్పిని అడిగితే అన్ని విషయాలు బయటపడతాయని ఆ శాసన సభ్యుడు చెప్పారు. కాని ప్రధానమంత్రితో మాట్లాడటానికి చంద్రశేఖర్ ప్రభు సుముఖంగా లేడు. కేటాయించిన స్థలాల్లో 285 స్థలాల కుంభకోణం గురించి చంద్రశేఖర్‌కు క్షుణ్ణంగా తెలిసినా దాటిని బహిరంగంగా చెప్పడానికి ఇష్టపడ్డేడు. ఈ 285 స్థలాల అమ్మకం పట్ల పట్టణాభివృద్ధి సంస్థ కార్యదర్శి డి.కె.తైన్ చేతుల మీదుగానే జరిగింది. రాజీవ్ రాష్ట్ర ప్రభుత్వంలో చాలామంది కీలక పదవులలో వున్నారు. గత కొన్ని నెలల్లోనే తైన్‌ను బదిలీ చేయడానికి అనుసార్లు ప్రయత్నాలు జరిగితే, ముఖ్యమంత్రి శరద్‌పవార్ అడ్డుకున్నారు.

ప్రజోపయోగానికి కేటాయించిన స్థలాలను ధర ఎంత చెల్లించాలన్నది రియల్ ఎస్టేట్స్ వారినడిగితే తెలిగ్గా తెలిసిపోతుంది. గత కొద్ది నెలల్లోనే 111 స్థలాలపై ప్రభుత్వం కేటాయింపు తొలగించినట్లు విశ్వసనీయంగా వెల్లడయింది. బొంబాయి శివార్లలోని అంధేరి నుంచి బోరివిల్లి వరకూ చదరపు అడుగు ధర 150 రూపాయల నుంచి 250 రూపాయల వరకు, దక్షిణ బొంబాయికి సమీపంలో అంధేరి నుంచి బంద్రా వరకు చదరపు అడుగు ధర 750 రూ. నుంచి 1,000 రూ. వరకు పలుకుతున్నది. ఈ ధరలు కేటాయింపు తొలగించిన స్థలాలకు పలుకుతున్నాయి.

జుహు వద్ద స్విమ్మింగ్ క్లబ్, పార్క్ నిర్మాణానికి కేటాయించిన 104 హెక్టార్ల స్థలంపై కేటాయింపు ఎత్తివేసారు. క్లబ్, పార్క్ నిర్మాణానికి మరో స్థలం కేటాయించదలిచారు. అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటుకు గొరేగాలో కేటాయించిన 64 ఎకరాల స్థలంపై కేటాయింపు ఎత్తివేశారు. దక్షిణ బొంబాయిలోని గ్రాంట్ రోడ్‌లో 22 వేల చదరపు అడుగుల స్థలంలో ఎంప్లాయిమెంటు ఎక్చేంజి కార్యాలయం ఉన్నది. ఆ స్థలం కార్యాలయానికి అనువైనదికాదని ప్రభుత్వం ఐదు నెలల క్రితం హఠాత్తుగా గుర్తించింది. గుర్తించడమే తడవుగా ఆ భవనాలను, స్థలాలను కేటాయింపు నుంచి మినహాయించింది. ఆ స్థలాన్ని సుప్రసిద్ధ స్మగ్లర్ యూసఫ్ పటేల్ కొనుక్కున్నాడు.

భవనాలు కూలిపోయినపుడు గాయపడ్డవారి కోసం కేటాయించిన 34 వేల చదరపు మీటర్ల స్థలంపై కేటాయింపును ప్రభుత్వం తొలగించింది. ఇది జనసమ్మర్దమైన లాల్‌బేమా ప్రాంతంలో ఉంది. అనేక ప్రాంతాలలో చాలా స్థలాలను, పూర్తిగా కేటాయించిన 3 లక్షల 25 వేల చదరపు మీటర్లపై కేటాయింపును కూడా ప్రభుత్వం తొలగించింది. ఇలాంటివి మరో 200 కూడా ఉన్నాయి. అయితే ఈ పాపమంతా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే కాదు. దాదాపు 50 స్థలాలను మహారాష్ట్ర సంస్థ కూడా కేటాయింపుల నుంచి తొలగించింది!

స్థలాలను కేటాయింపుల నుంచి మినహాయించడం మాజీ ముఖ్యమంత్రి ఎస్. బి. పవార్ కాలం నుంచీ కొనసాగుతూనే ఉన్నది. ఆ మినహాయింపుల మహారాష్ట్ర పట్టణ ప్రాంతాలు ప్రగతిశీల పట్టణాలలోని 37 వ అంశం ఆధారంగా జరిగేది. అయితే ముఖ్యమంత్రిగా శరద్‌పవార్ పదవిలోకి వచ్చాక స్థలాలను కేటాయింపుల నుంచి ఏ కారణాలు చెప్పకుండానే మినహాయించే అధికారాన్ని స్వతంత్రం చేసుకున్నారు. ప్రభుత్వానికి చెందిన కొందరు అధికారుల కథనం ప్రకారం గత కొద్ది నెలల్లోనే మహారాష్ట్ర పట్టణ ప్రాంతాలు ప్రగతిశీల పట్టణం 45వ అంశం ప్రకారం కేటాయింపుల్లో మినహాయింపు జరిగినట్టు తెలుస్తున్నది.

ఈ స్థల కుంభకోణాలు ఇంతగా కుదుర్చుకొనడానికి రాష్ట్రంలోని అనుమతి పద్ధతి కారణం కావచ్చునని కొందరి అభిప్రాయం. శరద్‌పవార్ వ్యతిరేకులైన కొందరు కాంగ్రెస్(ఐ) నాయకులు ఈ దిశగా చెబుతూ ఉన్నారంటున్నారు. అయితే, శివసేనకు చెందిన బొంబాయి మేయర్ భగన్ భోజపాల్ దీనికి రాజకీయ రంగు పులుముతున్నాడనే విమర్శ కూడా ఉన్నది. వచ్చే ఎన్నికలకు ఈ స్థల కుంభకోణాల ద్వారా కాంగ్రెస్ (ఐ) నిధులు సేకరిస్తున్నదని ఆయన ఆరోపిస్తున్నాడు. ఈ కుంభకోణంపై పలువురు కాంగ్రెస్ (ఐ) శాసనసభ్యులు రాజీవ్ గాంధీకి పిర్యాదు చేసారు. "క్యాబినెట్ అనుమతి లేకుండా తాను ఒక్క అంగుళం స్థలాన్ని కూడా కేటాయింపుల నుంచి మినహాయించలేద"ని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ ఒక పత్రికా ప్రతినిధితో అన్నారు. కోర్టులో వున్నందువల్ల ఆ వ్యవహారంపై వ్యాఖ్యానించడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శరద్ పవార్ నిరాకరించారు.

మహారాష్ట్ర కాంగ్రెస్ (ఐ) పార్టీలోని అసమ్మతివర్గాలవల్ల నైతేనేమి, మరో విధానంగానైతేనేమి వెల్లడైన దానిని బట్టి అక్కడ స్థలాల విషయంలో ఏదో మతలబు జరిగిందన్నది స్పష్టమవుతున్నది. అయితే ఈ విషయంలో ప్రతిపక్షాలు నోరు మెదపకుండా కూర్చోవడమే పలువురిని ఆశ్చర్యపరుస్తున్నది. బహుశా వారికి ఈ కుంభకోణంలో పాత్ర ఉందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. గోరెగావ్ దగ్గర కేటాయింపు మినహాయింపబడిన 65 ఎకరాల స్థలం ప్రతిపక్షనాయకుడు మృణాల్‌గోరే అధీనంలో ఉన్నట్లు పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ రికార్డులో ఉండడం ఈ అనుమానాలకు మరింత తావిస్తున్నది.

(ఆంధ్రపత్రిక వ్యాసవేదిక)

మహారాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి ఏదో ఒక కుంభకోణంలో చిక్కుకొని వార్తలకెక్కే సాంప్రదాయాన్ని అబ్దుల్ రహమాన్ అంతులే నుంచి ఆగిపోకుండా కొనసాగిస్తున్నారు. అదే వరుసలో ప్రస్తుత మహారాష్ట్ర ముఖ్యమంత్రి శరద్‌పవార్ పట్టణ భూముల కుంభకోణంలో ఇరుక్కున్నారు. ఆ కుంభకోణం పూర్వాపరాలను వివరిస్తున్నారు.

-వాసిరెడ్డి వేణుగోపాల్.

చైనాలో విద్యార్థి ఉద్యమం-పట్టు తప్పిన పరిణామం

నేడు చైనాలో జరుగుతున్న విద్యార్థి ఉద్యమం ఆ దేశంలోనేగాక ప్రపంచంలో బహుళ ప్రాచుర్యాన్ని పొందింది ప్రతిరోజూ పత్రికల్లో పతాక శీర్షికల్లో ఈ వార్త ప్రచురింపబడింది చైనాలో ప్రజాస్వామ్యవాదిగా పేరొందిన హూయాపో-చాంగ్ మరణంతో ప్రారంభమైన ఈ ఉద్యమం చైనా ప్రభుత్వాన్ని ఒక కుదుపు కుదిపేస్థాయికి చేరుకుంది 1949లో చైనా విముక్తి తరువాత మొట్టమొదటి అతిపెద్ద ఉద్యమమైన ఈ విద్యార్థి ఉద్యమాన్ని పరిశీలించి ఒక అవగాహనకు రావలసివుంది.

1979 నుండి చైనా నాయకత్వం సోషలిస్ట్ విధానాల నుండి వైదొగడం ప్రారంభించింది. డెంగ్ సియావోపెంగ్ అధికారంలోకి వచ్చిన తరువాత Collective Forms స్థానే వ్యక్తిగతంగా భూమి కల్పించుండే విధానాన్ని పునరుద్ధరించాడు విదేశీ పెట్టుబడులను ఆహ్వానించాడు ఆనాటి నుండి పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క సహజరుగ్మతలైన అవినీతి, లంచగొండితనం మొదలైనవన్నీ పెరగనారంభించాయి లాభాలకోసం జరిగే ఉత్పత్తి విధానాన్ని పునరుద్ధరించటం కారణంగా ఉద్యోగావకాశాలు కుదించబడటం, రిట్రెంచ్‌మెంట్స్ పెరగటం వల్ల నిరుద్యోగ సైన్యం పెరిగింది బ్రాండీ, విస్కీలు స్వేచ్ఛగా అమ్మే అవకాశం ఇచ్చినందువల్ల సాంస్కృతికపరంగా కూడా చాలా దెబ్బతింది అధిక జనాభా (100 కోట్లు) కలిగి అభివృద్ధి చెందుతున్న దేశమైన కారణంగా నూతన ఆర్థిక విధానాలు పరిణామం, దాని ప్రభావం చైనా ప్రజానీకంపై చాలా వేగంగా పడింది. రష్యాలాంటి అగ్రరాజ్యాలలోనయితే దీనికి దీర్ఘకాలంగా పడుతుంది రష్యా సామ్రాజ్యవాదం తమ దేశంలోని ఆర్థిక సంక్షోభాన్ని మూడవ ప్రపంచదేశాలపైనెట్టి, తమ దేశంలో పెద్ద మార్పులు రాకుండా జాగ్రత్త తీసుకుంటుంది 1979 తరువాత పది సంవత్సరాల కాలంలో చైనా నాయకత్వ విధానాల కారణంగా సామాన్య ప్రజలలో సైతం అసంతృప్తి విపరీతంగా పెరిగింది అనేక మంది మావోయిస్టులను అరెస్టు చేయటం, అనేక మందిని పార్టీ నుండి తొలగించటాన్నిబట్టి సోషలిజం కోసం మావోయిస్టుల పోరాటం కూడా బలంగా వుందని తెలుస్తోంది ఈ పరిస్థితిని దృష్టిలో వుంచుకొని విద్యార్థి ఉద్యమాన్ని పరిశీలించినపుడు మాత్రమే ఈ ఉద్యమంపై ఒక అవగాహనకు రావటం వీలవుతుంది

మొట్టమొదట 'స్వేచ్ఛ', 'ప్రజాస్వామ్యం' కావాలంటూ కొద్దిమంది విద్యార్థులు మాత్రమే ఆందోళన చేయటం జరిగింది ఈ విద్యార్థులు కోరే స్వేచ్ఛ పాశ్చాత్యదేశాల తరహా 'స్వేచ్ఛ'ననేది ఈ ఉద్యమక్రమాన్ని గమనించిన వారికెవరికయినా అర్థమవుతుంది ఈ ఉద్యమాన్ని చైనా కమ్యూనిస్ట్ పార్టీలోని ఒక వర్గం మొదటి నుండీ సమర్థిస్తూనే వుంది అమెరికా 'Statue of Liberty'ని చైనాలో ప్రతిష్ఠించటాన్ని బట్టి వీరందరూ కోరేది పాశ్చాత్య దేశాల తరహా స్వేచ్ఛనన్నదే స్పష్టమౌతుంది డెంగ్ వర్గం కూడా మొదటి తన నూతన ఆర్థిక విధానాలను అమలు పరచటానికి ఈ ఉద్యమాన్ని ఉపయోగించజూసింది అందుకే ఈ ఆందోళనను చైనా నాయకత్వం చూసీచూడనట్టు ఊరుకొంది పార్టీలో మెజారిటీ అభిప్రాయానికి మైనారిటీ కట్టుబడి వుండే కమ్యూనిస్ట్ సూత్రాన్ని ఏనాడో గాలికి చదలిన చైనా నాయకులు ఎవరి అభిప్రాయాలను వారు డైరెక్టుగా ప్రజలలో ప్రచారం చేస్తూ వారిలో గందరగోళం సృష్టిస్తున్నారు. గ్రూపిజం, మురాతత్వం పార్టీలో చోటు చేసుకున్నాయి గతితార్కిక సూత్రాలు తెలిసిన చైనా నాయకులు కేవలం తాత్కాలిక ప్రయోజనంకోసం విద్యార్థులను రెచ్చగొట్టి విద్యార్థి ఉద్యమం తమ కంట్రోలు తప్పిపోయిందని తెలియగానే నిరంకుశంగా విద్యార్థులను ఊచకోత కోయించింది

అభివృద్ధి చెందుతూవున్న సోషలిస్ట్ వ్యవస్థలో విదేశీ పెట్టుబడులకు, స్వదేశీ ప్రైవేట్ పెట్టుబడులకు వ్యాపార, వాణిజ్యాలకు స్వేచ్ఛనివ్వటం లాంటి నూతన ఆర్థిక విధానాలను ఒక్కసారిగా ప్రవేశపెట్టడం అసంభవం అలా జరిగితే ఆ వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోతుంది ప్రజలలో అసంతృప్తి పెరిగి విప్లవానికి దారితీస్తుంది నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెడుతున్న కేవలం పది సంవత్సరాలలోనే ఇంత అసంతృప్తి పెరిగిందంటే అది ఒక్కసారిగా జరిగితే ఆ మార్పుకు కారణమైన నాయకత్వం వెంటనే కుప్పకూలిపోతుంది

కేవలం ఈ కారణంగానే డెంగ్ వర్గం విద్యార్థులు డిమాండ్ చేస్తున్న 'స్వేచ్ఛ', 'ప్రజాస్వామ్యా'లను ఇప్పుడే అమలు పరచటానికి వ్యతిరేకంగానే మౌలికంగా డెంగ్, లిపెంగ్ వర్గం కోరేది కూడా ఇదే జూపోజియాంగ్, హుయావోచాంగ్ లాంటి వాళ్లు విద్యార్థి ఉద్యమానికి ప్రోత్సాహిస్తూ తక్షణం 'స్వేచ్ఛ', 'ప్రజాస్వామ్యా'లను అమలు పరచమనటంలోనూ, వారిని డెంగ్‌వర్గం పదవుల నుండి తొలగించటం, జైళ్ళలో నిర్బంధించటాన్నిబట్టి ఇది అధికారం కోసం రెండుమూరాల మధ్య పోరాటంగా అర్థం చేసుకోవచ్చు తమ పెట్టుబడులను ఎంత తొందరగా వర్తమాన దేశాలలో కుమ్మరించి ఆ దేశాల ఆర్థిక వ్యవస్థలపై పట్టుసంపాదిద్దామా అని ఎదురు చూస్తున్న అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలు నమూజంగానే ఈ ఉద్యమాన్ని సమర్థిస్తూ వారు చేయగలిగిందంతా చేశారు చైనాతో సంబంధాలు తెంచుకుంటామని బెదిరించారు రష్యాలో పెరిస్ట్రాయికా, గ్లాస్‌నోస్త్ విధానాలను ఇప్పుడిప్పుడే అమలులోకి తెస్తున్న గోర్బచేవ్ తమది కూడా అదే పరిస్థితి అయిన కారణంగా చాలాకాలం వరకూ నోరు మెదపలేదు చివరలో విద్యార్థులను ఊచకోత కోయడం మాత్రం సరియైనది కాదని అన్నారు.

హుయావోచాంగ్ మరణం తరువాత వేలాది సంఖ్యలో తియానిన్‌మెన్ స్క్వేర్ వద్ద బైటాయించిన విద్యార్థులకు కార్మికులు, ఉద్యోగస్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు మద్దతుగా నిలిచారు. నాయకుల ఆస్తులను బహిరంగం చేయాలనేలాంటి డిమాండ్లు అప్పటివరకూ అసంతృప్తితోనున్న అన్ని వర్గాల ప్రజలను ఈ ఉద్యమంలో భాగస్వాములను చేశాయి. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించింది పాశ్చాత్య సంస్కృతికి ప్రభావితులైన కొద్దిమంది విద్యార్థులు కాగా మిగిలిన విద్యార్థులు, ప్రజలు వేరువేరు కారణాలవల్ల ఈ ఉద్యమంలో భాగస్వామ్యం వహించారు డెంగ్ వచ్చిన తరువాతే తమకు కష్టాలు ప్రారంభమైనాయనే ఉద్దేశ్యం సామాన్య ప్రజలలో వుంది ఈ విద్యార్థులకు ఆదర్శ నాయకుడు హుయావోచాంగ్ మావోయిజంకు వ్యతిరేకి కాగా ఆ సందర్భంలో జరిగిన ఊరేగింపులో మావో, చౌ-ఎన్-లైల ఫోటోలను ప్రదర్శించటాన్నిబట్టి మావోయిస్టులు, మావో అభిమానులు దీనిలో భాగస్వాములని అర్థమౌతుంది.

చైనా విముక్తి పోరాటానికి నాయకత్వం వహించి విప్లవాన్ని విజయవంతం చేసిన కామ్రేడ్ మావో సిద్ధాంతకర్తేగాక గొప్ప ప్రజా నాయకుడు. సామాన్య ప్రజలలో సైతం మావోను దేవుడిగా కొలిచే పరిస్థితి వుంది. మావో విగ్రహానికి కొంతమంది విద్యార్థులు నల్లరంగు పులిమిన సందర్భంలో, వెంటనే విద్యార్థి నాయకులు దానికి కారకులు తాముకాదని ప్రకటించుకున్నారు వారు చేసేది మావోయిజంకు వ్యతిరేక పోరాటం అయినప్పటికీ దానిని ధైర్యంగా చెప్పకోలేని పరిస్థితి చైనాలో వుంది. మావోయిజం ఎడల చైనా ప్రజలలో వున్న విలువ, గౌరవం ఎంత గాఢంగా వున్నయో దీనినిబట్టి అర్థం చేసుకోవచ్చు.

పెట్టుబడిదారీ దేశంగా మారుతూవున్న చైనా దేశంలో మురా తగాదాలు, గ్రూపిజం, అధికారం కోసం పోరాటాలే అనేక వందల మంది విద్యార్థులను బలిగొనటానికి కారణమైనాయి ఒక్క సైనిక చర్యతో ఇలాంటి ఉద్యమాలు సమసిపోతాయనుకోవటం భ్రమే అవుతుంది పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ఇలాంటివి తిరిగి తలెత్తుతూనే వుంటాయి ఈ సమయంలో మావోయిస్టు అప్రమత్తంగా వుండాలి. చైనాలో వున్న పరిస్థితిని సోషలిజాన్ని పునరుద్ధరించటం కోసం ఉపయోగించుకోవాలి. ప్రజానీకంలో వున్న అసంతృప్తిని అనగానా తీసుకునితమ స్వార్థ ప్రయోజనాలకోసం రక్తపుటేరులు పారించేవారి రాజకీయాల నుండి ప్రజలను మళ్ళించి వారిని సమస్యల పాతిపడికపై ఉద్యమించేలా చేయాలి. సోషలిస్టు వ్యవస్థ సాధనకై ఆ పోరాటాన్ని ఎక్కుపెట్టాలి. సైన్యానికి సైతం ఎదురు నిలిచే పోరాట సాంప్రదాయం కల్గిన చైనా ప్రజానీకం తిరిగి మావోయిస్టుల నాయకత్వంలో సోషలిస్ట్ చైనాను నిర్మించే రోజు ఎంతో దూరంలోలేదు. తమ అభివృద్ధికి ఆటంకంగా వున్న ఉత్పత్తి సంబంధాలను బద్దలుకొట్టి శ్రామిక రాజ్యాన్ని స్థాపించిన చైతన్యవంతమైన చైనా ప్రజానీకం, తిరిగి క్షీణిస్తున్న తమ ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితికి గల మూల కారణాల్ని త్వరలోనే గ్రహిస్తారు. తమదైన శ్రామిక రాజ్యాన్ని తిరిగి సాధిస్తారు. ప్రపంచ సోషలిస్ట్ విప్లవ కేంద్రమైన చైనా తిరిగి పూర్వస్థితిని తప్పక పొందుతుంది.

-వి. 'నాని

కవితల పోటీ

"జాగ్రత్త" అనే అంశంపై 20 పంక్తుల మించని కవితలు వ్రాయండి ఎంట్రీ రుసుము రు 1 /- ఉత్తమ కవితలకు రు 30 /-, రు 20/- బహుమతులు ఇవ్వబడును దాత ప్రొ కె ఎ ప్రభాకర్, చివరి తేది 4 7 89

పోతుకూచి సాంబశివరావు, అధ్యక్షులు విశ్వసాహితి, 6-3-195, న్యూబ్లోయిగూడ, సికింద్రాబాదు-500 003.

కృషక్ నగర్ వద్దు

రైతు వర్గ అభివృద్ధికి తోడ్పడని కృషక్ నగర్‌ను నూరు కోట్ల ఖర్చుతో ప్రారంభించాలన్న ప్రయత్నాన్ని వెంటనే ఆపేయాలని రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

నం. W.5/89 తేది : 7.6.1989

అత్యవసరంగా అవసరమైన యీ క్రింది స్టోర్ మెటీరియల్‌తయారు చేసి, సరఫరా చేయుటకై అనుభవంగల తయారీదార్ల నుండి సీలుచేసిన కవరుపై యీ క్రింది వివరాలందాటనిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	టెండర్ నంబరు మరియు సామగ్రి వివరణ	పరిమాణం సంఖ్య	టెండరు ధర	టెండరు ఫారం ఖరీదు	టెండర్ అందవలసిన చివరి తేదీ
1)	W. 191/P. Way/1/89-90/1 Joggled Fish plates with clamps to suit 60Kg: UIC rails to Drg No. EDO/T - 1766,-1767/1767/1	300 Pairs	Rs. 2700/-	Rs. 30+ Rs. 1-50ST	3 months 13-7-89
2)	W. 503/5/4/89-90/1 For Fish Bolts and Nuts/52kg.90.R'/75'R' rails to RDSO Drg, No. T. 11501 Alt. 2 and conforming to IRS specification No: T. 23/67 (upto and including corrigendum No. 4 of June, 1285)	41.190 Nos	Rs. 4378/-	Rs. 30/-+ Rs. 150ST	5 months 17-7-89
3)	W. 503/5/4/89-90/2 Fish bolts and nuts for 60kg, rails to Drg. No. RDSO T-1899 conforming to IRS specification No. 23/67 (upto and including corrigendum No. 4 of June, 1985)	16300 Nos	Rs. 1584/-	Rs. 30/-+ Rs. 150ST	3 months 17-7-89
4)	W. 503/1/22/89-90/1 Plate screws (BG) 20mm diaX135mm to RDSO Drg' No. T-10678 and to IRS specification No. T. 16	23600 Nos	Rs. 779/-	Rs. 20/-+ Rs. 1-00ST	3 months 18-7-89
5)	W. 503/1/23/89-90/1 M, S. Cotters (centre split) to RDSO Drg. No, T-401 (M) and IRS specification No. T-8-66 (upto and including corrigendum No, 6 of August,1986)	769000 Nos	Rs. 21204/-	Rs. 60/-+ Rs. 3 ST	6 months 18-7-89
6)	W. 503/1/28/89-90/1 Two way steel keys (MG) to RDSO Drg. No. T-413 (M) for 60 R and 80 R rails sections T-866 (upto and including corrigendum No. 6 of August, 1986).	58000 No.	Rs. 2268/-	Rs. 30/-+ Rs.130 ST	3 months 18-7-89
7)	W. 503/1/28/89-90/1 Two way steel keys (BG) to RDSO Drg No. T-405 (M) for 52. kg/90R/75 'R' Rail sections T-8-66 (upto and including corrigendum No. 6 of August, 1986).	534300 Nos	Rs. 19288/-	Rs. 40/-+ Rs. 2-60 ST	6 months 19-7-89
8)	W. 503/1/35/89-90/1 M.S. Canted bearing plates 90 'R' (MG) to RDSO Drg. No, T-2551 (IRS specification No. T-5-1265)	9700 Nos	Rs. 3820/-	Rs. 40/-+ Rs. 200/-	3 months 20-7-89
9)	W. 503/1/35/89-90/1 Rolled steel canted bearing plates MG 75 R to RDSO Drg. No. T-10692.	2500	Rs. 645/-	Rs. 20/-+ Rs. 0.65ST	3 months 20-7-89
10)	W. 503/1/54/89-90/ Hook bolts with nuts washers (straight lip and sloping lip) of various sizes, to Drg. No: B. 003/M.	15000 Nos	Rs. 1875/-	Rs. 30/-+ Rs. 1-30ST	4 months 21-7-89
	i) 300mm x 22mm 1500 Nos. ii) 275 mm x 22mm 2050 " iii) 225 mm x 22mm 2400 " iv) 250 mm x 22mm 4800 " v) 200 mm x 22mm 4020 " vi) 325 mm x 22mm 230 " Total 15000				
11)	W.503/1/19/89-90/1 Modified Loose Jaws to RDSO Drg. No. T-1801 Alt. 2 for the use with ST sleepers (BG) and specification No. IRS-T-36-1981	852200Nos	Rs. 96290/-	Rs. 50+ Rs. 3 ST	6 months 24-7-89
12)	W.503/1/32/89-90/3 Glass filled Nylon-66 insulating liners for use with ERC mark III flat-Toe on/concrete sleepers assembly for 60kg. PRC with 52 kg. rails to Drg. No, T-3707 and to specification for GFN - 66 insulating provisional 1987 first liners revision.	60000 Nos	Rs. 12100/-	Rs. 50+ Rs. 2 ST	3 months 25-7-89
13)	W.503/1/32/89-90/4 Glass filled Nylon-66 insulating liners for use with ERC flat Toe concrete sleepers assembly for 60kg. PRC with 52kg. rails to Drg. No.T-3708 and to specification GFN-66 insulating liners provisional 1987 first revision.	60000 Nos.	Rs. 16440/-	Rs. 50+ Rs. 3 ST	3 months 25-7-89
14)	W.503/1/32/89-90/5 Glass filled Nylon-66 insulating liners for use with ERC flat toe on concrete sleepers (assembly for 60kg. sleepers to Drg. No. RDSO/T-3706 Alt. 2 and to specification for GFN-66 insulating liners provisional1987 first revision)	21000 Nos	Rs. 5760/-	Rs. 40 + Rs. 2-00 ST	3 months 26-7-89
15)	W. 503/1/32/89-90/6 Glass filled Nylon-66 insulating liners for use with ERC flat toe on concrete sleepers assembly for 52kg. PRC with 52kg. rail to Drg. No. T-3702 and to specification GFN-66 insulating liners, provision for 1st revision 1987.	12500 Nos.	Rs. 34250/-	Rs. 60 + Rs. 3 ST	3 months 26-7-89
16)	W. 503/1/75/89-90/1 Fabrication and supply of Glued insulated rail joints G. 3 (L) type as per RDSO Drg No. T-671 Alt. II for 52kg. rails.	2000 Nos.	Rs. 34000/-	Rs. 60/-+ Rs. 3/-ST	6 months 27-7-89

గమనిక : i) టెండరు ఫారములు అరిదును చీఫ్ క్యాషియర్/దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్-500025 వారికి నగదు చెల్లించి పొందిన నగదు రసీదునుగాని, లేదా ఫైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్/ద.మ. రైల్వే, సికింద్రాబాద్ వారి పేర్న తీసికొన్న డిమాండ్ డ్రాఫ్టు నుగాని చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/కన్‌స్ట్రక్షన్ దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్-500371 వారికి వ్రాసి సంతకం చేయవలసి దాఖలుపర్చి, టెండరు ఫారములను యీ క్రింది సంతకం దాదాపు. కార్యాలయం నుండి 22-6-89 నుండి ఏ పని రోజునైనా ఉ. 10-30 గం॥ మరియు మ॥ 3 గంటల మధ్య పొందవచ్చును. మనీ ఆర్డర్లు, పోస్టల్ ఆర్డర్లు లేదా చెక్కులు అంగీకరించబడవు. టెండరుఫారములు అరీదు తిరిగి యివ్వబడదు.

ii) ఒకవేళ టెండరు ఫారములను స్వయంగా పొందగోరినట్లయితే నిర్ణయించిన టెండరు ఫారం ఖరీదునుండి రూ. 10/-లను టెండరుదారులు మినహాయించుకొని చెల్లించవలెను.

iii) టెండర్లు, గడువు తేదీనాడు మ. 3 గంటల వరకు అందుకోబడి, అదేరోజున మ. 3.30 గంటలకు తెరువబడును. అసంపూర్ణంగా/ఆలస్యమైన/పోస్టు టెండరు ఆర్డర్లు పరిశీలింపబడవు.

iv) టెండర్లు నిర్ణీత ఫారములందే దాఖలుపర్చవలెను. లేనిపక్షంలో అవి తిరస్కరింపబడును.

v) టెండర్లను సీలుచేసిన కవర్లలోపుంచి కవర్లపై టెండరుసంఖ్య, సామగ్రి వివరణ, టెండరు గడువు తేదీలను స్పష్టంగా వ్రాసి దాఖలు పర్చవలెను.

vi) డ్రాయింగులను డైరెక్టర్ జనరల్, ఆర్‌డిఎస్‌ఓ. మానక్‌నగర్, లక్నో-226011 నుండి వెచ్చు చెల్లించి పరాపరిగా పొందవచ్చును.

vii) టెండరు ఫారములు తిరిగియేయడం స్వయంగా వచ్చిన వారికి గడువు తేదీ (మినహా)కి మూడురోజులు ముందుగాను, పోస్టు ద్వారా గడువు తేదీకి (మినహా) 5 రోజులముందుగాను నిలిపివేయబడును.

viii) ఏ విధమైన తప్పులు అలస్యాలకు రైల్వే బాధ్యతవహించదు.

ix) దరావస్తు సొమ్ము డిపాజిట్ : పైన 4వ కాలంలోనూపిన దరావస్తు సొమ్మును గడువు తేదీ నాడు మ. 2 గంటలకు ముందుగా చీఫ్ క్యాషియర్/ద.మ. రైల్వే, సికింద్రాబాద్-500025 వారికి చెల్లించి, అ మీద పొందిన నగదు రసీదును టెండరుతోపాటు దాఖలు పర్చవలెను. లేదా ఎఫ్ఏ & సి.ఎ.ఒ/ద.మ. రైల్వే, సికింద్రాబాద్ వారిపేర్న ఏదైనా జాతీయ బ్యాంకుపై తీసికొన్న డిమాండ్ డ్రాఫ్టునుగాని టెండరుతోపాటు దాఖలు పర్చవలెను. చెక్కులు అంగీకరించబడవు.

పైన స్పష్టపరిచిన విధంగా దరావస్తు సొమ్ము ఇతరపద్ధతులు అందు కొన్న టెండర్లు తిరస్కరింపబడును.

x) పైన 11. 12. 13. 14. 15. 16 వర్గ గల అయిటంలకు ఆర్‌డిఎస్‌ఓచే ఆమోదించబడినవి మాత్రమే అర్హత్లు కువ్వబడును. సంస్థలకు మరియు ఆర్‌డిఎస్‌ఓచే తాత్కాలికంగా ఆమోదించబడిన సంస్థలకు మాత్రమే ప్రతిపై ఆధారంగా విద్యా సంబంధ అర్హత్లు పరిశీలింపబడవు.

xi) ఏ కారణం తెలియజెయనవసరం లేకుండా టెండరును రద్దు చేయుటకు రైల్వే అధికారం కల్గివుంది.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/కన్‌స్ట్రక్షన్
దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్-500371

PUB 167/89-90

ద్విభాషా అష్టావధానం

బందరు,జూన్ 21 (నవవార్త) : అవధానం ఆంధ్రుల సొత్తు. దేశంలో మరే యితర భాషల్లో యిది లేదు. అష్ట, శతావధానాలు పుట్టుక. పదిమందికి నేర్పబడింది. మచిలీపట్నంలోనే ఆ మనత శ్రీ తిరుపతి వెంకట కవులు, శ్రీ చెళ్ళపిల్ల ప్రభృతులకే చందుతుంది అని శ్రీ రంగనాయకి స్వామి వారి ఆలయంలో ప్రసంగిస్తూ డా॥ జంధ్యాల మహతీ శంకర్, శ్రీ నాదెళ్ళ పురుషోత్తమశాస్త్రి అన్నారు.

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటైన సభలో రాజమండ్రి వాస్తవ్యులు డా॥విద్రావూరి శ్రీరామ శర్మ అవధానం చేసారు.

సభకు డా॥జంధ్యాల మహతీ శంకర్ అధ్యక్షత వహించారు. 'నవ్యకవి' శ్రీ నాదెళ్ల పురుషోత్తమ శాస్త్రి ఆధ్వర్యం వహించారు.

ఈ అవధానం ఒక విశిష్టత కలిగి వుంది. 8మంది సంస్కృతం, మరో 8మంది తెలుగులో పృచ్ఛకులుగా వ్యవహరించారు.

సర్వశ్రీ వేదాల శ్రీనివాసాచార్య, స్వర్ణరాజు హనుమంతరావు, వేదాల నరశింహారావ్యులు, ముదికొండ నాగమల్లి భార్జునరావు, పసుమర్తి లక్ష్మీ నారాయణ, మేడిచర్ల శ్రీరామ చంద్రమూర్తి, శ్రీ రామ కవచం శ్యామ సుందర్, కాశీనరశింహమూర్తి, చిట్టా గోపాలకృష్ణమూర్తి, కాండూరి పార్థ సారది, వడ్డి కృష్ణమూర్తి, దిట్టకవి సూర్యనారాయణమూర్తి, కె.వై.ఎల్.నరశింహం, పృచ్ఛకులుగా వ్యవహరించారు.

ప్రారంభంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు శ్రీ దారా వెంకటరత్నం (రాజా) స్వాగతం పలికారు. పృచ్ఛకులను పారిశ్రామిక వేత్త శ్రీ దేసు వెంకట సుబ్బారావు, మరో అజ్ఞాత వ్యక్తి సత్కరించారు.

ద్విభాషలో అష్టావధానం జరపటం యిక్కడ యిదే మొదటి పర్యాయం కావటంతో కవులు, పండితులు, విద్యావేత్తలు, పలువురు మహిళలు కూడా పెద్ద సంఖ్యలో హాజరైనారు.

మండవల్లికి ఇ.ఓ.కి కమ్యూనికేషన్ శాఖ నోటీస్

మండవల్లి, జూన్ 21 (నవవార్త) : మంచినీటి సరఫరా పథకానికి అనుగుణంగా పైపులు వేయడానికి భూమిని త్రవ్వగా టెలిఫోన్ శాఖకు చెందిన కేబుల్సు అక్కడక్కడా ధ్వంసమైనందున టెలి కమ్యూనికేషన్ శాఖ మండవల్లి పంచాయితీ ఇ.ఓ. శ్రీ లక్ష్మీపతిరావుకు రు 1920 నష్టపరిహారం చెల్లించమని నోటీసు జారీ చేసింది.

ఇ.ఓ పైపు వేయించుకొంటున్న గృహయజమాని శ్రీ కరేటి వెంకట సుబ్బయ్యను ఆ సొమ్ము చెల్లించవలసిందిగా నోటీసు జారీ చేశారు.

మండవల్లి గ్రామంలో యీ త్రవ్వకాల వల్ల అనేక చోట్ల కేబుల్సు దెబ్బతింటే సుబ్బయ్యని పెనాల్టీ చెల్లించమనడం హాస్యాస్పదంగా ఉన్నదని,యీ మొత్తం పంచాయితీ భరించాలనీ మండల ఉపాధ్యక్షులు శ్రీ కొండేటి రాణా ప్రతాప్ బాబూజీ చెప్పారు.

విశాఖపట్నంలో తూర్పు నౌకాదళం స్థావరంలో జరిగిన బాక్సింగ్ పోటీలలో విజేతలకు ట్రోఫీలు అందజేస్తున్న తూర్పు రక్షణ నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ శ్రీ ఎల్. రామదాస్.

కర్షక పరిషత్ వోటర్ల జాబితాలో రైతులు కానివారు చేరారా ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 21 : : కర్షక పరిషత్ ఎన్నికల వోటర్లకు నమోదుచేసే నిబంధనలని రకరకాలుగా సవరిస్తూ, కొసకి ఈ వ్యవహారాన్ని రాజకీయ పార్టీల చేతుల్లో పెట్టడంవలన కొన్ని అనర్థాలు చేకూరాయని పరిశీలకులకి తెలియవచ్చింది. కర్షక పరిషత్ ఉద్యోగులు, వ్యవసాయ శాఖ ఉద్యోగులు మొదట్లో రైతుల్ని వోటర్లుగా నమోదు చేసినా, నిబంధనల సడలింపు ఫలితంగా, గత వారం రోజులనుంచీ రాజకీయపక్షాలవారే ఈ కార్యక్రమం చురుకుగా నిర్వహిస్తున్నారు.

ఓటర్ల నమోదు కార్యక్రమానికి ఆఖరి తేదీ జూన్ 10, అయితే ఆఖరి క్షణంలో నమోదు చేసిన వోటర్ల జాబితాల కట్టలతో రాజకీయ పార్టీవారు కర్షక పరిషత్ కార్యాలయాల్ని ముంచెత్తేటట్టు చేశారుట. ఆఖరిక్షణంలో ఓటర్ల జాబితాల కట్టలు గుట్టలుగా మీదపడడంతో, ఆ జాబితాలోని ఓటర్ల మంచిచెడుల్ని పరిశీలించడానికి అవకాశం కలుగలేదు. అంతేకాదు. జాబితా పరిశీలన అంటే ఆ జాబితాలని తెచ్చిన రాజకీయవాదులతో వాదోపవాదాలు చేయడమే అవుతోంది. రాజకీయవాదులతో ఘర్షణ పడడానికి సిద్ధపడ్డ ఉద్యోగులు జాబితాల్ని పరిశీలించి, అవకతవకల్ని సరిచేయడం జరిగింది. కాని రాజకీయవాదులతో ఘర్షణపడే ఓపికలు లేని ఉద్యోగులు జాబితాలలోని ఓటర్లని యథాతథంగా నమోదు చేసేశారుట. దాని ఫలితంగా, రైతులు కానివారుకూడా రైతులుగా నమోదు అయిపోయారని కొందరు అనుమానిస్తున్నారు. ఇదికాక ఒకే రైతు పేరు రెండు మూడు జాబితాలలో కూడా నమోదు అయినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఇదిలావుండగా ఆ రాజకీయపక్షాలువారు తెచ్చిన జాబితాలో దొంగ వోటర్లు వున్నారని ఈ రాజకీయపక్షాలు ఫిర్యాదుచేయడం, ఈ రాజకీయపక్షాలువారు తెచ్చిన జాబితాలో దొంగ ఓటర్లు వున్నారని ఆ రాజకీయపక్షాలవారు ఫిర్యాదు చేయడంకూడా జిల్లాలో కొన్ని ప్రాంత లలో జరిగినట్లు ఇక్కడికి సమాచారం అందింది.

వస్తున్న ఫిర్యాదులన్నీ స్వీకరించి, విచారణ జరిపి, తప్పులు దిద్దాలంటే అదొక పెద్ద యజ్ఞం అంతపని. ఈ పని అంతా జాబితాల ప్రకటనకి నిర్ణయించిన గడువులోగా పూర్తి అవడం సాధ్యంకాదు. ఇప్పటివరకూ ఓటర్ల తుది జాబితాలు ప్రకటించలేదు. జాబితాల్ని నిర్దుష్టంగా చేయడానికి ప్రకటన తేదీ వాయిదావేస్తారా లేక ఆషామాషీగా జాబితాల్ని పరిశీలించి తుది జాబితాల్ని ప్రకటిస్తారా అని అంతా ఎదురుచూస్తున్నారు.

విశాఖజిల్లాలో 39 మండలాలు వున్నాయి. వాటిలో ఒక మండలం-అనగా రాంబిల్లి మండల కర్షకపరిషత్ మినహాయించి, మిగతా 38 కర్షక పరిషత్‌లలో ఎన్నికలు జరుగుతున్నాయి. రాంబిల్లి మండలంలో కర్షకపరిషత్ కార్యాలయంపై కొందరు దాడిచేసి, ఓటర్ల జాబితాని తస్కరించుకొనిపోయిన విషయం పత్రికా పాఠకులకి తెలుసు, ఈ కారణాన అక్కడ ఎన్నిక ఆపుచేసినట్లు అధికార్లు ప్రకటించారు. మిగతా 38 మండల కర్షక పరిషత్ అధ్యక్షులకి, మొత్తం 380 కార్యవర్గ సభ్యులకీ జూలై 3న పోలింగు జరుగుతుంది. జూలై 7న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

విశాఖలో మరొక కొత్త పరిశ్రమకి ప్రతిపాదన

విశాఖపట్నంలో "నాఫ్తా క్రేకర్ కాంప్లెక్సు" ఒకటి నెలకొల్పడానికి కేంద్రం నిర్ణయించింది. ఈ భారీ పరిశ్రమకి రూ. 1800 కోట్లు వ్యయం అవగలదని అంచనా వేయబడింది. ఇది ప్రభుత్వ రంగంలో నెలకొల్పడమా లేక సంయుక్త రంగంలో నెలకొల్పడమా అనేది ఇంకా నిర్ణయం అవలేదు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్‌వారు, ఇండియన్ పెట్రోలియం అండ్ కెమికల్సు లిమిటెడ్ (ప్రభుత్వ రంగ సంస్థలు), ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్‌వారూ ఈ పరిశ్రమలో భాగస్వాములు కావడానికి ఆసక్తి కనపరుస్తున్నట్లు తెలిసింది.

ఈ పరిశ్రమ విశాఖపట్నంలో నెలకొలిపే వివిధ అవకాశాలని పరిశీలించి, దానికి సంబంధించిన వర్గాలతో సంప్రదించడానికి కేంద్ర-ప్రభుత్వ పెట్రోలియం, కెమికల్సుశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్.ఎస్. గిల్ జాయింట్ సెక్రటరీ శ్రీ ఎల్.ఎన్. జోషి, ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఎల్.ఎన్. సుందరేశన్ కూడా విశాఖపట్నం వచ్చారు.

ఈ బృందం "నాఫ్తా క్రేకర్ కాంప్లెక్సు" నెలకొల్పడానికి విశాఖపట్నంలో నీరు, విద్యుచ్ఛక్తి, భూమి, మొదలగు ప్రాథమిక అవసరాల గురించి సంబంధిత అధికారులతో చర్చిస్తారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్‌వారు ఈ పరిశ్రమ స్థాపనకి కావలసిన ప్రాజెక్టు రిపోర్టుని తయారుచేసి కేంద్రప్రభుత్వానికి అప్పుడే అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కూడా ఈ బృందం చర్చలు సాగిస్తున్నది.

శోభారాణి, భారతిల అభినందన సభ

విజయనగరం, జూన్ 21 (నవవార్త) : ఈ రోజుల్లో ప్రజలకు విద్య కనీస అవసరాల్లో ఒకటయింది. దాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ విభాగానికి 7వ పంచవర్ష ప్రణాళికలో రు.600 కోట్లు కేటాయించిందని పాఠశాల విద్యా శాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ జె.సి. రంగనాయకులు తెలియజేశారు. ఇటీవల వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రం మొత్తంమీద మొదటి, తృతీయ స్థానాలు పొందిన కుమారి ఎన్. శోభారాణి, కుమారి పి.భారతిల అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ ఆయన పై విధంగా అన్నారు.ఈ కార్యక్రమం ఇక్కడి సెంట్ అన్స్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం జరిగింది.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ టి.వి.ఎస్. శాస్త్రి మాట్లాడుతూ, కుమారి శోభారాణి, కుమారి భారతిలు పాఠశాలకు, జిల్లాకు మంచిపేరు తెచ్చారని వారిని అభినందిస్తూ, రాబోయే పరీక్షలలో విద్యార్థులందరు మంచి ర్యాంకులు సంపాదించాలని అన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి పి.సుందరమ్మ ప్రసంగిస్తూ ఈ పాఠశాల ప్రారంభించిన 16 ఏండ్ల కాలంలో ఈ విద్యార్థినులు సాధించిన ఫలితాలవల్ల రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు.

తమను ఈ స్థాయికి తీర్చి దిద్దటంలో తోడ్పడిన పాఠశాల సిబ్బందికీ, ప్రధానోపాధ్యాయినికి విద్యార్థినులు, శోభారాణి, భారతిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

కౌన్సిలర్ శ్రీ వర్గీస్ శోభారాణికి బహుమతిని అందజేశారు.

దుష్ప్రచారంతగునా?

కావలి, జూన్ 21 (నవవార్త): రాపూరు గ్రామంలో వుండి అనేక మంది భక్తులకు ఇంటేల్పుగా వున బండ్లమాంబదేవిపై, కొందరు దుష్ప్రచారాలు చేయడం ప్రారంభించారు. ఆమె ఏదో ఒక కేసులో వున్నదని, ఆమెను అరెస్టు చేశారని నీలాపనిందలు వార్తలు కొందరు స్వార్థపరులు ప్రచారం చేయడం ప్రారంభించారు. ఈ వార్తలు అన్నీ అసత్యాలు అని తెలియడంతో, శ్రీమతి బళ్లమాంబ భక్తులు ఈ అసత్య ప్రచారపు షాక్ మంచి తేరుకున్నారు. ఆమెకు వస్తున్న మంచి పేరును చూచి ఓర్వలేని స్థానికులే అసత్య వార్త సృష్టించి వుంటారని కొందరు తలంచుతున్నారు.

నిద్రిస్తున్న వ్యక్తి హత్య

పర్చూరు, జూన్ 21 (నవవార్త) : అక్రమ సంబంధం కారణంగా జరిగిన దారుణ హత్య పర్చూరు మండలంలో తీవ్ర సంచలనాన్ని కలిగించింది. బోడేవాడ గ్రామంలో ఈ హత్య జరిగింది.

హతుని పెద్ద కుమారుడు శిరగిరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన తండ్రి సుబ్బారావు (50), తమ్ముడు, తల్లి వరుసగా ఇంటిముందు మంచాలపై నిద్రిస్తున్నారు. నిద్రిస్తున్న సమయంలో రాత్రి సుమారు 2 గంటల ప్రాంతంలో తన తండ్రి సుబ్బారావును(50) గొడ్డలితో నరికి పారిపోతున్న దుండగులను చూశామని తెలిపారు. తండ్రి కేక విని లేచినట్లు ఫిర్యాదులో చెప్పారు. రక్తపు మడుగులో గిలగిల కొట్టుకుంటూ తన తండ్రి వెంటనే ప్రాణాలు కోల్పోయారని చెప్పారు.

తన తమ్ముడు రవీంద్రబాబుకు నిందితులకు సంబంధించిన వివాహిత యువతితో గల అక్రమ సంబంధమే తన తండ్రి హత్యకు కారణమని శ్రీ నాగేశ్వరరావు పోలీసులకు తెలిపారు.

స్థానిక ఎస్. ఐ. శ్రీ వెంకట్రామిరెడ్డి కేసు నమోదుచేశారు. చీరాల సి. ఐ. శ్రీ శివరామకృష్ణారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలో గ్రామ రక్షణ కమిటీలు

టెక్కలి, జూన్ 21 (నవవార్త) శ్రీకాకుళం జిల్లాలో అతి త్వరలో గ్రామ రక్షణ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు శ్రీకాకుళం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ జగన్నాదరావు పత్రికల వారికి తెలిపారు. ఏ రాజకీయ పార్టీకి సంబంధంలేని సాంఘిక సేవ చేసే వారిని ఎంపిక చేస్తామని. స్త్రీలకు, షెడ్యూలు కులాలు, తెగల వారికి ప్రాధాన్యమీయగలమని ఆయన తెలిపారు.

అన్నదాన పథకానికి రు. 1.95 కోట్ల విరాళాలు

తిరుపతి, జూన్ 21 (నవవార్త): నిత్య అన్నదాన పథకం కోసం ఏలువురి దాతలు రు. 1.95 కోట్ల విరాళంగా ఇచ్చారని తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సలహా దారుడు, ముఖ్య నగదు అధికారి శ్రీ టి.కె. సేతు రామన్ చెప్పారు. ఈ పథకంకు రు. 3.90 కోట్లు దేవస్థానం మ్యాచింగ్ గ్రాంటుగా విడుదల చేసిందని ఆయన చెప్పారు.

ఈ పథకంకు రు. 1000లు కనీసం ఇవ్వాలి. ఈ విధంగా గత ఏడాది ఏప్రిల్ నుండి అనేక మంది భక్తుల నుండి రు. 68 లక్షలు వసూలు అయ్యాయి. నెలకు సుమారు రు 5 లక్షల చొప్పున అన్నదాన పథకంకు భక్తులు విరాళాలు ఇచ్చారు. అన్నదాన పథకంకు ఎవరైనా భక్తులు విరాళాలు ఇవ్వదలిస్తే దేవస్థానం అధికారులను స్వయంగా గానీ, పోస్టు ద్వారా గానీ సంప్రదించవచ్చు.

వెంకటేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించుకున్న బంగారం వివరాలను ఏనెల కానెల బొంబాయిలోని కస్టమ్స్ గోల్డు కంట్రోలు ఎఫిలేట్ ట్రిబ్యునల్‌కు తెలియజేస్తున్నామని శ్రీ సేతురామన్ చెప్పారు. స్వామి వారి హుండీలో వేసిన బంగారపు కానుకలను అందర అధికారుల సమక్షంలో ఏ రకం ఖాతాలో జమ జేస్తామని చెప్పారు.

ఈ బంగారాన్ని ఏం చెయ్యాలనే విషయం గురించి చర్చించడం కోసం త్వరలో న్యూఢిల్లీ వెడతానని శ్రీ సేతురామన్ చెప్పారు.

త్వరలో స్వర్ణ నియంత్రణ చట్టంలో దేవాలయాలకు కొన్ని రాయితీలు కల్పించబడతాయని చెప్పారు.

తాత్కాలిత సిబ్బందితో సహా మొత్తం 10 వేల మంది దేవస్థానం సిబ్బందికి జీతాలుగా రు. 1.3 కోట్లు ఇవ్వడం జరుగుతుంది. చిల్లర నాణాలు లెక్కింపు కోసం జపాన్ నుండి మూడు మిషన్లు కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ఈ విధంగా వెంకటేశ్వరస్వామికి డి.డి.లు, మనియార్డరులు, ఇతర విధాలుగా కానుకలు సమర్పించడంలో భక్తులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ ఇబ్బందులను ఎదుర్కోడం కోసం శంకు. చక్రాలున్న బంగారు గోపురం గల రు. 25 ల స్టాంపును తయారు చేయాలని యోచిస్తున్నట్లు సేతురామన్ చెప్పారు. ఈ స్టాంప్‌లు అన్ని పోస్టాఫీసుల్లో విక్రయించుతారు.

లారీ ఢీ: బాలుని మృతి

వెంకటగిరి, జూన్ 21 (నవవార్త): నెల్లూరు-గూడూరు జాతీయ రహదారిలోని కాకుటూరు గ్రామం వద్ద మర్రిపాటి సుబ్రహ్మణ్యం (10)-ను లారీ ఢీ కొనగా, ఆ బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకటాచలం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రచనా పథకానికి

రు. 1.95 కోట్ల విరాళాలు

పరిశీలనకు గడువు చాలదు

12వ తేదీ సాయంత్రం ప్రకటించవలసిన సభ్యత్వ నమోదు జాబితా 13వతేదీని ప్రకటించినప్పటికీ 16వ తేదీలోగా జాబితాపై ఆక్షేపణలు తెలియజేయటానికి తగిన వ్యవధి చాలదని,1500 మంది పైగా అర్హత కలిగిన రైతుల సభ్యత్వ నమోదు పత్రాలు 52 కట్టలు పోస్టులో పంపినందువల్ల కాంగ్రెసు కార్యకర్తలు నమోదు చేయబడకుండా అభ్యంతరం చెప్పడం వల్ల అర్హత కలిగిన ఆ రైతులు ఓటు హక్కు కోల్పోయారని ఈ విషయమై పరిశీలించవలసిందిగా కోరుతూ సబ్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందివ్వడం జరిగిందని పాయకరావు పేట మండలాధ్యక్షుడు శ్రీ తోట బాబ్జి తెలిపారు.

'అన్నపథకాలఅమలుకు టి.టి.డి. దీక్ష

తిరుపతి, జూన్ 21 (నవవార్త) 1955 లో తిరుమల తిరుపతి దేవస్థానం 920 ఎకరాలను వెంకటేశ్వర విశ్వ విద్యాలయంకు 99 సంవత్సరాలపాటు కౌలుకు ఇచ్చింది. అభివృద్ధి కార్యక్రమాలం కోసం 200 ఎకరాలను ఇవ్వమని యూనివర్శిటీని దేవస్థానం అడిగింది. 50 ఎకరాలను మాత్రమే దేవస్థానంకు ఇవ్వటానికి యూనివర్శిటీ అంగీకరించింది.

ముఖ్యమంత్రి ప్రకటించిన పథకాలను అమలు జరపాలని దేవస్థానం యోచిస్తోంది. సూపర్ స్పెషల్ హాస్పటల్, జులాజికల్ పార్క్, ఇతర పథకాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ పథకాల అమలుకు దేవస్థానం సహకరిస్తుంది. ముఖ్యమంత్రి కోరినమేరకు మిగిలిన 150 ఎకరాను దేవస్థానంకు విశ్వ విద్యాలయం ఇవ్వవలసి ఉంటుంది.

తాకూర్ సాహిత్య పరిశీలన

టెక్కలి, జూన్ 21 (నవవార్త) : రవీంద్రనాథ్ ఠాకూర్ కథా సాహిత్యంలో స్త్రీల పాత్రను గూర్చి ఆంధ్ర విశ్వ విద్యాలయంలో శ్రీ బాసంగి శ్రీరాములు రీసెర్చి చేసి పట్టా పొందారు. శ్రీ శ్రీరాములు టెక్కలి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గాను, డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేశారు. ఇంగ్లీషు, ఒరయా, సాహిత్యం రచనలను తెలుగులోనికి అనువాదం చేశారు. ఆ రచనలు భారతి సాహిత్య మాస పత్రికలో ఇటీవల కాలంలో ప్రచురించారు.

'ప్లేట్' మార్చండి : మేయరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూన్ 21 : : చిట్టినగర్‌లోని స్థూపంపై "ఎన్.టి.ఆర్. నగర్" పేరిట గల ప్లేటును మార్చి, ప్రజలకు గల అనుమానాలకు తీర్చాలని మేయరు డా.శంకర్ జిల్లా కలెక్టరును కోరారు.

మంగళవారం ఒక లేఖ వ్రాస్తూ పట్టాల పంపిణీ సందర్భంగా స్థూపం నిర్మాణానికి నగరపాలక సంస్థ ఆమోదం తెలిపిందని అయితే దురదృష్టవశాత్తూ ఆ స్థూపం పైగల ఫలకం ప్రజల్లో గందరగోళానికిదారి తీసిందని, అందువలన ఆ ఫలకాన్ని మార్పు చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఈనెల 28న ప్రత్యేక సమావేశాన్ని ఈ మేరకు తీర్మానం కూడా చేయనున్నదని, ఇంకా అనవసర సంఘటనలకు దారి తీయకుండా త్వరగా చర్యతీసుకోవాలని డా.శంకర్ సూచించారు.

ప్రభుత్వ ప్రకటన

చిట్టినగర్ పేరును ఎన్.టి.ఆర్.నగర్‌గా మార్చే ప్రతిపాదనలేదని ప్రభుత్వం ప్రకటించింది.

గతంలో ఇదే ప్రకటనను జిల్లా కలెక్టరు చేసి వున్నారు.

ఎన్.టి.ఆర్.నగర్ పేరుతో చిట్టినగర్‌లో 5 కి.మీ.ల దూరంలో నిర్మించ తలపెట్టిన కాలనీకి సంబంధించి చిట్టినగర్‌లో వున్నారాయి వేసి శంకుస్థాపన జరిపారని ప్రభుత్వ ప్రకటన వివరించింది. ఆ నిర్మించ తలపెట్టిన కాలనీ శంఖుస్థాపనకు చిహ్నంగా మాత్రమే చిట్టినగర్ సెంటర్‌లోని స్థూపంపై ఎన్.టి.ఆర్.నగర్ పేరిట శిలాఫలకాలు ఏర్పాటు చేసినట్లు ఆ ప్రకటన వివరించింది. స్థానిక చిట్టినగర్ పేరును తొలగించి ఎన్.టి.ఆర్.నగర్‌గా శిలాఫలకం ద్వారా మార్చాలనుకునే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం విరమించి శిలాఫలకం మీద పేరు తొలగించకపోతే తీవ్రమైన ఆందోళన చేపట్టగలమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ మట్టా శేఖర్, సిటీ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్.సాయిబాబు కృష్ణా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి శ్రీ నటరాజ్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చిట్టినగర్‌లో పట్టాలు పంపిణీ చేసిన సందర్భంగా నిర్మించిన స్థూపంపై పెట్టిన పేరును తమకు ఇష్టంలేని విషయాన్ని శాంతియుత పద్ధతుల ద్వారా తెలియపరచకుండా స్థూపాన్ని పడగొడతామని కొందరు బెదిరించడంచాలా విచారకరమైన విషయమని తెలుగుదేశంమాజీ శాసనసభ్యులు శ్రీ బి.ఎన్.జయరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ చిట్టి పేరును కించపరచాడానికి శ్రీ ఎన్.టి.రామారావుకు గానీ, తెలుగుదేశంకుగానీ ఎటువంటి ఆసక్తిలేదని ఆయన స్పష్టం చేశారు.

నగరంలో అనేక మార్గాలకు, సెంటర్లకు తమనాయకుల పేర్లను పెడుతూ అప్పటి కార్పోరేషన్‌లో తీర్మానం చేసి అప్పటి వరకూ వున్న పేర్లను మార్చివేసి నగర ప్రజల అభిప్రాయాలను, అభ్యర్థనలను తిరస్కరించి నగర స్వరూప స్వభావాలను మార్చి వేయడానికి ప్రయత్నించిన సి.పి.ఐ. కూడా ఈ విషయంలో ఆందోళన చేపట్టడం శోచనీయమని ఆయన వివరించారు.

ఆందోళనకారులను కంట్రోలు

సబ్సిడీ బియ్యం కోటా తగ్గింపు

విజయవాడ, జూన్ 21 : : జూన్ నెలలో ఆకువచ్చకార్డులపై ఒక సభ్యుడు ఉన్న కార్డుకు ఐదు కిలోలు, ఇద్దరు సభ్యులు ఉన్న కార్డుకు పది కిలోలు, ముగ్గురు, నలుగురు సభ్యులున్న కార్డుకు 15 కిలోలు, ఐదుగురు సభ్యులున్న 18 కిలోలు బియ్యం సరఫరా చేయబడతాయని పౌర సరఫరాల సహాయాధికారి శ్రీ డి.వి.రమణరావు తెలియజేసారు. నెలలో 435 టన్నుల చక్కెర విడుదల చేయబడిందని కార్డులపై 25 కిలోలలకు మించకుండా కిలో రు. 2.30 ధరకే గోధుమలు సరఫరా అవుతాయని ఆయన వివరించారు.

కార్డులేని వారు కూడా కిరసనాయిల్ తీసుకొనవచ్చునని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జర్నలిస్టుల నిరసన

విజయవాడ, జూన్ 21 :(నవవార్త): రాష్ట్రంలోని వార్తాపత్రికలలో పనిచేసే జర్నలిస్టులకూ, నాన్-జర్నలిస్టులకు బచావత్ వేజ్‌బోర్డు తుది సిఫార్సుల నివేదికను మే 30వ తేదీనే జస్టిస్ బచావత్ కేంద్రప్రభుత్వానికి సమర్పించినప్పటికీ ఆ నివేదిక పత్రికా సిబ్బంది పట్ల అన్యాయం చేసేట్లు ఉంది. దానికి నిరసనగా మంగళవారం వివిధ పత్రికల సిబ్బంది తమ తమ పత్రికా కార్యాలయాలకు వల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. వారు తమ ఆఫీసుల ముందు వల్లబ్యాడ్జీలతో నివేదికలో జరిగిన ఉదాసీన వైఖరికి నిరసనగా ప్రదర్శనలు జరిపారు.

సాయంత్రం జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు శ్రీ సి.హెచ్.-వి. కృష్ణారావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో బచావత్ నివేదిక జర్నలిస్టులకూ, నాన్-జర్నలిస్టులకూ ఆశించిన మేరకు వేతనాల విషయంలో న్యాయం జరుగనందువలన ఈ సిఫార్సులను మెరుగు పరిచేందుకు నివేదిక కమిటీకి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర జర్నలిస్టుల సంఘం కార్యదర్శి శ్రీ రవిబాబు, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఉదయం మొదలయిన పత్రికల జర్నలిస్టు యూనియన్ నాయకులు పాల్గొనంగించారు.

'బ్రహ్మర్షి వసిష్ఠ' వస్తోంది

హైదరాబాద్, జూన్ 21 : 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' సినిమాకు పోటీగా 'బ్రహ్మర్షి వసిష్ఠ' చిత్రం నిర్మించడానికి మద్రాసుకు చెందిన ఒక సినీ నిర్మాత సంకల్పించారు. ఈ చిత్ర నిర్మాణానికి కంచికామకోటి పీఠం జగద్గురు శంకరాచార్య శ్రీ జయేంద్ర సరస్వతి స్వామి ఆశీస్సులు కూడా స్వీకరించారు. ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. నిర్మించే విశ్వామిత్ర సినిమాకు వసిష్ఠ చిత్రం సమాధానం కావచ్చు. స్వామి శ్రీ జయేంద్ర సరస్వతి మంగళవారం నాడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు.

కుల వ్యవస్థపై తిరుగుబాటు చేసిన మహోన్నత వ్యక్తిగా విశ్వామిత్ర పాత్రను శ్రీ ఎన్.టి.ఆర్. తీర్చిదిద్దుతున్నారు. ఈ పోరాటంలో విశ్వామిత్రుడికి బ్రహ్మర్షి వసిష్ఠునితో వైరం ఏర్పడుతుంది.

శ్రీ ఎన్.టి.ఆర్. చిత్రం పై వ్యాఖ్యానించడానికి కంచిపీఠాధిపతి నిరాకరించారు. విశ్వామిత్రుడు క్షత్రియుడైనప్పటికీ ఆయనలో బ్రాహ్మణ గుణాలు హెచ్చుగా వున్నాయని స్వామీజీ అన్నారు.

హైదరాబాద్‌లో శిల్పకళాశాలను ఏర్పాటు చేయాలని, వైష్ణవ, శైవ, ఆగమ పద్ధతులలో అర్చకులకు ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని శంకరాచార్య సూచించారు. గ్రామాలలోని దేవాలయాలను పునరుద్ధరించాలని, అన్నదాన కార్యక్రమ పథకాలను విస్తృతపరచాలని, హరిజనుల ఆధ్యాత్మిక చింతనకై భజన కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

'జనజాగరణ'లో భాగంగా, ఉత్తర భారత దేశం పర్యటించానని శ్రీ జయేంద్రసరస్వతి స్వామి తెలిపారు.

'గంగ'కు అభినవ సైంధవుల బెడద

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21 :: రాయలసీమ నుంచి శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డితో సహా అనేకమంది అనేక పదవులువెలగబెట్టారు. అయినా వారు ఆ ప్రాంతంలో నీటిపారుదలకు కృషి చేయలేదు. ఈనాడు ముఖ్యమంత్రి శ్రీ రామారావు తెలుగుగంగను నిర్మిస్తుంటే వారు సైంధవుల్లా అడ్డుపడడానికి కారణం కేవలం ఈర్ష్య అని తెలుగుదేశం నాయకులు విమర్శించారు.

శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఇటీవల శ్రీ రామారావుపై చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్రంగా స్పందిస్తూ తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఎన్.గోవర్ధన్ రెడ్డి, శ్రీ ఇ.పెద్దిరెడ్డి, శ్రీ అల్లాడి రాజకుమార్ శ్రీ కె.రామమోహనరావు, శ్రీ టి.-వి.ఆర్.శాస్త్రి మంగళవారం ఒక ప్రకటనలో ప్రతివిమర్శ చేశారు.

శ్రీ రాజశేఖర్ రెడ్డి రాజకీయ అవకాశవాది. ఒరైటీను గనుల కుంభకోణంలో ఆనాడు మంత్రి పదవిని దుర్వినియోగం చేసారు. బాంబుల సంస్కృతితో కడప జిల్లాను రాజకీయ కలుషితం చేసారు. అలాటి శ్రీ రాజశేఖర్ రెడ్డికి ముఖ్యమంత్రిని విమర్శించే హక్కులేదని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

'కర్షక' ఎన్నికలకు సి.పి.ఎం.అభ్యర్థులు

ఖమ్మంజూన్ 21 :(నవవార్త) : ఖమ్మం జిల్లా మండల కర్షక పరిషత్తులకు పోటీ చేసే సి.పి.ఎం. అభ్యర్థుల జాబితాను ఆదివారం జిల్లా కార్యదర్శి శ్రీ బోడెపూడి వెంకటేశ్వర రావు ప్రకటించారు.

వటేడు మండలానికి శ్రీ కె.సత్యనారాయణ రాజు, గూడు గూడెంకు శ్రీ వై.సీతారామయ్య, చింతూరుకు శ్రీ ఎస్. వెంకట రెడ్డి పోటీ చేస్తారు. వాపరం మండలానికి శ్రీ రాజయ్య జూలూరు పాడు మండలానికి శ్రీ సి.హెచ్. సత్యనారాయణ, సింగరేణికి శ్రీ కె.ఎల్ నరసింహారావు, చింతకాని మండలానికి శ్రీ ఎం. రమేష్, ముదిగొండ మండలానికి శ్రీ రొయ్యల వెంకటేశ్వర్లు సి.పి.ఎమ్. అభ్యర్థులుగా పోటీ చేస్తారు.

రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ జూన్ 19న భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఇ.ఎస్.వెంకటరామయ్య చేత ప్రమాణ స్వీకారం చేయించిన దృశ్యం.

నేలరాలిన ఓ 'పద్మం'

గుంటూరు, జూన్ 21 : ; గుంటూరు పట్టణంలో భర్త వేధింపులకు మరో గృహిణి కె. పద్మ (25) మంగళవారం నాడు కిరోసిన్ పోసుకొని, నిప్పంటించుకొని ప్రాణాలు తీసుకున్నది. సోమవారంనాడు మేరి అనే గృహిణి అత్తింట్లో వేధింపులకు గురై కిరోసిన్ పోసుకొని, నిప్పంటించుకొని మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే.

పోలీసుల కథనం ప్రకారం పబ్లిక్ హెల్త్ శాఖ ఉద్యోగి సదాశివరావు, రెండవ భార్య అయిన పద్మను ఐదేళ్ళ క్రితం వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య, రెండవ భార్య కలసి వెంగళరావు నగర్‌లో కాపురం చేస్తున్నారు. సదాశివరావు తప్పతాగి వస్తూ వేధిస్తూండేవాడని, నిత్యం చేయి చేసుకునే వాడని పోలీసులు తెలిపారు. ఈ వేధింపులు తాళలేక పద్మ కిరోసిన్ పోసుకొని, నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకోవడంతో, ఒళ్ళంతా కాలిపోయిన ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. మంగళవారం సాయంత్రమే ఆమె మరణించింది. మరణిస్తూ భర్త వేధింపులకు గురైనానని మరణ వాఙ్మూలంలో చెప్పింది. భర్త పరారీలో ఉన్నాడు. సి.ఐ. శ్రీ నాగరాజు ఆధ్వర్యంలో, ఆరండల్ పేట ఎస్.ఐ. హనుమంతరావు దర్యాప్తు చేస్తున్నారు.

ఒడలుకాలిన యువతి ఆస్పత్రి పాలు

విజయవాడ, జూన్ 21 :: మైలవరం సమీపంలోని పుల్లూరు గ్రామానికి చెందిన ఎస్. వసంత కుమారి (24) అనే ఆమె ఒడలు కాలిన గాయాలతో ఇక్కడ ఆసుపత్రిలో చేరింది. ప్రమాదవశాత్తు ఆమె గాయపడిందట. ఆమె స్థితి ప్రమాదకరంగా వుంది.

ఆత్మహత్యా యత్నం

ఇక్కడ పటమటకు చెందిన ప్రసాద్ (18) అనే యువకుడు విషాహారం తీసుకుని ఆస్పత్రి పాలయ్యాడు.

ప్రగతిపథంలో 'హైటెక్'

విజయవాడ, జూన్ 21 : (నవవార్త): బ్యాంకు చెక్కులనూ, కంప్యూటర్‌కు కావలసిన పేపర్లను తయారు చేయడంలో హైటెక్ ప్రింట్ సిస్టమ్ లిమిటెడ్ దేశంలో ముఖ్యమైన అయిదు కంపెనీల్లో ఒకటని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డి. మదుసూధన్‌రావు తెలిపారు.

గన్నవరం సమీపంలోని పెద్ద అవుటుపల్లిలో 334 లక్షల రూపాయల వ్యయంతో 1988లో స్థాపించి అనతికాలంలోనే ప్రముఖ స్థానం సంపాదించిందని ఆయన పేర్కొన్నారు.

మంగళవారంనాడు విజయవాడ పత్రికాప్రతినిధులకు ఆయన తన సంస్థను చూపించారు. పశ్చిమజర్మనీలో తయారయిన ఆధునిక యంత్రాలు, పనివారల కృషీ ఈ ఉన్నత స్థానం సాధించడానికి కారణమని ఆయన వివరించారు.

మొదట కొంతకాలం తగినంత వ్యాపారం లేక సంస్థ సరిగా నడవలేదనీ, ఉద్యోగులు పని నేర్చుకోవడంలో జాప్యం జరిగిందనీ తెలిపారు. 1989-90 నాటికి సంస్థ 250 లక్షల రూపాయల వ్యాపారం చేయాలని కృషి చేస్తున్నదని శ్రీ రావు తెలియజేశారు.

ఫ్రంటు ప్రణాళికలో మార్పులు

న్యూఢిల్లీ, జూన్ 21 : నేషనల్ ఫ్రంట్ ప్రణాళికలో మార్పుల విషయమై ఫ్రంట్ ప్రెసిడియం జులై 7న చర్చించనుంది.

ఈ మార్పుల విషయమై జూన్ 30 తేదినాటికి తమ నివేదికనుఅందించవలసిందిగా 13 ఉప కమిటీలను ఫ్రంట్ సెక్రటేరియట్ కోరింది. ఫ్రంట్ కన్వీనర్ శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జులై 29న ఢిల్లీ మైనారిటీల సదస్సు, ఆగస్టు నెలలో ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సభ నిర్వహించాలని తీర్మానించింది.

శ్రీ మహమ్మద్ ఖాన్‌ను మైనారిటీ సదస్సుకు కన్వీనరుగా నియమించారు. రైతు సభ నిర్వహణను తెలుగుదేశానికి అప్పగించారని శ్రీ ఉపేంద్ర తెలియజేసారు.

కేంద్ర ప్రభుత్వం ఆకాశవాణి, దూరదర్శన్ పట్ల అవలంభిస్తున్న వైఖరికి నిరసనగా జూన్ 26న చేపట్టనున్న ధర్నా విషయమై కూడా ఈ సమావేశంలో చర్చించారు.

పత్రికా సిబ్బంది నిరసన ప్రదర్శన

న్యూఢిల్లీ, జూన్ 21 : బచావత్ వేతన సంఘం సిఫార్సులలో జరిగిన అన్యాయాలను సరిదిద్దాలని కోరుతూ వార్తాపత్రికలు, వార్తా సంస్థల వుద్యోగులు, పాత్రికేయులు నేడు దేశవ్యాపితంగా నిరసన ప్రదర్శనలు జరిపి అధికారులకు విజ్ఞాపన పత్రాలను అందజేసారు.

ఢిల్లీలో పత్రికా వుద్యోగులు కార్మిక మంత్రిత్వశాఖ కార్యాలయం "శ్రమశక్తి భవన్" ఎదుట ప్రదర్శన జరిపారు. తర్వాత కార్మిక శాఖ మంత్రి శ్రీ బిందేశ్వర్ దుబేకు కోర్కెల పత్రం సమర్పించారు.

మిజో మంత్రివర్గం విస్తరణ

ఐజ్వాల్, జూన్ 21 : మిజోరమ్‌లో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. శ్రీ లియాన్‌సుమా, శ్రీ సైకాప్ తియాంగ, శ్రీ నవ్లలఘన్‌ను సహాయ మంత్రులుగా చేర్చుకున్నారు.

బొగ్గు సరఫరాలో అవినీతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూన్ 21 : : పొగాకు రైతులకు బొగ్గు సరఫరాలో రాష్ట్ర పాలకపక్షం, ఎన్.టి.సి. అధికార్లు, రవాణా సంస్థల వారు కుమ్మక్కయి కోట్లు గడిస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ విభాగం ప్రధాన కార్యదర్శి డా. బండ్లమూడి సుబ్బారావు ఆరోపించారు.

మంగళవారం ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, ఈకార్యకలాపాలపై సి.బి.ఐ. దర్యాప్తుజరపాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతులకు వారి కవసరమైన బొగ్గును సకాలంలో సరసమైన ధరకు లభించ చేయాలని ఆయన కోరారు.

84లో ఎన్.టి.సి. ద్వారా పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకొన్నాక ఆ ఏడాది రైతులు ఖరీదు చెల్లించి, రశీదులు తీసుకొని, కారిన్ వద్దకు వెళ్లి బొగ్గు తెచ్చుకొన్నారని, అయితే ఆ తరువాత 86 లో ఎన్.టి.సి. హోమ్ డెలివరీ పద్ధతిని ప్రవేశపెట్టి, రవాణా కంట్రాక్టర్లను ఏర్పాటు చేసిందని దానితో, ఆక్షేపణలు బొగ్గు రవాణా కొద్దిమంది కంట్రాక్టర్ల చేతుల్లోకి వచ్చిందని ఆయన వివరించారు.

85లో కూడా ఎన్.టి.సి. నాసిరకం బొగ్గును సరఫరా చేసి, ఆ తప్పు సింగరేణి వారిపైకి నెట్టేసిందని ఆయన పేర్కొన్నారు.

బొగ్గు పర్మిట్లను రైతుల వద్ద నుంచి ముందుగానే కొంత డబ్బు చెల్లించి తీసుకొని, బొగ్గు ముట్టినట్లు కూడా రసీదులు తీసుకొని,-రవాణా కంట్రాక్టర్లు ఆ బొగ్గును హెచ్చుధరలకు మద్రాసు రాష్ట్రానికి తరలిస్తున్నారని డా. సుబ్బారావు అన్నారు.

ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు రైళ్ళలో బొగ్గు తెచ్చి తరుగు పేరిట కొంత మిగుల్చుకొని అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని, పైగా ఒంగోలు, టంగుటూరు స్టేషన్‌ల నుంచి ఆయా గ్రామాలకు తీసుకొని వెళ్ళేందుకు రైతులకు అదనపు వ్యయభారం అవుతున్నదని వీటన్నిటి దృష్ట్యా కేంద్రం ఈ వ్యవహారాన్ని పరిశీలించి అక్రమ వ్యవహారాలను వారించి రైతులకు మేలు జరిగేట్లు చూడాలని ఆయన కోరారు.

ప్రభుత్వ అనాలోచిత చర్య ఫలితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21 : : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు కర్షక పరిషత్ ఎన్నికలను హఠాత్తుగా వాయిదా వేయడం ఆయన అనాలోచిత నిర్ణయాలకు పరాకాష్ఠని తెలుగునాడు ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి, ఎన్నికల అధ్యక్షుడు శ్రీ కె. జానారెడ్డి ఒక ప్రకటనలో అన్నారు.

తెలుగునాడు పార్టీ, మిత్రపక్షాలు, ప్రతిపక్షాలు ఈ ఎన్నికలు అపసవ్యం, అసందర్భమని చెప్పి వాయిదా వేయవలసిందిగా కోరినప్పటికీ, మూర్ఖంగా తన రాజకీయ లబ్ధికొరకు ఎన్నికలను జరిపి తీరుతానని ప్రకటించిన మూడు రోజులకే తాను తాముగా ఈ ఎన్నికలు వాయిదా వేయడం, తన తొందరపాటు చర్యగా రుజువు చేసుకున్నారని ఇలాంటి తొందరపాటు చర్యలు ఈ ప్రభుత్వం సహజ లక్షణం అని, వారు అన్నారు. పార్టీలోని హితుల మాటలుగాని మిత్ర-ప్రతిపక్షాల సలహాలను పెడచెవిని పెట్టి తన ఏకపక్ష నిర్ణయాలను ప్రజలపై రుద్దటం, ఇక ఎంతో కాలం ప్రజలు సాగనివ్వరని మేము విశ్వసిస్తున్నాము. కర్షక పరిషత్ ఎన్నిక, ఓటర్ల నమోదులో ఎంతో మోసం, మరెంతో అక్రమం మరెంతో జరుగుతున్నదని ఎలుగెత్తి చాటిన మా వాదన రుజువైందని వారు ఆ ప్రకటనలో అన్నారు.

కర్షక పరిషత్ ఎన్నికలకు సమాయత్తమైన అభ్యర్థులు, రైతులు మానసిక ఆర్థిక వ్యయప్రయాసలకు లోనై, ఈ ప్రభుత్వ ఆకస్మిక, అనాలోచిత నిర్ణయానికి దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. ఈ ప్రజా కష్టనష్టాలకు ఎన్.టి.ఆర్. నైతిక బాధ్యత వహించవలసి ఉంది. రాష్ట్ర ప్రజలు ఈ అప్రజాస్వామ్య పరిపాలనకు స్వస్తి చెప్పటకు సిద్ధం కావలసిందిగా తెలుగు నాడు పార్టీ విజ్ఞప్తి చేస్తోందని వారు తెలిపారు.

పంచాయితీలకు చేరిన రోజ్‌గార్ నిధులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21 :: రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రం అందిస్తున్న రోజ్‌గార్ నిధులకు సంబంధించి, మొదటి విడత నిధులు 57 కోట్ల రూపాయల సంబంధిత గ్రామ పంచాయితీలకు విడుదల అయ్యాయని పంచాయితీరాజ్ శాఖమంత్రి శ్రీ పి.చంద్రశేఖర్ వెల్లడించారు.

మంగళవారం మధ్యాహ్నం సచివాలయంలో ఆయనను కలిసిన విలేఖర్లతో మాట్లాడుతూ కేంద్రం జవహర్ రోజ్‌గార్ పథకం కింద ఇస్తున్న 13 కోట్లు, రాష్ట్రం యిచ్చే 44 కోట్ల రూపాయలను జిల్లా కలెక్టర్ల ద్వారా సంబంధిత గ్రామ పంచాయితీలకు విడుదల చేసామని అన్నారు.

కాగా నిధులతో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి అయ్యాక సంబంధిత సర్పంచులు కనుక జిల్లా కలెక్టర్‌లకు వివరాలను గనుక యిచ్చినట్లైతే మిగతా విడతలోని నిధులను మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

కాగా స్పీక్ ఓవర్ పనులకు సంబంధించి 50 శాతం నిధులు కేంద్రం యిస్తనగాని పని జరగదని మంత్రి అన్నారు. పంచాయితీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన వివరించారు.

జులై నెలాఖరులోగా రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అవనున్నాయి. ఒక్క తూర్పు గోదావరి జిల్లా మినహా మిగతా అన్నీ జిల్లాలలోనూ నిన్నటితో మౌఖిక ఇంటర్వ్యూలు, వ్రాత పరీక్షలు పూర్తి అయ్యాయని మంత్రి తెలిపారు.

అవసరమైతే 1 నుంచి 10వ తరగతికి సంబంధించిన వివిధ సబ్జెక్ట్‌లకు ఉపాధ్యాయులు కనుక అవసరం అయితే జిల్లా అధికారులు వాటిని పరిగణలోకి తీసుకుంటారని నియామకాలు కూడా త్వరితగతిని పూర్తి అవుతాయని శ్రీ చంద్ర శేఖర్ చెప్పారు.

370 ప్రభుత్వం ఉత్తర్వు ప్రకారం ఉపాధ్యాయులు ఎవరైనా పరస్పర అంగీకారంతోనో, ప్రాదేయ పూర్వకంగానో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేయించుకోవాలనుకుంటే వారు జులై నెల 15వ తేదికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని అన్నారు.

నోటు బుక్ విక్రేతల అరెస్టు

విజయవాడ, జూన్ 21 : అధిక ధరలకు నోటు పుస్తకాలు అమ్ముతున్నారన్న ఆరోపణపై విజయవాడ, గుంటూరులలోను పోలీసులు ఇద్దరు విక్రేతలను అరెస్టు చేసినట్లు పౌరసరఫరా నిఘా విభాగం ఎస్.పి.శ్రీ ఎ.కె.జాన్ తెలిపారు.

వారి వద్ద నిల్వ వున్న పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు.

అక్రమాలకు పాల్పడే వారిపై చర్యతీసుకొంటామని ఆయన పుస్తక విక్రేతలను హెచ్చరించారు.

మహంతా ఆంక్షలు విధించలేరు

న్యూఢిల్లీ, జూన్ 21 : తమ అనుమతి లేకుండా కేంద్ర మంత్రులను రాష్ట్ర అధికార్లు కలుసుకోకూడదని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్లకుమార్ మహంత ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఎ.ఐ.సి.సి.(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లు అనంతరాములు సోమవారం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

కలసి జీవించుదాం

విజయవాడ, జూన్ 21 :(నవవార్త) జాతీయ సమైక్యత కోసం, అందరం కలిసి సహజీవనం చేయడం ఆశయంగా పెట్టుకొని "కలిసి జీవించుదాం!" అనే నినాదంతో భారతీయ బాలసంక్షేమ సంఘం నిర్వహిస్తున్న గిరిజన బాలబాలికల వర్యటనలో భాగంగా విజయవాడ గాంధీ కొండకు మంగళవారం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బెంగాల్ రాష్ట్రాల నుంచి సుమారు 30 మంది గిరిజన బాలికలు చేరారు. ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి కొందరు బాలబాలికలు విచ్చేయనున్నారు.

వీరు 20 నుండి 26వ తేదీ వరకు విజయవాడలోని వివిధ ప్రదేశాలలో కళా ప్రదర్శనలను, వివిధ చేతి వృత్తుల పరిశ్రమలను తిలకిస్తారు. అన్ని చోట్లా "సారే జహాసే అచ్ఛా!" సమైక్యతా భావం గలిగిన గేయంతో సామూహికంగా గానం చేస్తూ మంత్రముగ్ధులను చేస్తున్నారు.

ముఖచిత్రం: దీపిక

30-6-89 సంచిక వెలువడింది!

ఈవారం ప్రత్యేకం:-

నక్సలిట్ల ఘాతుకం: ప్రభుత్వ 'ప్రతిస్పందన' (సంపాదకీయం) , వీక్లీ పోస్ట్ , గంటలూ ఎ. ఐ. ఆర్- 19 గంటల టి. వి. (తాజాకాలమ్) , ఆంధ్రా వైస్ ఛాన్సలర్‌తో ఇంటర్వ్యూ , బాప్ రే! సాంఛెజ్... భళారే! ఛాంగ్ , సయామీ కవలలు-

కథలు :-

నిర్ణయం , అనగా అనగా ఒక అమ్మాయి.. ఆమెకి ముప్పయియేళ్లు , టూలెట్ , తిరిగివచ్చిన వసంతం , వృద్ధాప్యం

సీరియల్ నవలలు :-

లల్లాదేవి శత్రుసంహారం , శాతవాహన వజ్రసంకల్పం , విశ్వప్రసాద్ పంచశూలమ్ , విజయశాంభవి సూపర్‌గర్ల్ , ప్రయాగరామకృష్ణ ద్రౌపది

వ్యాసాలు, శీర్షికలు :

టిట్‌ఫర్‌టాట్ , భళారే చిత్రం! , ఫ్లాటో వ్యాఖ్య పాటి ఫలితాలు , ఫాలాక్షుని డైరీ , యువతా కవితా , న్యాయపీఠం , అసంప్రీత్యకారిత్వము... 'బాపు' బొమ్మల కథ , సినిమా... సినిమా , భళితవలలు , ధర్మపథం , వారఫలం , సాహితీ పజిల్

తెలుగువారి నిరంతర సేవలో
మూడవ 81వ సంవత్సరం

ప్రేమచిత్రవారి 'శృంగారయాత్ర'లో కథానాయిక గిరిజ

"శృంగారయాత్ర"లో 'గిరిజ'!

కథలోను కథనంలోను, సాంకేతిక పరంగానూ నూతనత్వం కోరుకునే అశేషాంధ్ర ప్రేక్షకుల అభిరుచులకు

సినిమా

అనుగుణంగా రూపొందనున్న వినోద సంగీత భరిత శృంగార రసతరంగిణి- "శృంగారయాత్ర"లో కథానాయక పాత్రకు 'వైశాలి' సంజయ్‌మిత్ర ఎన్నికకాగా అతని సరసన 'గీతాంజలి' నాయిక గిరిజనాయికగా ఎన్నుకోబడింది. మరో సంచలనాత్మకమైన శృంగారపాత్రలో మెరుపుతీగలాంటి ముగ్ధ"రచన" అన్న నూతన నటిని నిర్మాతలు పరిచయం చేస్తున్నారు.

సుప్రసిద్ధ హాస్యనటుడు 'సుత్తి'వేలు ఇంతవరకూ ధరించని ఓ వింతపాత్రలో నటించనున్నారు.

'శృంగారయాత్ర'లో ధరిస్తున్న పాత్ర తన 'ఇమేజ్'ను మరింతగా పెంచుతుందనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

మరో ప్రధానపాత్రలో సుత్తివేలు నటిస్తున్న ప్రేమచిత్రవారి 'శృంగారయాత్ర' పాటల రికార్డింగ్ జూలై 7న ప్రారంభం కానున్నది. షూటింగ్ జూలై 10న ప్రారంభమవుతుంది.

ఛాయాగ్రహణం: జాతీయ బహుమతి గ్రహీత మధుఅంబట్, సంగీతం: యల్. వైద్యనాథన్, ఆర్ట్: జాతీయ బహుమతిగ్రహీత కృష్ణమూర్తి, సంభాషణలు: బి.కె. ఈశ్వర్, కూర్పు: కరుణానిధి.

ఎక్జిక్యూటివ్ నిర్మాత: ఎ. జగన్మోహనరెడ్డి, నిర్మాత: శ్రీమతి ఎ. శరద్యారెడ్డి.

కథ, చిత్రానువాదం, దర్శకత్వం: డా. ఎ. రఘురామిరెడ్డి.

ఫిలింప్రొడ్యూసర్స్ నూతన కార్యవర్గం

శ్రీ కోనేరు రవీంద్ర

తెలుగుఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడుగా నిర్మాత, దర్శకులు శ్రీ కోనేరు రవీంద్రనాథ్ ఎన్నికయ్యారు. జూన్ 4వ తేదీన జరిగిన జనరల్ బాడీ మీటింగ్‌లో ఈ ఎన్నికలు జరిగాయి. మిగిలిన కార్యవర్గ సభ్యుల వివరాలు ఇవి.

ఉపాధ్యక్షులు: శ్రీ కె.వి.వి. సత్యనారాయణ, శ్రీ జి. జగదీష్ చంద్రప్రసాద్, గౌరవ కార్యదర్శులు: శ్రీ వి. సారథి, శ్రీ ఎం. నరసింహారావు, కోశాధికారి: డా. డి.వి.ఎన్.రాజు, ఎగ్జిక్యూటివ్ కమిటీ: శ్రీ దాసరి నారాయణరావు, శ్రీ వడ్డే రమేష్, శ్రీ ఎం. బాలయ్య, శ్రీ ఎస్. రామలింగేశ్వరరావు, శ్రీ సి.వి. నరసింహారెడ్డి, శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ వి. రాధాకృష్ణమూర్తి, శ్రీ పి. మహేంద్ర, శ్రీ కందేపి సత్యనారాయణ.

సౌత్ ఇండియన్ ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్‌పోలులో ఈ ఎన్నికల కార్యక్రమం జరిగింది.

-కె.ఉమామహేశ్వరరావు

గురువారం 22-6-89

ఉదయం:

7-00 ఉదయం ప్రసారాలు
9-00 హెలిస్కూల్
12-45 ఉన్నత విద్యా కార్యక్రమాలు

మధ్యాహ్నం:

1-45 మధ్యాహ్న ప్రసారాలు
4-00 ఉన్నత విద్యా కార్యక్రమాలు

సాయంత్రం

5-30 శాస్త్రీయ సంగీతం
6-30 కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు
7-00 స్పాన్సర్డ్ కార్యక్రమం
7-30 తెలుగులో వార్తలు
7-45 అంజుమన్ (ఉర్దూ కార్యక్రమం)
8-05 తెలుగు సాహితి కార్యక్రమం 'పోతన'

జాతీయ కార్యక్రమాలు

8-40 హిందీలో వార్తలు
9-00 మద్రిమ్ హాజీర్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 దిల్ దరియా
10-20 సిటిజన్ అండ్ ది లా
11-25 వార్తల్లో ముఖ్యాంశాలు

ఆకాశవాణి 22-6-89 గురువారం

ఉదయం

6-10 శ్రీ అన్నమాచార్య కీర్తనలు
7-00 సూక్తిసుధ
8-30 శ్రీ ఎన్.రమణి: ఫ్లూట్

మధ్యాహ్నం

12-05 శ్రీ కె.విడుకొండలు బృందం: నాదస్వరం
1-30 గ్రామలక్ష్మి

సాయంత్రం

5-30 యువవాణి
6-25 పల్లె సీమలు
7-15 పంటసీమలు
7-45 వయోజన విద్య
8-00 పద్యపఠనం
8-15 తెలుగులో ప్రసంగం: శ్రీ ఎం.గోవర్ధనరావు
8-30 ప్రసంగం: శ్రీ మండలి వెంకటకృష్ణారావు
9-15 సంస్కృత పరిచయం
9-30 "జీవనలయ" (నాటకం)



దక్షిణ కలకత్తాలోని భవానీపూర్ వద్ద కొత్తగా నిర్మించిన ఆరంతస్తుల కాంక్రీట్ భవనం సోమవారం రాత్రి 'పేక మేడ'ల్లా నేలకొరిగిన దృశ్యం. ఈ ప్రమాదంలో 17మంది చనిపోగా అనేకమంది గాయపడ్డారు. ఇంకా పలువురు శిథిలాల క్రింద చిక్కుబడి వుండవచ్చునని భావిస్తున్నారు.

బ్రిస్టల్ ట్రోఫీ: రెండవ రౌండ్‌లో విజయ్

బ్రిస్టల్, ఇంగ్లండ్, జూన్ 21: ఇక్కడ జరుగుతున్న బ్రిస్టల్ ట్రోఫీ పురుషుల టెన్నిస్ టోర్నమెంట్‌లో భారతదేశానికి చెందిన వెటరన్ క్రీడాకారుడు విజయ్ అమృత్‌రాజ్ రెండవ రౌండ్‌కు చేరుకున్నాడు. తొలి రౌండ్‌లో విజయ్ అమృత్‌రాజ్ 4-6, 7-6, 6-4 స్కోరుతో ఇంగ్లాండ్‌కు చెందిన రెండవ నంబర్ క్రీడాకారుడు ఆండ్రూకాజిల్‌ను ఓడించాడు.

ఆద్యంతమూ రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్‌లో విజయ్‌అమృత్‌రాజ్ తొలిసెట్‌ను కోల్పోయినప్పటికీ ఆ తర్వాత విజృంభించి ఆడి కాజీల్‌పై గెలుపొంది రెండవ రౌండ్‌కు చేరుకున్నాడు.

హేన్స్ సెంచరీ

లండన్, జూన్ 21: కౌంట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా మిడిల్‌సెక్స్- సర్రేజట్ల మధ్య యిక్కడ జరిగిన మూడురోజుల క్రికెట్ మ్యాచ్ 'డ్రా' గా ముగిసింది.

ఈ మ్యాచ్‌లో గెలుపొందేందుకు గాను తమ రెండవ ఇన్నింగ్స్‌లో 54 ఓవర్లలో 307 పరుగులు చేయవలసి వున్నా మిడిల్‌సెక్స్ జట్టు ఆట ముగిసే సమయానికి 9 వికెట్లకు 243 పరుగులు మాత్రమే చేయటంతో ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

వెస్టిండీస్ ఓపెనర్ డెస్మండ్-హేన్స్ అద్భుతంగా ఆడి సెంచరీ చేయటం చివరి రోజు ఆటలోని విశేషం. హేన్స్ మొత్తం 166 నిమిషాల సేపు బ్యాటింగ్ చేసి 117 బంతులలో 102 పరుగులు చేసాడు. అతని స్కోరులో 4 సిక్సర్లు, 8 బౌండరీలు వున్నాయి.

మూడవరౌండ్‌లో మార్టినా

ఈస్ట్‌బోర్న్, జూన్ 21: ఇక్కడ జరుగుతున్న ఈస్ట్‌బోర్న్ వర్జీనియా స్లిమ్స్ గ్రాస్ కోర్టు టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మార్టినానవ్రతిలోవా మూడవ రౌండ్‌కు చేరుకుంది. మంగళవారం జరిగిన రెండవ రౌండ్‌లో మార్టినానవ్రతిలోవా రెండు వరుస సెట్లలో 6-0, 6-2 స్కోరుతో అమెరికాకు చెందిన రోసీరీస్‌ను చిత్తుగా ఓడించింది.

మరొక మ్యాచ్‌లో రెండవ సీడ్ క్రీడాకారిణి క్రిస్‌ఎవర్ట్ 6-2, 6-0 స్కోరుతో బ్రిటన్‌కు చెందిన సారా-గోమర్‌ను ఓడించి మూడవ రౌండ్‌లో ప్రవేశించింది.

వింబుల్డన్ తొలి రౌండ్ వివరాలు

వింబుల్డన్, జూన్ 21: ఈనెల 26 నుండి ఇక్కడ ప్రారంభం కానున్న ప్రతిష్టాకరమైన వింబుల్డన్ టెన్నిస్ టోర్నమెంట్ మొదట రౌండ్‌లో భారతదేశానికి చెందిన రమేష్‌కృష్ణన్ స్వీడన్‌కు చెందిన పీటర్‌లండ్‌గ్రెన్‌తో తలపడతాడు.

ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారుడు ఇవాన్‌లెండిల్ వెనిజులాకు చెందిన నికొలస్‌ఫెరీరాతోను, గతంలో మూడు పర్యాయాలు ఛాంపియన్‌షిప్ సాధించిన జాన్‌మెక్రో ఆస్ట్రేలియాకు చెందిన కాహిల్‌తోను, జిమ్మీకానర్స్ రష్యాకు చెందిన ఆండ్రూచెర్కాసావ్‌తోను, ఒలింపిక్ స్వర్ణపతక విజేత మెసిర్ ఆస్ట్రేలియాకు చెందిన రిచర్డ్ పాంచెర్గ్‌తోను తలపడతారు.

గెలుపుపట్ల స్టెఫీ ఆశాభావం

ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారిణి స్టెఫీగ్రాఫ్ వింబుల్డన్ టైటిల్‌ను నిలుపుకోగలనన్న ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చింది. ఇటీవల జరిగిన ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో స్టెఫీగ్రాఫ్ ఓటమిపాలైన విషయం పాఠకులకు విదితమే.

ప్రతిపక్షాలద్వంద్వవైఖరి

కటక్, జూన్ 21 : 'అగ్ని' పరీక్షకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళన వెనుక విదేశీ హస్తముందని భారత్‌ను బెదిరించడానికి కొన్ని విదేశాలు పూనుకున్నాయని అనుమానిస్తున్నామని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

'అగ్ని' క్షిపణి పరీక్షను వ్యతిరేకించిన ప్రతిపక్షాలను తీవ్రంగా దుయ్యబడుతూ మనవారే మన 'అగ్ని' పరీక్షను వ్యతిరేకించటం దురదృష్టకరమన్నారు.

మంగళవారం ఒరిస్సా పర్యటన సందర్భంగా పలుచోట్ల బహిరంగ సభలలో మాట్లాడుతూ, 'అగ్ని' పరీక్ష ప్రతి భారతీయుడికి గర్వకారణమని, క్షిపణులున్న కొద్ది దేశాల సరసన భారత్ చేరటం ఒక పెద్ద ముందడుగని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు. జనతాదళ్ వంటి పార్టీలు 'అగ్ని' పరీక్షకు వ్యతిరేకంగా ఆందోళన జరపటం విచారకర మన్నారు.

అంగుల్‌లో అల్యూమినా - అలూమినియం కాంప్లెక్స్‌ను ప్రధాని దేశానికి అంకితం చేశారు.

తాను రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు 'క్షిపణుల' కార్యక్రమాన్ని ఆపివేయమని ప్రతిపక్షాల నాయకులు ఉత్తరాలు వ్రాశారని, ఇప్పుడు అదే నాయకులు తమ వైఖరి మార్చుకొని తాము క్షిపణుల కార్యక్రమానికి వ్యతిరేకం కాదని అంటున్నారని శ్రీ రాజీవ్‌గాంధీ విమర్శించారు. ఒక ప్రతిపక్ష నాయకుడు లండన్ వెళ్లి ఒక గురుద్వారాలో ప్రసంగించారని, అక్కడినుండే ఖలిస్తాన్ సిద్ధాంతం బయలుదేరిందని ఆయన అన్నారు.

సిమ్లాలో ఫ్రెంచి సినిమా ఉత్సవం

సిమ్లా, జూన్ 21 : జూన్ 23 వ తేదీనుండి 30 వ తేదీ వరకు ఫ్రెంచి సినిమా ఉత్సవం సిమ్లాలో జరుగుతుందని అధికారయుతంగా ప్రకటించారు.

మొత్తం 16 ఫ్రెంచి సినిమాలను ఈ ఉత్సవాలలో ప్రదర్శిస్తారు.

కజక్‌స్థాన్ హింసాకాండలో ముగ్గురు బలి

మాస్కో, జూన్ 21 : మధ్య ఆసియాలోని సోవియట్ రిపబ్లిక్ అయిన కజక్‌స్థాన్‌లో గత మూడు రోజులుగా చెలరేగిన జాతి దురహంకార హింసాజ్వాలల్లో ముగ్గురు వ్యక్తులు బలయ్యారు. పరిస్థితులను అదుపులోకి తేవడానికి దేశీయాంగశాఖ దళాలను అక్కడకు పంపించినట్లు ఆ శాఖ ప్రతినిధి మంగళవారం తెలియజేశారు.

సోవి ఉజెన్ నగరంలో కజక్ యువకులు కావొకాసస్ నుంచి వచ్చిన చొరబాటుదార్లపై దాడిచేసి దుకాణాల అద్దాలను పగులగొట్టి, కార్లను దగ్ధం చేశారని, ఈ సందర్భంగా ఆ ముగ్గురు వ్యక్తులు మృతిచెందారని ప్రతినిధి కల్నల్ బోరీ మిఖాయిలోవ్ విలేకర్ల సమావేశంలో తెలిపారు.

వియత్నాంలో అందాల పోటీలు

ఒకప్పుడుబలగ్రరాజ్యమైనబలమెరికాను గడగడలాడించిన దేశం వియత్నాం. ఈ దేశం చిన్నదైతేనేమి, అమెరికా కబంద హస్తాల నుంచి బయటపడింది. అటువంటి దేశం తిరిగి పాశ్చాత్య సంస్కృతిని ఆహ్వానిస్తోంది. ఒకప్పుడు బూర్జువాల క్షీణ సంస్కృతి అని కొట్టిపారేసే 'అందాలరాణి' పోటీలను ఇప్పుడు వియత్నాం ఆహ్వానిస్తోంది.

హనోయ్‌లో ఇటువంటిపోటీ జరిగిందని వియత్నాం అధికార వార్తాసంస్థ ప్రకటించింది. ఈ పోటీలో ఒక దినపత్రికలో పనిచేసే 19 ఏళ్ల కంప్యూటర్ అప్రెంటీస్ 1989 మిస్ హనోయ్ కిరీటాన్ని కైవసం చేసుకుందని వార్తాసంస్థ తెలిపింది.

ఈ పోటీలను వెయ్యిమంది ప్రేక్షకులు తిలకించారు. పోటీలో విజేత హుగుయెట్ థూహాంగ్‌ని ఉచితంగా థాయిలాండ్ పర్యటనకు పంపిస్తారు. రెండవ స్థానం గెలుపొందిన ఇద్దర్ని దేశంలోనే పర్యటనకు పంపిస్తారు.

కరస్పాండెన్స్ కోర్సు
బి.యిడి
వివరములకు, గైడెన్స్‌కోసం వెంటనే సంప్రదించండి
ఆదిత్య అకాడమి
శ్రీనగర్, కాకినాడ-3
ఫోన్స్: 76663, 76662

రు. 2500 కోట్లతో విశాఖలో పెట్రో రసాయనిక కర్మాగారం

న్యూఢిల్లీ, జూన్ 21 : 8 వ పంచవర్ష ప్రణాళికాలంలో, రు. 7 వేల కోట్ల పెట్టుబడితో మూడు పెట్రో - రసాయన కర్మాగార సముదాయాలను నెలకొల్పేందుకు అవకాశాలు బాగా మెరుగు అయినాయి. హల్దీరాలో లిక్విడ్‌గ్యాస్ ఆధారికంగా సంకల్పించబడిన ఒక కర్మాగారం ఇప్పటికే మంజూరుకాగా, ఉత్తరప్రదేశ్‌లోని బారియాలో అటువంటిది మరొకటి ఏర్పాటు చేయాలని యోచనలో వుంది. మూడవది ఆంధ్రప్రదేశ్‌లో విశాపట్టణంలో ఏర్పాటు చేయవలసివుంది.

విశాఖపట్టణంలో ఏర్పడే పెట్రో - రసాయన కర్మాగార సముదాయానికి మొత్తం పెట్టుబడి రు.2500 కోట్లుగా వుండగలదని భావిస్తున్నారు. రసాయనాలు, పెట్రో రసాయనాలు-శాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎస్. గిల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతోను, పోర్టు ట్రస్టు ప్రతినిధులతోను, ఆయిల్ రిఫైనరీల ప్రతినిధులతోను కలసి, యీ సముదాయం నిర్మాణానికి రాష్ట్రంలో అనువుగావుండే ప్రాంతాలను వెళ్లి సందర్శించారు.

విశాఖపట్నంలో యీ సముదాయం నెలకొల్పటం యుక్తంగా వుంటుందని వారంతా ప్రతిపాదించారు. తగిన స్థలం, విస్తీర్ణం, విద్యుచ్ఛక్తి, నీటి సప్లయి మున్నగు ప్రాతిపదిక సదుపాయాలు లభించటం గురించి శ్రీ గిల్ మదింపుచేశారు. అవసరం అయిన రవాణా సౌకర్యాలు లభించే విషయంకూడా ఆయన పరిశీలించారు. విశాఖపట్టణం పెట్రో రసాయన సముదాయంలో అనేక అనుబంధ విభాగాలుకూడా చేరివుంటాయి. వీటి అన్నింటితో కలిపి, మొత్తం పెట్టుబడి రు.2500 కోట్లు అవుతుంది. ఈ అనుబంధ విభాగాలకు సంబంధించి విశాఖ క్రాకర్ విభాగాలలో ఉత్పత్తి రీతిని సృష్టీకరించటానికి, నిర్వహించటానికీ, వేరే కమిటీ ఒకదానిని ఏర్పాటు చేశారు.

ఈ కమిటీ నివేదిక ఒక నెల రోజులలో వస్తుందనుకొంటున్నారు.

నాఫ్తా క్రాకర్ నిమిత్తం ప్రభుత్వం, ప్రయివేటు రంగాలనుంచి అందిన అనేక దరఖాస్తులను, రసాయనాలు పెట్రో - రసాయనాలశాఖ పరిష్కరిస్తుంది.

దెబ్బతిన్న ఇన్సాట్

కేప్‌కానవెరాల్, జూన్ 21 : భారత కమ్యూనికేషన్ల ఉపగ్రహం ఇన్‌శాట్ 1-డి మరమ్మతులకు కూడా వీలుకాదేమో అన్నంతగా పాడయినట్లు తెలిసింది. ఉపగ్రహ ప్రయోగానికి ఒప్పందం కుదుర్చుకున్న మెక్‌డోన్నెల్ డగ్లస్ అంతరిక్ష కేంద్రం కంపెనీ మాత్రం ఈ చిక్కును ఇంకా అంచనా వేస్తున్నట్లు తెలిపింది.

ఈనెల 29న జరగవలసిన ప్రయోగం చాలా నెలలపాటు కూడా సాధ్యం కాకపోవచ్చును. ఉపగ్రహ ప్రయోగం నెలల తరబడి వాయిదా పడడంతో వాణిజ్యపరంగా అమెరికన్ ఉపగ్రహ ప్రయోగాల వ్యాపారం దెబ్బతిన్నట్లయింది. కేప్‌కెనవెరాల్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ఉపగ్రహాన్ని డెల్టారాకెట్‌తో జతపరుస్తున్నపుడు ప్రమాదం జరిగింది. ఈ సందర్భంగా ఎవరికి దెబ్బలు తగలలేదని డగ్లస్ కంపెనీ తెలిపింది. ఉపగ్రహాలను ప్రయివేట్ సర్వీస్‌లుగా ప్రయోగించాలని ప్రయత్నిస్తున్న మూడు పెద్ద కంపెనీలలో మెక్‌డొన్నెల్ డగ్లస్ కంపెనీ ఒకటి.

బస్సు-మెటడోర్ ఢీ: ఏడుగురి మృతి

మీరట్, జూన్ 21 : ఇక్కడకు సమీపంలో బడేహేరి వంతెన వద్ద రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు ఒక మెటడోర్‌ను ఢీకొనటంతో ఏడుగురు వ్యక్తులు మరణించారు. మరో ఏడుగురు గాయపడ్డారు.

బస్సు హరిద్వార్‌కు వెళ్తోందని, మెటడోర్ హిసార్ విశ్వవిద్యాలయం ఉద్యోగులను తీసుకువెళ్తోందని డి. ఐ. జి. శ్రీ ఎస్. ఆర్. అరుణ్ బుధవారం తెలియజేశారు.

ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడ మరణించగా ఒక వ్యక్తి ఆసుపత్రిలో మృతి చెందాడు.

బజాజ్ సిఫార్సులపై అసంతృప్తి వ్యక్తపరుస్తూ ప్రెస్‌క్లబ్ నుండి రాజ్‌భవన్‌వరకు మంగళవారం ఊరేగింపు నిర్వహిస్తున్న జర్నలిస్టులు

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520003, Editorial Adviser: S. Radhakrishna, Editor: G.Sreeramamurty, (Vijayawada), Phones: Business: 61247, 61248, Editorial: 75667.

ప్రతిభా నికేతన్
Phone: 67262
రెసిడెన్షియల్ విద్యాలయము
మాచవరం * విజయవాడ-520004.
నర్సరీనుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియం

1988-89 సం. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభా బాలలు

రి.నెం.	విద్యార్థి పేరు	మార్కులు
646060	Y. శివకుమార్	517
646500	M. సుష్మ	510
646038	T. వినోద్‌కుమార్	510
646518	P. రాధికారాణి	504
646050	M. సురేష్ బాబు	502
646124	G. శశికాంత్	490
646496	N.V.V. సులోచనాదేవి	482

ఆయా విషయాలలో (సబ్జక్ట్స్) 10వ తరగతి నందు అత్యధిక మార్కులు సాధించిన మా నికేతన్ బాలలు

సీ.నం.	విద్యార్థి పేరు	విషయము	మార్కులు
1.	N. శ్రీనివాస్	తెలుగు	84
	K. కిరణ్ కుమార్	తెలుగు	84
	N.V.V. సులోచనాదేవి	తెలుగు	84
2.	A. లక్ష్మి	ఇంగ్లీషు	87
3.	M. సుష్మ	హిందీ	89
4.	K. కిరణ్ కుమార్	లెక్కలు	95
	M. సురేష్ బాబు	లెక్కలు	95
	Y. శివకుమార్	లెక్కలు	95
5.	Y. శివకుమార్	సైన్సు	97
6.	M. సుష్మ	సోషల్	91
	Y. శివకుమార్	సోషల్	91

7వ తరగతిలో ఆయా విషయములలో అత్యధిక మార్కులు సాధించిన మా ప్రతిభా బాలలు

సీ.నం.	విద్యార్థి పేరు	విషయము	మార్కులు
1.	N. రామకృష్ణ	తెలుగు	94
	K.Y. రత్నకుమార్	తెలుగు	94
2.	K.Y. రత్నకుమార్	ఇంగ్లీషు	88
3.	K.Y. రత్నకుమార్	లెక్కలు	98
	T. దుర్గా ప్రసాద్	లెక్కలు	98
4.	K.Y. రత్నకుమార్	సైన్సు	93
5.	K.Y. రత్నకుమార్	సోషల్	95

1988-89 సం. 7వ తరగతిలో జిల్లా ఫస్ట్ సాధించిన మా విద్యార్థి నెం. 41041
K.Y. రత్నకుమార్ - 500 మార్కులకు 468 మార్కులు

1988-89 సం. 10వ తరగతిలో ప్రథమ శ్రేణి - 76

645981 645985 645993 645997 645999 646001 646006 646014
646018 646020 646024 646026 646028 646030 646032 646034
646036 646038 646040 646042 646044 646046 646050 646052
646056 646060 646064 646066 646068 646072 646082 646090
646096 646102 646108 646110 646114 646116 646120 646122
646124 646128 646130 646134 646138 646142 646150 646156
646160 646162 646166 646168 646170 646174 646180 646182
646186 646192 646196 646198 646200 646450 646458 646462
646466 646472 646478 646482 646488 646496 646500 646504
646508 646512 646518 646526

ద్వితీయ శ్రేణి - 22

645983 645989 646003 646008 646010 646016 646048 646058
646070 646078 646106 646112 646118 646126 646136 646164
646178 646456 646474 646506 646514 646516

తృతీయ శ్రేణి - 9

645987 645991 645995 646012 646022 646062 646088 646092
646176

గమనిక:- గత 17 సంవత్సరాలుగా మీ సేవలో వున్న ప్రతిభా నికేతన్, మాచవరం, విజయవాడ-4 నందు స్వంత భవనాలలో నిర్వహించబడుతోంది మాకు ఎక్కడా బ్రాంచీలుగాని, అనుబంధసంస్థలుగాని, రెసిడెన్షియల్ కాలేజీలు కాని లేవు.

ఎ.బి.కె. ప్రసాద్
ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్

కొడాలి వెంకట సుబ్బారావుB.A, B.Sc, B.Ed.
Head Master
(Rtd. Head Master, Krishna Z.P.P)

వేసవి సెలవుల అనంతరం 19.6.89 సోమవారం నుండి ప్రతిభానికేతన్ పునః ప్రారంభించబడినది.